ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 84, పేజీలు : 10+4 వెల : 6.50



మణిపూర్‌లో ముదురుతున్న సంక్షోభం 5లో

రాయల తెలంగాణ మళ్లీ తెరపైకి 6లో


## 'యంత్రసేవ' పరిధిలో

# కిసాన్ డ్రోన్లు



### మే 20లోగా రైతులకు వ్యవసాయ పరికరాలు

### తిరుపతి, మార్టేరు, కడప, విజయనగరంలో డ్రోన్ల శిక్షణ కేంద్రాలు

### సహకార, మార్కెటింగ్, పౌరసరఫరాలపై సీఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతులకు వ్య వసాయ అవసరాల కోసం యంత్రసేవా పథకం పరిధిలో కిసాన్‌డ్రోన్లు అందిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలి పారు. ఇందులో భాగంగా ఈ యేడాది జూలైనాటికి 500ల డ్రోనులు, డిసెంబరు నాటికి 1500ల డ్రోనులు అందిస్తామన్నారు. వ్యవసాయ, సహకార,మార్కెటింగ్.పౌరసరఫరాలశాఖలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్షించారు.3952 రైతు భరోసా కేంద్రాల పరిధిలో కమ్యూనిటిహైరింగ్ సెం టర్లు(సీహెచ్‌సీ)కు,194 క్లస్టర్ స్దాయి సీహెచ్‌సీలకు మే 20లోగా వైఎస్సా ఆర్ యంత్రాసేవ పథకం పరిధిలోనే వ్యవసాయ ఉపక రణాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే 6500ల ఆర్బీకెల పరిధిలోని సీహెచ్‌సీలకు వ్యవసాయ ఉపకరణాలు అందిం చామ న్నారు.రైతులకు కిసాన్ డ్రోనుల వినియోగంపై తిరుపతి, కడప, మార్టేరు, విజయనగరంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రబీలో ఇ-క్రాప్ బుకింగ్ 48.02 లక్షల ఎకరాల్లో బుకింగ్ అయి నట్లు అధికారుల నివేదిక వెల్లడిస్తుందన్నారు.97.5శాతం ఇ-క్రాపింగ్ చేసుకున్న రైతులకు డిజిటల్,మాన్యులు రశీదులు అందా య న్నారు.ఖరీఫ్ సీజను ప్రారంభానికి ముందే మే నెల్లో రైతు భరోసా ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చేందుకు సిద్దం కావాలన్నారు.ఇందుకు సం బంధించి అర్హులైన రైతుల జాబితాను మే 10 నాటికి గ్రామ సచివా లయాల్లో ప్రదర్శించాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 467 వీఏఏ,1644 వీహెచ్‌ఏ 23 వీఎస్ఏ, 64వీఎఫ్ఏ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ తెలిపారు.వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ఖరీఫ్ సీజనులో రైతుల దగ్గర నుంచి సేకరించిన ధాన్యానికి చెల్లించాల్సిన రూ.7233 కోట్లుగాను 7200కోట్లు చెల్లిం చినట్లు సీఎం జగన్ వెల్లడిం చారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మా నవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్దిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్దీకృ తంగా సిద్దంకావాలన్నారు. గోదాములకు,శీతల గిడ్డంగులకు, శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆమేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేది క(డీపీఆర్)ను సిద్దంచేయాలన్నారు.చరిత్రలో ఒక విప్లవాత్మ కమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు, ≫2

## హైకోర్టు మధ్యంతర

# ఉత్తర్వులు రద్దు





## సుప్రీం కోర్టులో అవినాష్‌కు షాక్

### అరెస్టును నిలువరించాలని సిబిఐని ఆదేశించలేమన్న సుప్రీం

### వివేకా హత్యకేసు విచారణ గడువు జూన్ 30 దాకా పొడిగింపు

### ముందస్తు బెయిలు వెనక్కి తీసుకోవాలని ఆదేశం

### బెయిలుపై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తనను సిబిఐ అరెస్టు చేయ కుండా సుప్రీం కోర్టు నుంచి ఊరట పొందేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వివేకా నంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అరెస్టు చేయ కుండా తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన మధ్యం తర ఉత్తర్వులను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో పాటు బెయిలు విషయంలో కూడా అక్కడే తేల్చుకో వాలని స్పష్టం చేసింది. దీంతో పాటు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ గడువును ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే జూన్ నెల 30వ తేదీ వరకు సుప్రీం ధర్మాసనం పొడిగించింది.
మరోవైపు ఈ కేసులో వివేకానంద రెడ్డి హత్య జరి గిన సమయంలో కడప ఎస్‌పిగా వున్న రాహుల్ దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండుగంటలపాటు ప్రశ్నించి నాటిఘటనకు సంబం ధించిన వివరాలను తెలుసుకున్నారు. మరో వైపు అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి సోమవారం నాడు సుప్రీం కోర్టు విచారణలో కీలక పరిణా మాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ≫2

## సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట



స్టే ఇచ్చిన పట్నా హైకోర్టు 2లో

## 'టిటిడి దేవస్థానమ్స్' యాప్‌తో భక్తుల చేతిలో సమస్త సమాచారం



6లో



జేసీ ప్రభాకర్‌రెడ్డి ఎత్తుకెళుతున్న పోలీసులు

## జెసి ప్రభాకర్‌రెడ్డి గృహ నిర్బంధం

**తాడిపత్రి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** ఒకప్పుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డాగా ఉన్న తాడిపత్రి లో..అదీ ఆయన స్వగృహం వద్దే సోమవా రం తీవ్ర పరాభవం ఎదురైంది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇటీవల అక్రమ ఇసుక, మట్టి తరలింపు వాహనాల విషయంలో చేసిన హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు తీసుకున్న చర్యలు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పెద్దపప్పూరు సమీపంలోని పెన్నానదిలో అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోవాలని హైకోర్టు ఉత్తర్వులున్నా అధికారులు పట్టిం చుకోవడంలేదని, దీంతో తామే ప్రత్యక్ష చర్యలకు దిగుతామని జేసీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంలేపాయి. సోమవారం ఆయన పెద్దపప్పూరు ఎస్సైకి ఫోన్‌చేసి అక్కడికి వస్తున్నట్లు చెప్పడంతో తాము అప్రమత్త మవ్వాల్సి వచ్చిందని డీఎస్పీ మీడియాతో చెప్పారు. జేసీ తన ఇంటి సమీపంలో మీడి యాతో మాట్లాడుతుండగా డీఎస్పీ చైతన్య సిబ్బందితో వచ్చి జేసీని ≫7

## స్వల్పంగా తగ్గిన వైరస్ కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత్‌లోకరోనా కొత్త కేసులు గడచిన రెండురోజులతోపోలిస్తే కొంతమేర తగ్గాయి. గత 24 గంటల్లో 7178మందికి వైరస్ నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. 69రోజుల తర్వాత తొలిసారిగా గణనీయమైన సంఖ్యలో కరోనా కేసులు తగ్గాయి. మరణాలు కూడా 16 సంభవించా యని కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువ రించింది. క్రియాశీలకేసులు 65,683కు చేరుకున్నాయి. దేశంలో ఇపుడు మొత్తం కేసులు 4.48 కోట్లకుపైబడితే మరణాలు కూడా 5,3,345కి చేరాయి. కరోనా రికవరీలు 4,43,01,865కి పెరిగాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.67శాతంగా ఉంటే మరణాలు 1.18 శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటి విటీ రేటు 9.16 శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 5.41శాతంగా ≫2

# రగులుతున్న రాయలసీమ!

### సీమ అభివృద్ధిపై నాయకుల భిన్నస్వరాలు

### అభివృద్ధికై త్వరలో చలో ఢిల్లీ: బైరెడ్డి

### రాయల తెలంగాణకు మద్దతుగా కార్యాచరణ: జెసి

### గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం: గంగుల

### భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు: శైలజానాథ్

### రాయలసీమ స్టీరింగ్ కమిటీ కర్తవ్య దీక్ష సక్సెస్



కర్నూలులో సోమవారం రాయలసీమ కర్తవ్య దీక్షలో పాల్గొనే నేతలు

**కర్నూలు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రాయలసీమ అభివృద్ధి కోసం చావో..రేవో తేల్చుకునే సమయం ఆసన్నమైందని రాయలసీమ ప్రాంతనాయకులు ప్రకటించారు. రాయలసీమ అభివృద్ధి కోసం డూ ఆర్ డై అనే విధంగా ముందుకు కదలాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అయితే సీమ అభివృద్ధి విషయంలో నాయకులు భిన్న స్వరాలు విన్పించడం గమ నార్హం. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై రాయలసీమ స్టీరింగ్‌కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో భారీ స్థాయిలో కర్తవ్యం దీక్షను నిర్వహించారు. ఉద యం 10 గంటలకు ప్రారంభమైన సభ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులతో పాటు తెలంగాణకు చెందిన గద్దర్, మందకృష్ణ మా దిగ తదితరులు కర్తవదీక్ష కార్యక్రమంలో పాల్గొని సీమ అభివృద్ధికి చేయి కలుపుతామని హామీ ఇచ్చారు. రాయలసీమ నలుమూలల నుంచి హాజరైన భారీ జనసందోహంతో సభా ప్రాంగణం కిటకిట లాడింది. నాయకులు జెసి దివాకర్ రెడ్డి, శైలజానాథ్, గంగుల ప్రతాపరెడ్డి, గద్దర్, మందకృష్ణ మాదిగ తదితరులు ప్రసంగించారు, ఇందులో స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి సీమ అభివృద్ధి కోసం త్వరలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామన్నారు. అయితే మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి రాయల తెలంగాణకు మద్దతుగా కార్యా చరణ రూపొందిస్తామన్నారు. మరోనేత గంగుల ప్రతాపరెడ్డి గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కావాలంటూ నినదించారు. కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు ఇచ్చి సీమను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. నాయకులు వారి వారి కోణంలో రాయ లసీమ అభివృద్ధికి కావలసిన కార్యాచరణను వివరించారు.
స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయ లసీమ చాలా కాలంగా వెనుకబాటు తనంతో అల్లాడిపోతుందన్నారు ఎంతమంది నాయకులు వచ్చిన సీమకు న్యాయం జరగలేదన్నారు. సీమ అభివృద్ధిపై ప్రధాని మోడీకి ఎన్నో లేఖలు రాశాను అన్నారు. ఎలాంటి స్పందనలేదని పేర్కొన్నారు. కర్ణాటక తరహాలో రాయ లసీమను అభివృద్ధిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలో నిర్మించనున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు చాలా అన్యాయం జరుగుతుందని ఆయనఅన్నారు. అదేక్రమంలో ≫2

### ఎపి, ఒడిశా ఆర్టీసీ మధ్య

## సహకార ఒప్పందం

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ఆర్టీసీల మధ్య మొదటి అనుబంధ పరస్పర అంగీకార ఒప్పందం కుదిరింది.గతంలో ఆ రెండు రాష్ట్రాల రవాణా సంస్దల నడుమ ఉన్న అవ గాహనకు అనుగుణంగా ఈ పరస్పర రవాణా అంగీకారానికి వచ్చాయి.ఈ మేరకు ఏపీలో 24,383కిలోమీటర్లు మేర స్టేజ్ క్యారియ ర్లుగా తిప్పేందుకు ఒడిశాకు, ఆ రాష్ట్రంలో 25,644 మేర స్టేజ్ క్యారియర్లుగా తిపే ్పందుకు ఆంధ్రప్రదేశ్‌కు వీలు కలుగుతుంది. పరస్పర ఖరారైన రూట్లలోనే ఇరు రాష్ట్రాల వాహనాలుతిరుగునున్నాయి.బస్సులు వారీగా రూట్ పర్మిట్లు జారీ చేసుకోవాలని ఇరు పక్షాల అధికారులు నిర్ణయించారు. రెం డురాష్ట్రాల్లో తిరిగే బస్సులకు తెలుగు- ఒడి యా-ఆంగ్లంలో బోర్డులు ఏర్పాటు చేయను న్నారు.ప్రభుత్వం ఆధ్వర్యంలోని బస్సులకు తాత్కాలిక స్టేజ్ క్యారియర్ అనుమతి కల్పిం చారు.ఒప్పందం ప్రకారం ఒడిశాలో 20 రూట్లులో ఏపీఎస్ఆర్టీసీ బస్సులు నడపు తుంది. ఏపీలోని 24 రూట్లలో ఒడిశా ఆర్టీసీ బస్సులు ఇకపై తిరుగనున్నాయి.

# వడివడిగా 'సాగు' ప్రాజెక్టులు

### రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష



సోమవారం విజయనగరం జిల్లా కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి అంబటి

**విజయనగరం, ఏప్రిల్24 ప్రభాత వార్త:** జలయజ్ఞం లో భాగంగా జిల్లాలో చేపట్టిన తోటపల్లి, తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని, రాష్ట్ర నీటి పారు దలశాఖామంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం కలెక్టరేట్‌లో మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి మంత్రి రాంబాబు సమీక్షించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జలవనరులశాఖ ఎస్ఈ ఎస్.సుగుణా కరరావు ముందుగా పవర్ పాయింట్ ప్రెజెం టేషన్ ద్వారా వివరించారు. మంత్రి బొత్స సత్య నారాయణ మాట్లాడుతూ తారకరామ తీర్థసాగర్, తోటపల్లి ప్రాజెక్టులు జిల్లా పురోభివృద్ధికి ఎంతో కీలకమని చెప్పారు. తారకరామ ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాలకు సాగునీరుతో పాటు, విజయనగరం పట్టణానికి 0.48 టిఎం సిల త్రాగునీరు కూడా అందుతుందన్నారు. అ లాగే ఈ ప్రాజెక్టు నుంచి భోగాపురం అంత ర్జాతీయ విమానాశ్రయానికి రోజుకు 500 ఎం ఎల్‌డిల నీటిని సరఫరా చేయనున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి సుమారు రూ.330 కోట్లు అవసరమని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా పడకేశాయన్నారు. అప్పట్లో కొంతమంది టిడిపి పెద్దలు ఈప్రాజెక్టును అడ్డుకోడానికి కూడా ప్రయత్నించారని ఆరోపించారు. అలాగే తోటపల్లి ప్రాజెక్టు పూర్తి అయితే విజయనగరం, పార్వతీపు రం మన్యం, శ్రీకాకుళం జిల్లాలో వేలాది ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని చెప్పారు. లక్షా, 31వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టు వల్ల మూడు జిల్లాల్లో ప్రస్తుతం 83,000 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందని చెప్పారు. సుమారు రూ.267 కోట్లతో పెండింగ్ పనులను పూర్తి చేస్తే, మిగిలిన 48 వేలఎకరాలకు, ముఖ్యంగా శివారు భూ ము లకు కూడా సాగునీరు అందుతుందని వివరిం చారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లా డుతూఈ ప్రాజెక్టులు పూర్తి అయితే కలిగే ప్రయోజనాలను వివరించారు. తోటపల్లి ప్రాజెక్టు రాష్ట్రంలోనే అతితక్కువఖర్చుతో, అత్యంత గరిష్ట ప్రయోజనాన్ని చేకూర్చే ప్రాజెక్టుగా పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పనుల ద్వారా, సాగునీటి కాలువ పనులను పెద్ద ఎత్తున ≫2

## భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల

# విచారణపూర్తి

### చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అధికారులు అరెస్టు చేసిన కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిల ఆరురోజుల కస్టడీ సోమవారంతో ముగిసింది. వీరిద్దరిని తెలంగాణ హైకోర్టు అనుమతితో సిబిఐ అధికారులు గడచిన ఆరు రోజులుగా నిత్యం చంచల్‌గూడ జైలు నుంచి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి ఆరు గంటల పాటు విచారిస్తూ వచ్చారు. చివరి రోజైన సోమవారంనాడు ఉదయం పది గంటల సమయంలో చంచల్‌గూడ జైలుకు వెళ్లిన సిబిఐ అధికారులు వారికి వైద్య పరీ క్షలు నిర్వహించి అనంతరం సిబిఐ కార్యాలయానికి తరలించారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు విచారించి ఆ తరువాత ఇద్దరిని నాంపల్లిలోని సిబి ఐ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు ఇద్దరికి రిమాండు విధించడంతో సిబిఐ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇందులో భాస్కర్ రెడ్డికి ఈ నెల 29వ తేదీ వరకు ఉదయ్‌కుమార్ రెడ్డిని ఈ నెల 26వ తేదీ వరకు కోర్టు రిమాండు విధించింది. కాగా ఆరు రోజుల విచా రణలో వీరి నుంచి సిబిఐ అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ఇందులో ముఖ్యం గా వివేకానం ద రెడ్డి హత్య సమయంలో వున్న వారు ఎవరు?హత్యకు వాడిన ఆయుధం ఎక్కడ వుంది?హత్యకు 40కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు? ఈ డబ్బులు ఎవరు సమకూర్చారు? హత్యకు ముందు, ఆ తరువాత నిందితులంతా బస చేసింది ఎక్కడ?అనే వివరాలను సిబిఐ అధికారులు సేకరిం చారు. కాగా బాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల కస్టడీ విచారణ సమయంలోనే కడప ఎంపి అవినాష్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు మూడు రోజుల పాటు విచారించి కీలక వివరాలు సేకరించారు.

# ఉత్తర్వులు రద్దు

≫ ఇప్పటికే కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్‌కుమార్ రెడ్డిలను అరెస్టు చేసిన సిబిఐ వివరాల అవినాష్ రెడ్డిని సైతం అరెస్టు చేసేందుకు రెడీ అవడం తెలిసిందే. అయితే దీనిపై తెలంగాణ హై కోర్టును ఆశ్రయించిన అవినాష్ రెడ్డి ఈ నెల 25వ తేదీ వరకు సిబిఐ అరెస్టు చేయకుండా మధ్యంతర బెయిలు పొందడం విదితమే. అయితే అప్పటి వరకు సిబిఐ విచారణకు ఆయన సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి తప్పుపడుతూ దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సునీతా రెడ్డి పిటిషన్‌ను వారం రోజుల క్రితం విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు దీనిపై అవినాష్ రెడ్డితో పాటు సిబిఐకి కూడా నోటీసులు జారీ చేసింది. దీనిపై సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం మొదట అవినాష్ రెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలు విన్నది. అవినాష్ రెడ్డి తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపించారు. కేవలం దస్తగిరి వాంగ్మూలం మినహాయించి ఇంకా ఎలాంటి ఆధారం లేకుండానే అవినాష్ రెడ్డిని ఇందులో దోషిగా చూపించేందుకు యత్నిస్తున్నారని వారు వాదించారు. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరికొన్ని రోజులు పొడిగించాలని వారు కోరారు. అయితే సునీతా రెడ్డి తరఫు న్యాయవాదులు దీంతో విభేదించారు. ఒక కేసు విచారణను సిబిఐ ఎలా చేయాలనే దానిపై అవినాష్ రెడ్డి లేదా వారి తరఫు న్యాయవాదులు ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. ఇదే సమయంలో సిబిఐ తరఫు న్యాయవాది కూడా తన వాదనలు వినిపించారు. వివేకానంద రెడ్డి హత్యకేసులో సిబిఐ విచారణ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఇందులో ఒకరిపై ప్రేమ, మరొకరిపై ద్వేషం వుండదని అవసరం మాత్రమేనని సిబిఐ తరఫు న్యాయవాది వాదించారు. దీని తరువాత సుప్రీం కోర్టు దీనిపై కీలక ఆదేశాలు వెల్లడించింది.

వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను కొట్టివేసింది. ఇదే సమయంలో అవినాష్‌రెడ్డిని విచారించే విషయంలో ఆయనను సిబిఐ అధికారులు ప్రశ్నావళిని అందించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇప్పుడు సుప్రీం కోర్టు ప్రశ్నించడంతో పాటు ఈ సూచనలను సైతం కొట్టి వేసింది. ఒక హత్యకేసులో సహ నిందితుడు వున్న వ్యక్తికి హైకోర్టు ఇలాంటి వెసులుబాటు ఎలా ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇలాంటి సాంప్రదాయం ఎంతమాత్రం మంచిది కాదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇక అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ విషయంలో తాము ఎంతమాత్రం జోక్యం చేసుకోబోమని, ఈ విషయమై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని అవినాష్ రెడ్డి తరఫు న్యాయవాదులకు సుప్రీం కోర్టు సూచించింది. ఈ కేసులో సిబిఐ విచారణ పారదర్శకంగానే జరుగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయాలనుకుంటే ఈ పాటికే చేసివుండేదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ విషయంలో తమ నిర్ణయం తెలంగాణ హైకోర్టుపై ఎలాంటి ప్రభావం చూపదని సుప్రీం కోర్టు పేర్కొంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిలు ఇవ్వాలా? వద్దా? అనేది తెలంగాణ హైకోర్టు నిర్ణయిస్తుందని, ముందస్తు బెయిల్ పిటీషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ సుప్రీం ఆదేశాలతో తొలగిపోయినట్లయ్యింది. ఇక వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ గడువును కూడా సుప్రీం కోర్టు పొడిగించింది. ఇంతకు ముందు విధించిన గడువు ప్రకారం ఈ నెల 30వ తేదీలోగా ఈ కేసు విచారణ పూర్తి చేయాల్సి వుండగా దర్యాప్తు ఇంకా కొలిక్కిరానందున సిబిఐ వినతి మేరకు ఈ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. ఈ కేసులో వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో కడప ఎస్పీగా వున్న రాహుల్‌దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండు గంటల పాటు ప్రశ్నించి నాటి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అప్పట్లో ఏపి సర్కారు ఏర్పాటు చేసిన సిట్‌లో శర్మ సభ్యుడుగా వుండడంతో ఆయనను ఢిల్లీ సిబిఐ అధికారులు విచారించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**నేడు తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడు వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనున్నది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇంతకు ముందు ఈ నెల 25వ తేదీ వరకు మధ్యంతర బెయిలు ఇవ్వడం తెలిసిందే. అయితే ఈ మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టి వేయడంతో మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో జరగనున్న విచారణ కీలకం కానుంది. అవినాష్ రెడ్డికి బెయిల్ ఇచ్చే విషయంలో తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంగమనార్హం. ఒకవేళ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వివేకా హత్య కేసులో ముందస్తు బెయిలు ఇస్తే సిబిఐ అరెస్టు నుంచి ఆయన తప్పించుకునే వీలుంది.

# 'యంత్రసేవ' పరిధిలో కిసాన్ డ్రోన్లు

≫ మార్కెటింగ్, గిట్టుబాటు ధర కల్పించు, ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరలపై సమగ్ర సమాచారం లభిస్తుందన్నారు. రైతులకు సాగు, సస్యరక్షణ చర్యలతో పాటు, ఆధునిక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు. ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు, సూచనలు లభిస్తాయని తెలిపారు. ప్రతి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు తెలిపారు. ప్రతి ఆర్‌బికె వద్ద కూడా ... సీఎం జగన్ తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలద్రొక్కు నేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచిగిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు, రైతు భరోసా కేంద్రాల పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు. రైతుల ఉత్పత్తులతో స్థానిక మార్కెట్లు, జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు. మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషిచేయాలన్నారు. రైతుఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాద్యత అని ఆయన స్పష్టం చేసారు. దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు, అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు. రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందిస్తున్నారనే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధను చూపించాలన్నారు. మనం ముందే అనుకున్నట్టు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. ఈ ఆదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సిలకుయంత్ర పరికరాలు, జూలైలో ట్రాక్టర్లను, జూలై నుంచి డిసెంబరు వరకు మూడు విడుతలుగా స్ప్రేయర్లు పంపిణీ చేసే మన్నారు. రైతులకు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తున్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక గిడ్డంగిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఇప్పటికే 1005 గిడ్డంగులు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఇందులో 206 పూర్తయ్యాయన్నారు. 96 గిడ్డంగులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయన్నారు. జూలై కల్లా వీటిని పూర్తి చేస్తామన్నారు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఏపీవ్యవసాయశాఖ సలహాదారులు ఐ.తిరుపాల్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్, అగ్రికల్చర్ మార్కెటింగ్‌శాఖ కమిషనర్‌రాహుల్‌పాండే, హార్టికల్చర్‌కమిషనర్ ఎస్.ఎస్ శ్రీధర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్, అరుణ్‌కుమార్, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీఅండ్ వీసీ జి,శేఖ రరెడ్డి బాబు, ఏపీస్టేట్ సివిల్ సప్లయిస్‌కార్పొరేషన్ లిమిటెడ్, వీసీ అండ్‌ఎండీ వీరపాండియ్యన్ పాల్గొన్నారు.



సోమవారం మధ్యప్రదేశ్‌లోని రేవాలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట

## స్టే ఇచ్చిన పట్నా హైకోర్టు

**పట్నా, ఏప్రిల్24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పట్నా హైకోర్టులో ఊరట లభించింది. మోడీ ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు.. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. మోడీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాహుల్‌పై బీహార్ మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌కుమార్ మోడీ 2019లో పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణ జరిపిన పట్నాలోని ట్రయల్ కోర్టు రాహుల్‌ను ఏప్రిల్ 12నకోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. అయితే, తాను సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసే పనిలో ఉన్నానని, కోర్టుకు హాజరుకాలేనని రాహుల్ తెలిపారు. దాంతో, న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఏప్రిల్25న హాజరుకావాలని తెలిపింది. అయితే, మోడీ ఇంటిపేరుకు సంబంధించిన కేసులో ఇప్పటికే సూరత్ కోర్టు తీర్పు ఇచ్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. దాంతో, ఒకే కేసుకు సంబంధించి రెండు కోర్టుల్లో విచారణ జరపడం చట్టవిరుద్ధమని, సుశీల్‌మోడీ పిటిషన్‌ను కొట్టివేయాలని రాహుల్ పట్నా హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు కింది కోర్టు ఆదేశాలపై మే 15 వరకూ స్టే విధించింది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఆసియా పసిఫిక్ లీడర్ల మహాసభలో నీతిఆయోగ్ సభ్యుడు డా.కె.వినోద్ పాల్గొన్న దృశ్యం

# స్వల్పంగా తగ్గిన వైరస్ కేసులు

≫ఉంది. క్రియాశీలకేసులు మొత్తం కరోనా బాధితుల్లో 0.15శాతంగా ఉంది. మంత్రిత్వశాఖ వెబ్‌సైట్ కథనం ప్రకారంచూస్తే 220.66 కోట్ల వరకూ టీకాడోసులు వేసినట్లు వెల్లడి అయింది.

# తెలంగాణ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్24:** తెలంగాణ ప్రజలకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. చేవెళ్లసభ సాక్షిగా అమిత్ షా అసత్యాలు చెప్పారని విమర్శించారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో బిఆర్ఎస్ నేతలు రాజారాం యాదవ్, గొట్టిముక్కుల వెంకటేశ్వర్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు.

# వడివడిగా 'సాగు' ప్రాజెక్టులు

≫ జిల్లాలో చేపట్టడం జరిగిందన్నారు. కాలువల్లో తుప్పలు, పిచ్చిమొక్కలు, పూడికను తొలగించే పనులు భారీ ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, గజపతినగరం బ్రాంచ్ కెనాల్, పెద్దగెడ్డ, ఒట్టిగెడ్డ, వెంగళరాయ సాగర్ పనులను కూడా చేపట్టాల్సి ఉందని చెప్పారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జల యజ్ఞంలో భాగంగా ప్రారంభించిన ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. తోటపల్లి, తాం కరామ తీర్థసాగర్ పనుల నిర్వహణకు నిధులను కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, సమగ్ర ప్రణాళికను రూపొందిం, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్యేలుశంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, నీటిపారుదలశాఖ ఇఎన్‌సి నారాయ ణరెడ్డి, జెసిమయూర్ అశోక్, డిఆర్ఒ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**25-4-2023 మంగళవారం**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం**
**వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని**
పంచమి ఉ.09-32; ఆరుద్ర తె.04-07
వర్జ్యం ఉ.11-16 ల 12-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# రగులుతున్న రాయలసీమ!

≫తీగల వంతెన కాక నీటి ప్రాజెక్టు కావాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే సీమవాసుల చీకటి బ్రతుకుల్లో వెలుగు నిండుతుంది అన్నారు. రాయల తెలంగాణను ఖండిస్తున్నానని ఆయన కర్తవ్య దీక్ష స్టేజిపై ప్రకటించడం నాయకుల మధ్య సఖ్యతను ఎత్తి చూపించింది. రాయలసీమ గడ్డను విడదీసే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని మళ్లీ జన్మంటూ ఉంటే రాయలసీమలోని పుట్టాలని కోరుకుంటానని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాయలసీమకు నీళ్ల లేవు నిధులు లేవు అభివృద్ధి లేవని అన్నారు. తెలంగాణ కంటే కోటి రెట్లు దరిద్రంలో సీమ ఉందన్నారు. ఏది ఏమైనా సీమ అభివృద్ధి కోసం త్వరలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామని ఆయన ప్రకటించారు.

మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి రాయల తెలంగాణ అంశంను మరోసారి తెరపైకి తెచ్చారు. కర్తవ్య దీక్షలో ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాయలసీమను తెలంగాణలో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే రాయలసీమ నీటి సమస్య తీరుతుందన్నారు. రాష్ట్రాలు విడగొట్టడం సులువుకానీ కలపడం చాల కష్టం అన్నారు. రాయలసీమను కలుపుకోవాల్సిన అవసరం కేసీఆర్‌కు ఉందన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడమా? హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడమా? లేక రాయల సీమలోని జిల్లాలను తెలంగాణలో కలిపి రాయల తెలంగాణగా ఏర్పాటు చేయడమా?అనే అంశంపై చర్చ జరిగింది. అనేక చర్చలు సంప్రదింపుల అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని తెలంగాణగా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్‌గా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. ఈ ప్రక్రియ ముగిసిన తొమ్మిదేళ్ల తర్వాత త్వరలో ఎన్నికలు జరగాల్సిన వేళ రాయలసీమను తెలంగాణలో కలపాలని జేసీ దివాకర్ రెడ్డి డిమాండ్ చేయడం సంచలనంగా మారింది.

మరోవైపు, రాయలసీమ కర్తవ్య దీక్షలో పాల్గొన్న మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి.. గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కావాలని డిమాండ్‌చేశారు. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతో కలిపి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని అన్నారు. గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం వస్తే నిధులు, నియామకాలు వస్తాయని చెప్పారు. రాయలసీమలో కష్టపడి కాలువలు సాధించామని.. కానీ, కెనాల్స్ లో పారాల్సిన నీటి పరిస్థితి ఎంటి ? అని నిలదీశారు. రాయలసీమకు ఇప్పటి వరకు సరైన నికర జలాల పంపిణీ జరగలేదని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మీద ఆరు జిల్లాలు అధారపడి ఉన్నాయని చెప్పారు. అందులో గ్రేటర్ రాయలసీమకు విభజన ఆంధ్రప్రదేశ్ 512 టీఎంసీలు కేటాయించగా, అందులో దామాషా ప్రకారం సీమకు 300 టీఎంసీలు కేటాయించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా సీమలోని నేతలందరూ ఏకం కావలసిన అవసరం వచ్చిందని చెప్పారు. సిద్ధేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవట్లేదని అన్నారు. రాయలసీమ హక్కులు సాధించుకోవాలంటే ప్రత్యేక రాష్ట్రం ఒకటే మార్గమని చెప్పారు. దేశంలో 30వ రాష్ట్రంగా రాయలసీమను ప్రకటించాలని డిమాండ్ చేశారు. 98 వేల చదరపు కిలో మీటర్ల వైశాల్యంతో దేశంలో 12వ రాష్ట్రంగా గ్రేటర్ రాయలసీమ ఉండాలని చెప్పారు. జనాభా పరంగా 2 కోట్ల 15 లక్షల మందితో దేశంలో 17వ రాష్ట్రంగా గ్రేటర్ రాయలసీమ నిలుస్తుందన్నారు. సీమకు నీళ్లు ఇస్తే బంగారం పండించి దేశానికి అన్న సీమగా రాయలసీమ మారుతుందని చెప్పుకొచ్చారు. ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు రాయలసీమ అని తెలిపారు. సీమ విడిపోయి ప్రత్యేక రాష్ట్రం వైపు అడుగులు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

తరాలుగా సీమకు అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి శైలజానాథ్ అన్నారు. రాయలసీమకు అన్యాయం జరుగుతుంది సిఎంలు మనవాళ్ళే అన్న పేరుతో తప్ప ఉపయోగం లేదన్నారు. ఒకప్రణాళిక రూపొందిస్తే మా వంతు పనిచేస్తాం భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు ఇవ్వాలి కానీ అలా జరగడం లేదు. నీళ్లు, నిధులు, కావాలి. శ్రీశైలంలో మొత్తం నీరు మాకే ఇవ్వొచ్చు కదా..? రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతునే ఉంటాం, అన్ని రాజకీయ పక్షాలు ఒక తాటిపైకి రావాలి... బ్యారేజ్ డ్యాం నిర్మించాలి... గుండ్రేవుల సిద్ధేశ్వరం కేవలం మాటలకే పరిమితం అయిందన్నారు. జగన్‌కి రాయలసీమ గుర్తుకు వస్తుందా... కనీసం అప్పర్ భద్ర పూర్తయితే రాయలసీమ ఎడారే అన్న విషయం తెలుసా అని ప్రశ్నించారు. మీరు అమరావతిలో కుర్చీని బటన్ నొక్కితే అప్పర్ భద్ర ఆగిపోదన్నారు. ప్రభుత్వం అప్పర్ భద్రపైన న్యాయస్థానం ఆశ్రయించాలని డిమాండ్ చేశారు.

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.
**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.
**మిథునం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు పరీక్షల్లో అపూర్వ విజయం.
**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.
**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారం.
**కన్య:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.
**తుల:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.
**వృశ్చికం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.
**ధనుస్సు:** ప్రతికూలతలు వున్నా పనులు సకాలంలో పూర్తి చేస్తారు.
**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.
**కుంభం:** మానసిక అశాంతి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.
**మీనం:** ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:24/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 455742
2nd Prize Rs.7000/- 82142
3rd Prize Rs.3500/-
20501 25665 34853 35972 37089
44292 83213 90030 94445 95281
4th Prize Rs.200/-
0189 0916 1296 1440 2159 3435 5918
7182 7432 7858
5th Prize Rs.100/-
0979 1235 3366 4296 6332 6976 7240
8288 8664 9750
6th Prize Rs.50/-
0225 1557 2920 4548 5847 7245 8920
0285 1955 2985 4630 5889 7325 9175
0370 1993 3000 4773 6009 7365 9275
0415 2052 3225 4865 6139 7488 9308
0503 2071 3289 4981 6181 7679 9439
0647 2134 3290 5007 6400 7686 9565
0807 2248 3398 5010 6488 7857 9633
1008 2261 3482 5019 6489 7961 9754
1066 2264 3499 5131 6622 7979 9894
1123 2305 3505 5285 6884 8113 9914
1276 2350 3683 5356 7032 8230
1287 2411 3924 5389 7068 8231
1446 2489 4108 5445 7078 8503
1457 2790 4274 5464 7164 8524
1507 2871 4289 5531 7210 8602

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 935954
2nd Prize Rs.7000/- 98597
3rd Prize Rs.3500/-
23357 24107 25690 37980 46416
55670 67983 71711 97846 99050
4th Prize Rs.200/-
0848 1715 2855 3139 4239 4965 5804
6523 7453 9241
5th Prize Rs.100/-
2190 2236 3448 3777 6097 6690 8813
9268 9547 9799
6th Prize Rs.50/-
0318 1655 3007 3681 4861 7525 8932
0423 1773 3041 3738 5037 7650 8957
0525 1895 3212 3753 5087 7736 9105
0719 1944 3239 3888 5630 7870 9186
0828 1977 3276 3931 5713 7963 9572
0901 1979 3296 3961 5720 8119 9737
0991 2065 3487 3977 6269 8151 9744
1023 2298 3488 4018 6505 8172 9776
1127 2320 3512 4055 6530 8269 9940
1217 2326 3556 4130 6576 8379 9963
1237 2344 3605 4215 6847 8554
1397 2357 3635 4263 7128 8715
1454 2371 3642 4379 7373 8803
1503 2627 3657 4509 7480 8892
1622 2708 3665 4743 7510 8893

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:24/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 792539
2nd Prize Rs.7000/- 13636
3rd Prize Rs.3500/-
06231 15165 16476 21088 28311
43752 54159 58384 84611 93428
4th Prize Rs.200/-
0613 0698 3299 5460 6724 8155 8646
8790 8863 9465
5th Prize Rs.100/-
0146 1665 2846 3619 4803 5904 6535
7597 8226 9630
6th Prize Rs.50/-
0020 1502 2722 4715 5681 7945 9330
0050 1558 3004 4737 5731 8025 9510
0180 1609 3206 4872 5798 8081 9572
0365 1660 3265 4951 5938 8247 9595
0431 1696 3267 5002 6000 8381 9653
0716 1768 3324 5073 6607 8468 9688
0789 1914 3439 5187 6642 8665 9753
0790 1938 3568 5236 7031 8667 9791
0824 1973 3586 5265 7140 8739 9870
0829 2023 3648 5300 7435 8753 9960
0896 2070 3701 5322 7480 8819
1360 2198 3972 5333 7607 8843
1369 2311 3981 5385 7652 9105
1383 2338 4022 5504 7674 9185
1484 2552 4550 5585 7897 9213

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 392485
2nd Prize Rs.7000/- 68631
3rd Prize Rs.3500/-
00202 00254 05419 28503 36754
50184 55265 62078 91732 96757
4th Prize Rs.200/-
0955 1051 2498 5722 6412 6540 6832
7477 7825 8336
5th Prize Rs.100/-
0400 0736 3789 3907 4632 5216 5528
5804 7536 8800
6th Prize Rs.50/-
0009 1086 2551 4021 5909 8128 8943
0120 1291 2603 4189 6017 8253 8944
0123 1304 2783 4234 6104 8310 8950
0144 1496 3028 4240 6157 8452 9023
0160 1609 3056 4289 6492 8465 9105
0265 1800 3088 4431 6564 8466 9250
0292 1803 3125 4456 6811 8501 9699
0355 1904 3126 4501 6985 8574 9789
0434 1978 3492 4518 7041 8698 9842
0451 2147 3547 5051 7362 8735 9909
0502 2151 3574 5104 7580 8740
0700 2171 3616 5186 7637 8771
0850 2180 3648 5239 7949 8822
0906 2285 3756 5365 8021 8859
0944 2416 3951 5411 8056 8894

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:24/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 456576
2nd Prize Rs.7000/- 90967
3rd Prize Rs.3500/-
26044 45536 53449 56464 58715
65658 79952 81955 82777 84811
4th Prize Rs.200/-
0753 1892 3371 4862 6030 6595 8039
8225 9182 9285
5th Prize Rs.100/-
1567 2249 2286 4614 4679 5378 7426
7586 8731 9052
6th Prize Rs.50/-
0045 1205 3249 4656 5969 6761 8895
0105 1245 3288 4662 6088 6830 8933
0399 1351 3299 4773 6204 7273 9033
0412 1608 3306 4806 6267 7329 9318
0485 1651 3322 4895 6298 7544 9396
0536 1791 3354 5065 6320 7695 9606
0748 1917 3406 5087 6401 7742 9672
0771 2182 3435 5117 6448 8192 9777
0817 2300 3541 5120 6452 8412 9799
0902 2317 3586 5279 6467 8529 9908
0939 2469 3704 5400 6662 8562
0969 2662 3907 5460 6669 8594
1075 2753 3940 5714 6681 8658
1139 3088 4301 5841 6687 8783
1162 3194 4487 5956 6690 8819

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 625318
2nd Prize Rs.7000/- 96854
3rd Prize Rs.3500/-
05472 09985 10467 44296 49323
56554 63296 68085 71107 85926
4th Prize Rs.200/-
0565 1806 3148 3324 5465 6234 7128
7188 7441 8250
5th Prize Rs.100/-
0452 1542 2242 2954 3775 5273 6301
7066 8660 9917
6th Prize Rs.50/-
0004 1400 2706 4563 6437 8022 9145
0016 1503 2757 4661 6455 8101 9178
0190 1511 2874 4776 6506 8306 9279
0379 1557 2899 4819 6680 8412 9529
0464 1688 2914 5000 6754 8436 9543
0492 1726 2919 5024 7161 8474 9608
0503 1866 3073 5050 7254 8574 9628
0523 2073 3114 5313 7350 8743 9758
0682 2105 3456 5325 7428 8770 9762
0746 2161 3490 5353 7440 8887 9940
0801 2278 3534 5747 7455 8942
0878 2296 3540 5801 7479 8950
0996 2481 3658 6057 7644 9031
1215 2681 4153 6099 7711 9034
1272 2698 4383 6266 7796 9123

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:24/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 673756
2nd Prize Rs.7000/- 33739
3rd Prize Rs.3500/-
24866 30398 30666 33298 51287
57706 78156 88880 90696 98505
4th Prize Rs.200/-
0221 0605 1898 5252 5272 5349 6817
7623 9666 9994
5th Prize Rs.100/-
3729 3912 4534 4664 4839 5771 6527
6871 7812 8615
6th Prize Rs.50/-
0099 1276 2484 3791 5514 7523 9340
0111 1344 2598 3868 5550 7541 9350
0134 1375 2651 3916 5869 7547 9365
0165 1395 2762 3926 5958 7681 9610
0239 1410 2780 3959 6034 7769 9645
0292 1527 2808 4177 6066 7922 9842
0373 1538 2870 4286 6083 8028 9846
0381 1567 2903 4372 6457 8110 9943
0599 1582 2942 4565 6503 8122 9973
0874 2027 3085 4588 6773 8282 9996
0899 2052 3236 4812 6791 8626
0908 2154 3287 4974 7150 8810
1040 2219 3336 5067 7183 9016
1140 2371 3548 5075 7390 9100
1235 2388 3700 5408 7394 9221

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 354955
2nd Prize Rs.7000/- 17202
3rd Prize Rs.3500/-
04390 05345 05967 37283 66964
71583 74648 93958 95930 99907
4th Prize Rs.200/-
0875 2095 2818 2966 5192 5270 7230
7926 8065 8166
5th Prize Rs.100/-
0861 0877 3550 6891 8405 8718 8747
9608 9848 9914
6th Prize Rs.50/-
0070 1839 3133 3951 5729 7265 9251
0096 1941 3178 4015 5760 7296 9327
0287 2000 3247 4127 5786 7303 9391
0319 2021 3290 4248 5850 7324 9447
0390 2137 3324 4254 6034 7345 9450
0418 2246 3340 4277 6143 7425 9697
0465 2380 3520 4317 6153 7727 9702
0565 2435 3575 4559 6256 7906 9738
0577 2464 3629 4795 6301 8108 9800
0864 2466 3757 4957 6342 8427 9971
0973 2588 3803 5035 6780 8666
1254 2658 3841 5373 6800 8736
1280 2838 3911 5441 6977 8767
1594 2886 3945 5615 7063 8879
1607 2994 3949 5683 7116 9038

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:24/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 437125
2nd Prize Rs.7000/- 26885
3rd Prize Rs.3500/-
08167 12811 13736 25943 30225
61424 73887 73986 86549 89400
4th Prize Rs.200/-
0572 0675 0997 1568 2276 2688 3393
4757 6817 7295
5th Prize Rs.100/-
0483 0780 1737 2592 3696 3710 4361
4375 8267 8996
6th Prize Rs.50/-
0111 2229 3833 4699 6474 7788 9091
0128 2460 3919 4785 6481 7814 9116
0274 2581 4080 4858 6509 7871 9222
0331 2622 4158 4916 6538 8013 9233
0575 2692 4218 5217 6550 8054 9253
0608 2794 4303 5463 6755 8104 9707
0685 2898 4325 5525 6986 8210 9757
0708 3072 4373 5615 7183 8221 9842
0742 3142 4380 5623 7200 8231 9908
0904 3392 4396 5656 7244 8243 9923
1576 3513 4446 5811 7301 8388
1579 3574 4465 6011 7522 8518
1622 3659 4581 6080 7663 8591
1697 3769 4634 6301 7673 8684
1834 3829 4646 6343 7703 8851

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 943207
2nd Prize Rs.7000/- 35337
3rd Prize Rs.3500/-
08545 10537 25164 29761 30250
47909 84635 86359 91471 96926
4th Prize Rs.200/-
2103 2192 4089 4153 5684 6026 6076
6531 7399 9175
5th Prize Rs.100/-
0111 0563 0845 2277 2811 3030 4109
6788 7615 8599
6th Prize Rs.50/-
0048 2183 3931 5795 7100 8589 9620
0110 2203 3945 5987 7153 8605 9644
0255 2673 4022 6021 7226 8655 9736
0342 2703 4410 6429 7334 8778 9739
0484 2726 4584 6526 7388 8801 9781
0801 2848 4660 6536 7600 8821 9864
1079 2867 4696 6571 7622 8841 9875
1153 2943 4788 6643 7662 8969 9890
1369 3008 4840 6727 7817 8983 9940
1418 3164 4883 6805 7961 9042 9994
1545 3323 5266 6859 8013 9083
1696 3332 5288 6865 8247 9137
1983 3362 5314 6966 8268 9164
2012 3524 5547 7027 8324 9338
2032 3916 5676 7094 8403 9450

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:24/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 728876
2nd Prize Rs.7000/- 41907
3rd Prize Rs.3500/-
17308 28102 39319 41434 52629
63138 63507 74135 85202 96709
4th Prize Rs.200/-
0890 3761 3815 4893 5589 5830 6477
6860 7757 7804
5th Prize Rs.100/-
0395 5522 6229 6577 8216 8328 8433
8891 9927 9936
6th Prize Rs.50/-
0276 1787 2814 3589 5283 7299 9083
0884 1879 2867 3632 5369 7640 9115
0889 2002 2875 3780 5376 7738 9533
1096 2021 2893 3828 5412 7791 9536
1161 2115 2957 3872 5658 7993 9633
1166 2216 3048 4110 5671 8133 9643
1199 2217 3101 4297 6001 8362 9791
1209 2218 3129 4608 6017 8518 9802
1336 2283 3283 4626 6029 8551 9840
1410 2294 3286 4635 6127 8641 9998
1439 2368 3298 4771 6162 8690
1490 2372 3314 5007 6258 8719
1633 2602 3416 5057 6843 8815
1638 2669 3428 5158 7099 8884
1656 2672 3457 5184 7121 9040

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 262292
2nd Prize Rs.7000/- 38967
3rd Prize Rs.3500/-
16639 27472 38212 49544 51854
62424 73269 84556 95281 95610
4th Prize Rs.200/-
0499 0745 0787 1882 2474 3266 5273
5650 9059 9233
5th Prize Rs.100/-
1242 2923 4462 4583 4630 5037 5781
6702 7363 7496
6th Prize Rs.50/-
0049 1484 3041 4092 5569 7406 8625
0123 1532 3190 4193 5575 7456 8738
0210 1557 3225 4237 5636 7468 8900
0278 1639 3284 4248 5668 7530 8957
0718 1767 3419 4272 6080 7549 9337
0728 1779 3518 4296 6299 7637 9441
0758 1928 3536 4328 6383 7650 9495
0783 2174 3545 4361 6561 7661 9576
0798 2461 3582 4402 6572 7675 9826
0833 2520 3683 4482 6809 7893 9930
1134 2710 3698 4666 6822 7973
1163 2790 3834 5059 6825 8359
1175 2794 3840 5140 7117 8387
1226 2803 3949 5363 7137 8496
1425 2934 3989 5379 7386 8519

# నాయీబ్రాహ్మణులకు త్వరలో ఎంఎల్‌సిగా అవకాశం

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీలకు నిజమైన న్యాయం వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాతే జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఘనత ఆయనదేన్నారు.దేవాలయాల పాలకమండళ్ళలో వారికి అవకాశం కల్పించారన్నారు.త్వరలోనే వారికి చట్టసభల్లో అవకాశం దక్కుతుందన్నారు.నాయీ బ్రాహ్మణులకు అతి త్వరలో శాసనమండలిలో స్థానం లభిస్తోందన్నారు.మంగళవారం నాయీ బ్రాహ్మణుల కృతజ్ఞతా సభలో సజ్జల మాట్లాడుతూ చంద్రబాబు హయంలో జరిగిందంతా నీచ రాజకీయమన్నారు.సీఎం జగన్ నిరంతరం బిసిల సంక్షేమం గురించే ఆలోచిస్తారన్నారు.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయిం బర్స్‌మెంట్‌ను తెచ్చి అందరికి న్యాయం చేసారన్నారు. తరువాత వచ్చిన చంద్రబాబు ఆ పథకాలను నిర్వీర్యం చేసారన్నారు.మళ్ళీ వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఆ పథకాలన్నీ అందుబాటులోకి వచ్చాయన్నారు.బీసీల కులాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసార న్నారు.సామాజికంగా వారికి తగిన గుర్తింపును కలిగిం చారన్నారు. ప్రభుత్వంలో బీసీలకే అత్యధిక మంత్రుల స్థానాలు కల్పించారన్నారు.బీసీల వర్గాలను దృష్టిలో ఉంచుకునే సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించారన్నారు.వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారు.ఈ సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగో పాలకృష్ణలు మాట్లాడుతూ బిసి డిక్లరేషన్‌ను ప్రకటించి, అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌దన్నారు.ఆయన బీసీల కోసం ఏ సంక్షేమ పథకాలను అమలు చేస్తానని ప్రకటించారో అవి చేసారన్నారు. కులవృత్తికారుల సంక్షేమానికి అండగా నిలిచన ఘనత జగన్‌దన్నారు. జగనన్న చేదోడు కింద ప్రతి ఏటా వృత్తికార్మికులు రూ.10వేలచొప్పున సాయం అందించడం, ఆలయాల్లో పని చేసే వారికి రూ.20వేల వేతనర ఇవ్వడం జరి గిందన్నారు.చంద్రబాబు బీసీల ద్రోహి అని వారన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు మాట్లాడార న్నారు.ఇప్పుడుబీసీలపై కపట ప్రేమను ఒలకబోయా లని ప్రయత్నిస్తున్నారన్నారు.ఆయనకు బీసీలంటే ఇప్పటికి గౌరవంలేని స్థితి ఉందన్నారు.సీఎం జగన్ బీసీలకు ఉపముఖ్యమంత్రి పదవితో పాటు మంత్రివర్గం లో మెజార్టీ అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ బీసీలతో సహా అన్ని వర్గాల సంక్షేమానికి అమలుచేస్తున్న పథకాలుప్రజాదరణ పొందాయన్నారు. అర్హత పొంది లబ్ధిపొందని వారిని గుర్తించేందుకు నేరు గా గడప,గడపకు కార్యక్రమం ద్వారా మంత్రులను, ఎంఎల్ఎలను పంపుతున్న ఘనత సీఎంకే దక్కిం దన్నారు.నిరంతరం ప్రజాభ్యున్నతి సీఎం జగన్ తపి స్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అనంతబాబు కేసును సిబిఐకి అప్పగించండి

## హైకోర్టులో హతుడి తరపు న్యాయవాది పిటిషన్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ అనంత్‌బాబుపై హత్యకేసు విచారణ మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంలో ఈ కేసును సీబీఐకి అప్పగించాలని హతుడు సుబ్రహ్మణ్యం తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్‌పై పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో తన విచారణ కాలను పరిశీలించినప్పుడు కేసును పక్కతోవ పట్టించేందుకు ప్రభుత్వం ప్రభావం చూపుతుందని అభియోగాన్ని జడ శ్రావణ్‌కుమార్ చేసారు.జడ శ్రావణ్ పిటిషన్‌కు ప్రభుత్వం కౌంటర్‌దాఖలుచేసింది. సీబీఐ విచారణకు ఇవ్వే అంశంలో తన వాదనలు వినాలంటూ ఎమ్మెల్సీ అనంత్‌బాబు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసారు.తెలుపు అనంతబాబు తరపున వాదనలు వినిపించాలని హైకోర్టు స్పష్టంచేసింది.ఎమ్మెల్సీ అనంతబాబు తన కారుడ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని నిర్మాను ష్య ప్రాంతంలో హత్య చేసి, ఆశవాన్ని ఆయనే కారులో తీసుకుని వచ్చి ఇంటి దగ్గర పారేసారని హతుని భార్య,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకుపోలీసులు కేసు నమోదు చేసారు.ఈ కేసు విచారణ ప్రస్తుతం హైకోర్టులో జరుగుతోంది.




సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి

# మహిళా సంఘాల లావాదేవీలు పారదర్శకంగా ఉండాలి

## డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడి జ్యోతి

**శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** సమాజంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న మహిళా సంఘాల లావాదేవిలు,రుణ సదుపాయాలు పారద ర్శకంగా ఉండాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడి జ్యోతి అన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సారథ్యంలో మండలంలోని వైయస్ఆర్ క్రాంతిపథకం-స్త్రీశక్తి భవనంలో 11 మండలాలకు చెందిన ఎపియంలు,సిసిలు,విఓలకు లోకోస్ యాప్‌పై మూడు రోజుల శిక్షణా శిబిరానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మహిళా సంఘ సభ్యులకు దిశ నిర్దేశం చేసారు.మహిళా సంఘాల ఆర్థిక లావాదేవిలు ఇన్నాళ్ళు బుక్‌ల ద్వారా నిర్వహించారని అయితే రాబోవురోజుల్లో ఆర్థిక లావాదేవిలన్ని ఆన్‌లైన్ పద్ధతిలో మొబైల్ బుక్ కిపింగ్ యాప్ నందు నమోదు చేయటంలో దేశంలో మన రాష్ట్రం ఆదర్శంగా ఉన్నామని వివరించారు. ఈ మంచి పేరును ఇంకా విస్తృతపరచుకొని ప్రపంచ చరిత్రలో నిలవాలని పిలుపు నిచ్చారు.లోకోస్ యాప్ ద్వారా దేశం మొత్తం మీద ఒకేవిధానం అవలంభించటం జరుగుతుందన్నారు.దీనిని ప్రతి మండలం నుంచిశిక్షణకు హాజరైన ఇద్దరువిఓలు మీ మండలంలోని అందరు విఓఏలకు లోకోస్ యాప్ పై సమర్థవంతంగా శిక్షణ ఇచ్చి ఇందులో లావాదేవిలు నమోదు చేయటంలో మన జిల్లా దేశంలోనే మొదటిస్థానం నిలిచేలా చేయాలని సూచించారు.

**సబ్సీడీ స్కీంలు ఎక్కువ మందికి అందేటట్లు చూడాలి:** నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్దిదారులకు రక రకాల పథకాలు సబ్సీడీ స్కీములు అందజేస్తు న్నారని వాటి మీద అవగాహన కలిగి ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి అంద జేసేందుకు అవగాహనకల్పించాలని జ్యోతి సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఐబిడిపిఎం మాధవి, చేయూత డిపివం వనజాక్షి, ఏరియా కో ఆర్డినేటర్ డాక్టర్ పి.డాంగేయాదవ్, ఎపియం మునెయ్య 11 మండలాల ఎపిఎంలు, సిసిలు, యస్‌సిసిసిలు విఓఏలు పాల్గొన్నారు.

# జగన్ జైత్రయాత్రను ఎవరూ అడ్డుకోలేరు

## వైఎస్సార్సీ ఎంపి గోరంట్ల మాధవ్

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమపథకాలు అందుతున్నాయని, గత నాలుగేళ్ళలో ఈ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని వైసిపి ఎంపి గోరంట్ల మాధవ్ తెలిపారు.రాష్ట్రంలో ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు లోకేష్ పాద యాత్రచేసినా, చంద్రబాబు బస్సుయాత్ర చేసినా సిఎం జగన్ జైత్రయాత్రను ఎవరూ అడ్డుకోలేరన్నారు. అవినీతికి కేరాఫ్ చంద్రబాబు అని, 2024 తరు వాత టిడిపి ఉండదన్నారు. టిడిపిలో లోకేష్ ఎక్స్‌ట్రా ప్లేయర్‌అని, సర్పంచ్‌గా కూడా గెలవకుండానే మంత్రి అయ్యాడని విమర్శించారు.2019లోనే జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు దీవించారని, 151 సీట్లిచ్చి తమ నాయకుడుగా గెలిపించారన్నారు. మళ్ళీ చరిత్ర తిరిగరాస్తామన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి గోరంట్ల మాధవ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# అక్షయక్షేత్రానికి యేటా రూ.15లక్షలు టిటిడి ఆర్థిక సహాయం

## మానసిక వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్నవారికి మెరుగైన సేవలు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తరపున తిరుపతికి సమీపంలోని రేణిగుంటలో ఉన్న అక్షయక్షేత్రం మానసిక వికలాంగుల,ప్రత్యేక అవసరాలున్న పునరావాస కేంద్రానికి 15లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం పునరుద్దరించేందుకు కృషి చేస్తామని టిటిడి జెఇఓ సదాభార్గవి తెలిపారు. రేణిగుంట వద్ద ఉన్న అక్షయక్షేత్రానికి టిటిడి తమవంతు సహాయంగా ఏటా 15లక్షలు ఆర్థికంగా ఆదుకునేది. కరోనా ప్రబలినప్పటి నుంచి ఈ సహాయాన్ని ఆపివేసింది. మళ్ళీ ఈ క్షేత్రంలో పరిస్థితులను పరిశీలించి టిటిడి ఇఓకు నివేదిక అందిస్తామని, ఆర్థిక సహాయం పునరుద్దరణకు సంబంధించి ఇఓ నిర్ణయం తీసుకుంటారని వివరించారు. రామచంద్రాపురం మండలంలోని దుర్గసముద్రం, రేణిగుంటలో ఉన్న అక్షయక్షేత్రాల మానసిక వికలాంగుల పునరావాసకేంద్రం, ప్రత్యేక అవసరాలు కల వారి సేవా కేంద్రాలను మంగళవారం టిటిడి డిఇఓ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, బాలమందిరం ఎఇఓ అమ్ములుతో కలసి జెఇఓ సదాభార్గవి సందర్శించారు. సేవలు పొందుతున్న వారిని చూశారు. కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తిరుమల,తిరుపతిలోని మానసిక వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్నవారిని ఈ కేంద్రాలకు తరలించి అవసరమైన సాయం అందిస్తున్నామన్నారు.

# అన్యాయాన్ని నిలదీయలేని స్థితిలో ఎంపిలు



## కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు

## జగన్, చంద్రబాబు, పవన్ ఎందుకు తమ పార్టీలను బిజెపిలో విలీనం చేయడంలేదు

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పార్లమెంటు సభ్యులు ఒక అన్యాయాన్ని నిలదీయలేని స్థితిలో ఉండటాన్ని గమనించి తెలుగు వాడిగా సిగ్గుపడుతున్నానని మాజీ ఎంపీ,కాంగ్రెస్ సీనియర నాయకుడు డాక్టర్ కెవిపి రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేసారు.జగన్,పవన్, చంద్రబాబులు ఎందుకు తమ,తమ పార్టీలను బీజేపీలోవ విలీనం చేయడం లేదో అర్థం కావడంలేదన్నారు.విజయవాడలో ఏపీపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన జైభారత్ సత్యాగ్రహ్ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా విజయవాడలో కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి రాజకీయ దుస్థితి ఉంటుందని ఊహించలేదన్నారు.రాష్ట్రంలో ఎన్నికబుర్లు చెప్పినా వైకాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం,జనసేనలు బిజేపీ గూటి పక్షులన్నారు.అందుకే పార్లమెంటు ఉభయ సభల్లో 36మంది సభ్యుల బలం ఉన్న వైకాంగ్రెస్ పార్టీ,టీడీపీలు మోడీ,అమిత్‌షాల అప్రజాస్వామిక విధానాలపై నోరు మెదపని దుస్థితి ఉందన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనుకున్నారన్నారు.ఆయన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రులుగా,ఇతర పదవుల్లో ఉంటే ఆత్మసంతోషించదని,రాహుల్ ప్రధానిగా బాధ్యతలు చేపడితేనే ఆనందపడుతుందన్నారు.రాజ్యసభలో రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం పనిచేసానని గుర్తుకు చేసుకున్నారు.రాహుల్ పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాల్లో ఎలాంటి వివాదాలు ఇప్పటివరకు లేవన్నారు.రాహుల్‌పై ఇప్పుడు కక్షకు ప్రసంగంలో ఆదాని ఆస్తులమీద చేసిన వ్యాఖ్యలే కారణం అన్నారు.ఆదానీపై రాహుల్ ప్రసంగాలను తొలిగించడం చీకటి రోజుగా కెవిపి వ్యాఖ్యానించారు.మమత బెనర్జీ, స్టాలిన్, కేసీఆర్‌వంటి సీఎంలు తలుచుకుంటే ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయగల రన్నారు.రాహుల్ సభ్యత్వాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా ఉగాది పురస్కారాలు

## తెలుగు, సంస్కృత అకాడెమీ ఆధ్వర్యంలో నిర్వహణ

## ఏడుగురు ప్రముఖులకు ప్రదానం


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్25, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమి నిర్వహించిన 2023 ఉగాది పురస్కారాల వేడుక అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు, సంస్కృత అకాడమీ నిర్వహిస్తున్న ఈ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాడమీకి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతిస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యి రూపాయలు దాటిన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చి వైద్యానికి అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వం చెల్లించే చట్టాని తీసుకొచ్చారని అన్నారు. ఇది ఎంతో ఆహ్వానించదగిన విషయమని రాష్ట్ర అభ్యున్నతికి సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా జరిగిన ఈ పురస్కారాల వేడుకకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. తెలుగు, సంస్కృత అకాడమీ చేపట్టిన కార్యక్రమాల నిర్వహణకు వర్సిటీ పూర్తి సహకారం అందింస్తుందన్నారు. వర్సిటీలోని తెలుగు, సంస్కృత విభాగాలను కూడా అకాడమీలో భాగస్వామలును చేయాలని కోరారు. అకాడమీ అధ్యక్షురాలు డా॥నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమికి చెందిన నిధులను సాధించుకోవడంలో అధికారుల కృషి అభినందనీయం అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డివిద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు. వైద్యంలో ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు ఉత్తమసేవలు అందిస్తుందన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో ఇటువంటి ఎన్నో పురస్కార కార్యక్రమాలను నిర్వమించి వివిధ రంగాలలోని ప్రముఖులను సత్కరిస్తున్నామన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ఈ సమయంలో అకాడమీ కూడా శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందాలని అభిలషించారు. రాను న్న రోజుల్లో సైన్స్ పై అవగాహన కార్యక్రమాలను అకాడమి నుంచి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏడు ప్రత్యేక రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి, వారి సేవలను కొని యాడుతూ ఉగాది పుర స్కారాలు అందజేస్తున్నామన్నారు. అకా డమీ డైరెక్టర్ వి.రామ కృష్ణ మాట్లాడుతూ విజభన తర్వాత పూర్తి స్థాయిలో కార్యక లాపా లు ప్రారంభించి, పోటీ పరీక్షలకు, టెట్, బి.ఎడ్, డిగ్రీ విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను సకాలంలో ముద్రించి విడుదల చేస్తోందన్నారు. త్వరలో ఈ పుస్తకాలను ఆన్‌లైన్‌లో విక్రయించడం ప్రారంభిస్తామని తద్వారా మారు మూల ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు సైతం పుస్తకాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం పురస్కార గ్రహీతల సన్మానించి పుం స్కారాలు అందజేశారు.




పురస్కార గ్రహీతలతో హోంమంత్రి తానేటి వనిత, లక్ష్మీపార్వతి, ఎఎన్‌యు విసి రాజశేఖర్

**పురస్కార గ్రహీతలు:** విద్యా,శాస్త్ర సాంకేతిక రంగం- పి.గోపీకృష్ణ, వైద్య రంగం- డా॥ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే, లలిత కళలు- పసుమర్తి పావని, జానపద, నాటకరంగం- కురటి సత్యంనాయుడు, వ్యవసాయ రంగం- వి. గోపీచంద్, సేవారంగం- మాదిరెడ్డి కొండారెడ్డి, ప్రత్యేక విభాగం (చిత్రకళ)- ఆర్.సుభాష్‌బాబు.

# 28,29న తిరుమలకు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రాల సందర్శనతోబాటు తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఛాన్సెలర్ హోదాలో హాజరుకావడానికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్‌నజీర్ తొలి సారిగా 27వ తేదీ సాయంత్రం తిరుపతికి చేరుకుంటారు. 28,29తేదీల్లో రెండురోజులు తిరుపతి, తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొని గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తారు. 27వతేదీ మధ్యాహ్నం 3గంటలకు కడప జిల్లా ఒంటిమిట్ట టిటిడి గెస్టుహౌస్‌నుంచి రోడ్డు మార్గంలో 5గంటలకు తిరుపతికి చేరుకుంటారు. 28వతేదీ ఉదయం తిరుపతి పద్మావతి అతిధిగృహం నుంచి మహతి ఆడిటోరియంకు వెళతారు. స్నాతకోత్సవం అనంతరం మధ్యాహ్నం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. సాయంత్రం 4.30గంటలకు తిరుపతి నుంచి తిరుమలకు విచ్చేస్తారు. రాత్రికి తిరుమలలో బసచేయనున్న గవర్నర్ జస్టిస్ నజీర్ 29వతేదీ ఉదయం 7గంటలకు ఆలయం వద్దకు చేరుకుని శ్రీవేంకటేశ్వరుని దర్శించుకుంటారు. తిరిగి పద్మావతి అతిధిగృహం చేరుకుని అల్పాహారం స్వీకరించి రోడ్డు మార్గంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ఉదయం 10.25గంటలకు విజయవాడకు బయలుదేరి వెళతారు. రాష్ట్రగవర్నర్ తొలిసారి తిరుపతి, తిరుమల పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# హృదయనేత్రంతో వెంకన్న దర్శనం

## టిటిడి ఏర్పాట్లపై అంధులు,దివ్యాంగులు ఆనందం

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** చూపులేకపోయినా మనోకాంక్షతో పవిత్ర హృదయ నేత్రాలతో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకున్నారు 160మంది అంధులు. అంతేగాక వివిధ రకాలుగా దివ్యాంగులుగా ఉన్న వాళ్ళు తమలోని లోపాన్ని మరచిపోయి ఏకంగా ఆలయంలోనికి చేరుకుని తిరుమలేశుని వీక్షించారు. మంగళవారం ఉదయం చెన్నై స్థానిక ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి సహకారంతో రాజస్థాన్ యూత్ అసోసియేషన్ , చెన్నై ఫుడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో 1008మంది అనాధలు, అంధులు,దివ్యాంగులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించు కున్నారు.వీరిలో 160మంది అంధులు,100మంది దివ్యాంగులు, 108 మంది వృద్ధులు, 50మంది మానసిక వికలాంగులు,అనాధలు ఉన్నారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి సూచనలతో ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం ,విజిఓ బాలిరెడ్డి స్వామివారి దర్శనం చేయించి సకలసౌకర్యాలు కల్పిం చారు. వీరిలోఎక్కువమంది మొదటిసారిగా ఏడుకొండలస్వామిని దర్శించుకునిపులకించారు. చక్కటిదర్శనం కల్పించినందుకు టిటిడికి కృతజ్ఞతలు తెలిపారు.



# కోటి కుటుంబాలను కలిసిన గృహసారధులు



**ద్వారకా తిరుమల - ప్రభాతవార్త :** గతంలో రాజకీయాలు ఓ లెక్క. ఇప్పటి రాజకీయాలు ఓలెక్క. ఎమ్మెల్యే గానీ, ఎంపిపి గానీ ఎన్నికయ్యాక ప్రజలను కలవాలంటే బహుశా మళ్లీ ఏదో ఓ ఎన్నికలు రావాల్సిందే కానీ ఇప్పటి పరిస్థితివేరు. నిత్యం ఏదోఒక కార్యక్రమంతో మంత్రైనా శాసన సభ్యుడైనా ప్రజల ముంగిట ఉండాల్సిందే. ఇంతవరకు మా నమ్మకం జగనన్నే కార్యక్రమంలో భాగం గా 15 రోజుల్లో కోటి కుటుంబాలను కలవడం జరిగిందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకా తిరుమలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని మంగళవారం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీలో రైతు భరోసా కార్యక్రమం నారాయణపురం గ్రామ పంచాయితీలో సచివాలయ భవనం, గొల్లపాడులో మినరల్ వాటర్ ప్లాంట్ పనులకు ఆయన ప్రారంభోత్సవాలు జరిపారు. కొన్ని పనులకు పునాదిరాయి వేసారు. రాష్ట్రంలో ఇంతవరకు 79 లక్షల మంది జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విధానాలు సంక్షేమ కార్యక్రమాలపై సంతృప్తి వక్తంచేస్తూ మిస్డ్‌కాల్స్ చేసారన్నారు. వాలంటీర్లు గృహసారధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరైనా సరే ప్రజలను కలిసి ఈ కార్యక్రమం కింద వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.

# 27న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

## పారదర్శకత కోసం అభివృద్ధి కమిటీ నియామకం



అభివృద్ధి కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందిస్తున్న ఎంఎల్‌ఏ బియ్యపు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్నప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల భూమి పూజలను వైష్ణవ ఆగమ సిద్దాంతం ప్రకారం ఈ నెల 27న నిర్వ హించుటకు నిర్ణయించినట్లు ఆలయాధికారి విశెసాగర్‌బాబు ప్రకటించారు. పురాతనమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం శిధిలమైంది. రాళ్ళు,కట్టడాలు కాలం చెల్లినట్లు గుర్తించిన దేవాదాయశాఖ స్థపతి కొత్త ఆలయంనిర్మించాలని సూచించారు. ఈ మేరకు రూ.4.కోట్లతో నిర్మించుటకు దేవస్థానం నిర్ణయించిందని వివరించారు. ఈ పనులకు సంబంధించి పలు వివాదాలు చోటు చేసుకోవటంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి జీర్ణోద్దారణ పనులు పర్యవేక్షించుటకు ప్రత్యేకంగా అభివృద్ధి కమిటిని నియమించారు. ఈ కమిటి పరిపాలనా బాధ్యతలను ఆర్యవైశ్యులు,వ్యాపార రంగంలో నిష్ణాతులైన యువకులకు అప్పగించారు.

**వరదరాస్వామి అభివృద్ధి కమిటి ఇదే:** సోమవారం ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి నూతనంగా అభివృద్ధి కమిటిని నియమించారు.అభివృద్ధి కమిటి చైర్మెన్‌గా సుబ్బరామగుప్తా (అరుణామెడికల్స్ రాము) వైస్‌చైర్మెన్‌గా సురేంద్రబాబు అనే చిట్టి (హిందూస్థాన్ లివర్ లి.డీలర్) కమిటి సభ్యులుగా లీలా కుమార్, డిష్ ధర్మయ్య, కోళ్ళూరు జయ, ఇందిరా, మాతయ్య,కరుణాకర్, అంజూరు వెంకటేష్‌బాబు, బాలసుబ్రమణ్యం యాదవ్, దామోదర్‌రెడ్డిలను ఖరారు చేసినట్లు ఎంఎల్‌ఏ కార్యాలయం ప్రకటించింది.



# 30నుంచి పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగాఆవిర్భవించారని, భూలోకంలోకి వచ్చిన తరువాత వేటాడుతూ నారాయణపురంలోని పద్మావతిని చూడటం,ఆమెను వరించడం వంటి ఘట్టాలు తెలియజేస్తూ ఏడుకొండలపై పద్మావతి పరిణయోత్సవాలను వైశాఖ మాసంలో నవమి,దశమి, ఏకాదశి ఘడియల్లో మూడురోజులు వైభవంగా జరిపిస్తారు. వైశాఖామాసంలో ఏప్రిల్ 30వతేదీ నుంచి మే 1వతేదీవరకు పద్మావతిపరిణయోత్సవాలు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపై జరిపిస్తారు.తొలిరోజు స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉద్యానవనంలోని కల్యాణవేదికకు చేరుకుంటారు. మలయప్పస్వామివారు గజవాహనంపై, అమ్మవార్లుపల్లకీలో, రెండవరోజు అశ్వవాహనంపై,మూడవ రోజు గరుడవాహనంపై కల్యాణానికి వేంచేస్తారు.ఇక్కడ ఆలయఅర్చకులు, అధికారులు స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు,పూలబంతులాటలు, కల్యాణ ఘట్టం, ప్రసాద నివేదన చేస్తారు.అనంతరం అక్కడనుంచి తిరిగిస్వామివారు ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా మూడురోజులు ఆలయంలో ఆర్జిత సేవలు రద్దుచేశారు.



# వెంకన్న బ్రహ్మోత్సవాల తరహాలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర

**తిరుపతి,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల తరహాలో స్వామివారి చెల్లెలు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలను (వారంరోజులు)జరిపించేందుకు తిరుపతి నగరం సిద్దమైంది. ఇందుకు స్వయంగా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష,ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కమిషనర్ హరిత స్వయంగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు. మహాకుంబాభిషేకం పనులు, జాతర ఉత్సవాలు జరిపించేందుకు కార్యాచరణ సిద్ధంచేశారు. అమ్మవారి జాతర, మహాకుంబాభిషేక ఉత్సవాలకు సంబంధించి మంగళవారం గంగజాతర పోస్టర్లు ఆవిష్కరించారు. రాయలసీమ జిల్లాల్లోనే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మజాతరను ఎంతో వేడుకగా జరిపించేందుకు తిరుపతి వాసులు కదలిరావాలని, భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గత ఏడాది గంగమ్మజాతరను ప్రత్యేకంగా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ ఏడాది రాష్ట్రప్రభుత్వం కూడా రాష్ట్రపండుగగా నిర్వహించేందుకు సమాయత్తమైంది. సహకారం అందించింది. తిరుపతి నగరానికి ముందుగానే జాతర కళ సంతరించుకుంది.

# పొగాకు చెక్కుల లారీ బోల్తా: ఆరుగురికి గాయాలు

**అద్దంకి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** అద్దంకి మండలంలోని శ్రీనివాసనగర్ సమీపంలో మంగళవారం తెల్లవారజామున జరిగిన ప్రమాదంలో 6గురు రైతులకు గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా బోల్లాపల్లి మండలం కనమలచెరువు గ్రామానికి చెందిన 6గురు రైతులు పొగాకు చెక్కులను వేసుకొని అద్దంకి వైపు వస్తుండగా నార్కెట్ పల్లి - మేదరమెట్ల రహదారిపై అద్దంకి మండలంలోని శ్రీనివాసనగర్ వద్ద వాహన టైరు పంచరై అదుపు తప్పి డివైండర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో వాహనం రోడ్డుపై అడ్డంగా పడిపోయి ఆరుగురికి గాయాలు అయ్యాయి. వీరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగ, మరో ఐదుగురికి కూడ గాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రులను అద్దంకి వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం పల్నాడు జిల్లా నరసరావు పేటలోని ఒక ప్రవేటు వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారిలో కుంభా చినపోలయ్య, కొండమీద అంజయ్య, మర్రి చెంచయ్య, కంభంపాటి మోషే, వున్నారు. మరో ఇరువురు రైతుల పేర్లు తెలియాల్సి వుంది.

వార్త

మానవులంతా సమానులే, పుట్టుకతోగాక ప్రవర్తన వల్లే తేడా ఏర్పడుతుంది.

-వాల్తేర్

# వదలని వడగండ్ల వానలు!

మానవుడు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, మరెన్నో రంగాల్లో మరెంతో అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడ లేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు నీటి కోసంఎదురు చూస్తున్న ప్రజలపై ప్రకృతి గత రెండు,మూడు రోజులుగా చేస్తున్న బీభత్సంతో అనేకప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఉరుములు, పిడుగులతో వరుణదేవుడు సృష్టించిన కలవరం అపార కష్టనష్టాల పాలు చేస్తున్నది. ముఖ్యంగా ఈ వడగండ్ల వానలు అన్నదాతలను కోలుకోకుండా చేస్తున్నాయి.అకాలంలో కురుస్తున్న ఈవర్షాలు,ఈదురగాలుల హోరుకు, పిడుగుల శబ్దాలకు అందరూ గడగడలాడిపోతున్నారు.తెలంగాణపై ప్రకృతి కన్నెర్రచేసిందనేచెప్పొచ్చు. గంట,రెండుగంటలపాటు పడుతున్న ఈ వడగండ్ల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న ఆదివారం ఒక్కరోజే పిడుగులు పడి ఏడుగురు మరణించినట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. ఇందులో ఇద్దరు పిడుగుల శబ్దానికి ప్రాణాలు వదిలారు. మరో ముగ్గురు తీవ్రగాయపడ్డారు. వ్యవసాయ రంగానికి జరిగిన, జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకో ఏమోకానీ రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి, పంతంబూని ప్రకృతి దెబ్బ మీద దెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. ఏప్రిల్ రెండో వారం నుంచే వర్షాలు ఏమిటి?ఇప్పుడేకాదు ఈ యేడాదిజనవరి, ఫిబ్రవరి నుండే వర్షాలు ఆరంభమయ్యాయి. ముఖ్యంగా పండ్లతోటలకు అపార నష్టం కలిగించాయి. పూత దశలో ఉన్నప్పుడు పడిన ఈ వర్షాలతో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడు పడితే అప్పుడు అకాల వర్షాలు, వడగండ్లు రైతులపై ప్రభావం చూపుతున్నాయి.కలియుగం అంటే ఇదేకాబోలు.మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధి విధానాలను రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్లుగా రూపకల్పన చేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏపంట ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతుపవనాలను బట్టే రూపొందించుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది.ఇక సుడిగుండాలు, వాయుగుండాలు ఏర్పడడం కొత్తకాదు. వాటి వల్ల భారీ వర్షాలు కురవడం, అవి జనజీవనాన్ని అతలా కుతలం చేయడం కూడా రైతులకు అనుభవమే. ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో జరుగుతుండడం సర్వసాధారణం.అలాగే రబీకి సంబంధించి వేసవి చివరిలో మే నెలలో రోహిణి కార్తె ముందో వెనుకో వడగండ్ల వానలు,గాలిదుమారాలు వచ్చిపంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే రైతులు తమ పంటలను మే మొదటి రెండు వారాల్లోనే ఇంటికి చేర్చుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకుంటారు. అటు వ్యవసాయశాఖకానీ,ఇటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తాయి. కానీఇప్పుడు ఫిబ్రవరి నుండే అకాల వర్షాలు దాడిచేస్తున్నాయి. గత నెలలో కురిసిన అకాలవర్షాలతో తెలంగాణలోని 26జిల్లాల్లో లక్షయాభైవేల ఎకరాలకుపైగా నష్టం జరిగిందని అధికార వర్గాలే నిర్ధారించాయి.ఆయా రైతులను ఆదుకునేందుకు ఎకరాకు పదివేలరూపాయల చొప్పున ఆర్థికసహాయం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చింది. కానీ ఆ నష్టపరిహారం రైతులకు అందకముందే శని, ఆదివారాల్లో మళ్లీ వరుణదేవుడు విరుచుకుపడ్డాడు. వడగండ్ల వానలు బీభత్సం సృష్టించాయి. ఈసారి మామిడితోటల పరిస్థితి దారుణంగా తయారైంది.ఇక మొక్కజొన్న,మిర్చి, పత్తి లాంటివాణిజ్య పంటల రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. సమృద్ధిగా నీరు ఉండడం, కరెంటు కొరత లేకపోవడంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగుచేశారు. ఇప్పుడు చేతికి అందుతుందనుకుంటున్న దశలో పంటలు నీటిపాలు కావడంతో వారికి దిక్కుతోచడంలేదు.కోతదశకు చేరుకున్నవరిపంటవడగండ్ల ధాటికి పొలాల్లోనే రాలిపోయింది. మామిడి కాయలు రాలిచెట్లు ఖాళీఅయ్యాయి. మిరప పంటరైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంకొన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంకుప్పలు తడిసి ముద్దయిపోయాయి.ఒకటి,రెండు రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించాలనే ప్రయత్నంలో ఉన్న రైతులకు అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ వర్షాలు ఇప్పట్లో వదిలిపెట్టే పరిస్థితులు లేవనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి విదర్భ,తెలంగాణ, కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 0.9కిలోమీటర్లఎత్తులో ఆవరించిన ఉన్న ఉపరితల ద్రోణిప్రభావంతో రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు కురుస్తాయని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.గంటకు ముప్పై నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి మంత్రులకు ఆదివారం ఆదేశించారు.ఆయన ఆదివారం అత్యవసరంగా ఉన్నతస్థాయి సమావేశం చేపట్టి పరిస్థితిని సమీక్షించారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల కనుగుణంగా వ్యవసాయ క్యాలెండర్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందేమోనని రైతులు అభిప్రాయపడుతున్నారు. మారిన, మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయ సాగులో చేర్పులు, మార్పులు చేయాల్సిన అవసరంపై శాస్త్రజ్ఞులు ఆలోచించాలి.



నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.

రాబర్ట్ క్విలన్



ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.

థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాతగారు ఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు? ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా?ఇడుపుల పాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగేమూడు రాజధానులు అంటున్నవారు,విశాఖలో ఆక్రమించుకుంటూ,అమరావతిలో పంచుతారా? మరికర్నూలు పేదలు అమరావతి వచ్చిఉంటారా? ఇదెక్కడిచోద్యం? నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లు ఉంది పాలకుల ధోరణి!

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఆదాయం పన్ను శాఖ దృష్టి సారించాలి!

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యలో రూ.40కోట్లు సుపారి ఇచ్చినట్లు సిబిఐ దర్యాప్తులో వెల్లడైనట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. నిందితులు ఖరీదైన లాయర్లను నియమించుకుని దర్యాప్తు ముందుకు సాగకుండా అనేక అడ్డంకులు సృష్టించడం పిటిషన్ల మీద పిటిషన్లువేయడం, తమకు అనుకూలమైన మీడియాలో కొత్త కొత్త కథనాలను వినిపించడం చూస్తున్నాం. మరి నిందితులకు అంతడబ్బు ఎలాసమకూరింది. వారి ఆస్తులెంత? వారు కడుతున్న ఆదాయం పన్ను ఎంత? ఆదాయం పన్ను శాఖ ఇటువంటి కేసుల విషయంలో క్రియాశీలకంగా ఉండాలి. మరోవైపు నిందితులుతమకున్న రాజకీయ పలుకుబడితో లాబీయింగ్‌కు తెరతీసినట్లు కథనాలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అవినీతిని అరికడతామని చెబుతున్న కేంద్ర పాలకులు చోద్యం చూడటం విడ్డూరంగా ఉంది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మీ కాపురాల గొడవ ప్రజలకెందుకు?

ముఖ్యమంత్రి సెప్టెంబర్‌మాసం నుంచి తన కాపురం విశాఖలో అని ప్రకటించారు. వారి కాపురం ఎక్కడ అన్నది ప్రజల సమస్య కాదు. ఆ మేరకు తన పాదయాత్రలో కానీ ఎన్నికల వాగ్దాన పత్రంలో కాని చెప్పలేదు. మీరు పాదయాత్రలో ఏమి చెప్పారు? ఎన్నికల వాగ్దానపత్రంలో చేసిన వాగ్దానాల అమలే ప్రజలు కోరుతున్నారు. ఇదే సందర్భంలో ఉత్తరాంధ్రకే చెందిన బొత్స రాజధానికి కాపురానికి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వారు ఎవరిని ప్రశ్నిస్తున్నారో ఎవరికీ అర్థంకాదు. మరో మంత్రి దాడిశెట్టి రాజా అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి విశాఖలో కాపురంపెడితే ఉత్తరాంధ్రలో టిడిపి గల్లంతు అంటూ ఓ వెకిలి వ్యాఖ్య చేశారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఖజానాకు ఇబ్బంది లేదా?

ఈనెల 17వతేదీన అనంతపురంజిల్లా నార్పలలో ముఖ్యమంత్రి జగనన్న వసతి దీవెన కార్యక్రమ కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి సభా వేదికఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వివరణ మేరకు ఖజానాలో నిధులు లేకపోవడంతో కార్యక్రమాన్ని చివరినిమిషంలో 26వతేదీకి వాయిదా వేయడం జరిగింది. సభావేదిక, కార్యక్రమం కొరకు అద్దెకు తీసుకువచ్చిన సామాగ్రి అంతా అలాగే ఉంచారు. సామాగ్రి సరఫరాదారులకు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి వస్తుందని పత్రికల్లో వార్తలువస్తున్నాయి. మరి26వ తేదీకి నిధులు సమకూరుతాయా?లేక మరల వాయిదావేస్తారో ముఖ్యకార్యదర్శి పరిశీలించాలి? అసలు నిధులు అందుబాటు చూడకుండా కార్యక్రమాలు ఎలా నిర్ణయిస్తారో చాలా ఆశ్చర్యంగా ఉంది? బటన్ నొక్కుడికి నిధుల లభ్యతకు లింక్ ఉందా? బటన్ నొక్కినా నిధులు సమకూరిన తర్వాత లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతున్నాయి కదా? అధికారులు ఇస్తున్న సమాచారం, వివరణలు గందరగోళంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలి

దక్షిణ మధ్య రైల్వే కాజీపేట బల్హార్షా సెక్షన్‌లోని కొలనూర్‌లోని రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి లేనందువలన రోడ్డు ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రైల్వే గేట్‌పైప్రతిరోజు అనేకరైళ్లు నిర్విరామంగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఫలితంగా గేట్ వద్ద ప్రజలు 30నిమిషాల కంటే ఎక్కువ సేపు వేచి ఉండవలసి వస్తున్నది. రోగులను అంబులెన్సుల ద్వారా కరీంనగర్‌లోని ఆస్పత్రులకు, కార్పొరైట్ వైద్య సదుపాయలు అందుబాటులో ఉన్నఇతర ప్రాంతాలకు తరలించేందుకు చుట్టుపక్కల గ్రామాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు కూడా ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### జోరుగా క్రికెట్ బెట్టింగ్

క్రికెట్‌ఆటకు మనదేశంలో ఉన్న మోజు, ఆదరణ అంతా ఇంతా కాదు.ప్రస్తుతం సీజన్ జరుగుతుంది.ఆటలో గెలుపు ఓటములు సర్వసాధారణం. అలాంటి ఆటను కొందరు జూదంలా మార్చేశారు. గతంలో రెండు జట్లలోని ఏ జట్టు గెలుస్తుందో, ఏ ఆటగాడుఎక్కువ పరుగులు సాధిస్తాడోపందెం కాస్తున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ నేడు గ్రామీణ ప్రాంతాలకూ పాకింది.ప్రతిరోజు సాయంత్రం క్రికెట్ క్రీడాభిమానులు కళ్లన్నీ ఐపిఎల్ మీదే.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# దేశంలో మరింతగా 'ఆపిల్' పెట్టుబడులు

టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్టు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధికృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి.



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

అరచేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ప్రపంచాన్ని చదివేయొచ్చు. సమస్తం కరతలామలకం అవుతుంది. ఇక ఆపిల్ ఐఫోన్ ఉంటే వేరే చెప్పాలా? అదో ఇప్పుడు ఆ ఆపిల్ ఫోన్ భారతీయులకు మరింత దగ్గరవుతోంది. తాజాగా ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ప్రభుత్వ సహకారముంటే మరిన్ని పెట్టుబడులు భారత్‌లో పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటికే పెద్దఎత్తున ఆపిల్ ఫోన్ తయారీకి గాను పెట్టుబడులు పెట్టి తమ యూనిట్లను విస్తరిస్తున్నారు. భారత పెట్టుబడిదారుల (టాటా)తో కలిసి సంయుక్తంగా భారత సెల్‌ఫోన్ పరిశ్రమ చిత్రపటాన్ని మార్చుతున్నారు. త్వరలో భారత్‌లోని తమ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సంఖ్య రెండు లక్షలకు చేరుకుంటుందన్నారు. అలాగే ఎగుమతులు సైతం భారీగా పెరగనున్నాయన్నారు. తదనుగుణంగా తయారీ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు.ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌లను కూడా ఆయన కలిసి మరిన్ని విషయాలను చర్చించారు. వాటి సారాంశాన్ని ట్వీట్ ద్వారా పంచుకున్నారు. భారత్‌లో విస్తరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు అందులో పేర్కొన్నారు. టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్టు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధికృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి. చివరికి కుక్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ఇటీవల ప్రారంభోత్సవాలు జరుపుకున్నాయి. ఐఫోన్ ప్రియులకిది మధురానుభూతిని కలిగించింది. ఎక్కడ లేని ఉత్తేజాన్ని కలిగించింది. ఈ ఫోన్లలో కంప్యూటర్, ఐపాడ్, డిజిటల్ కెమెరా, సెల్‌ఫోన్ ఉండటం వల్ల ప్రత్యేకతను సంతరించుకొని వినియోగదారుల ఆదరణ అందుకుంటోంది. టచ్ స్క్రీన్ -ఇంటర్ ఫేస్ కలిగి ఉండటం అదనపు ఆకర్షణ. అద్భుత సౌలభ్యం. వ్యాపార, వాణిజ్యవేత్తలేగాక సాధారణ వినియోగదారులకు సైతం అనుకూలంగా, ఫ్రెండ్లీగా ఉండటంతో ప్రపంచమంతా ఈ



బ్రాండ్‌పై బహువిధాలుగా మనసు పారేసుకుంటున్నారు. 2007 సంవత్సరంలో తొలి ఐఫోన్ ఆవిష్కరణ ఓ విప్లవం. ఈ దశాబ్దం న్నర కాలంలో అనేక విధాలుగా ఆధునికీకరణ, రూపాంతీకరణలో ఇది చరిత్ర సృష్టించిందంటే అతిశయోక్తి అవదు. వర్తమానంలో ఐఫోన్ అల్ట్రా అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సందర్భంలో ఆపిల్ సంస్థ సహవ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్ గూర్చి కొంత చెప్పుకోవాలి. ఆయన 1955లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జన్మించారు. 1970-80 నాటికి పయనీర్ ఆఫ్ పర్సనల్ కంప్యూటర్ అన్న గౌరవాన్ని దక్కించుకోవడమేగాక ప్రపంచ వ్యాప్త కంప్యూటర్ విప్లవానికి నాంది పలికారు. గొప్ప ఐటి ఆవిష్కర్తగా అందరి చేత మన్ననలందుకున్నారు. ఉత్తర భారతంలోని మార్మికవాది, నీమ్ కరోలీ బాబాపై ఆయనకు గురి ఏర్పడింది. అక్కడ మానసిక ప్రశాంతత పొంది గొప్ప సాంత్వనతో పునరుజ్జీవనం చెంది తిరిగి అమెరికా వెళ్లాడు. ఆ తరువాతనే ఆపిల్ ఆవిష్కరణ జరిగింది. ఆ విధంగా ఆపిల్ సంస్థ బీజంలో ఎదుగుదలలో భారత్ అందించిన స్ఫూర్తి, సత్తువ దాగి ఉందని ఇప్పటికీ చాలా మంది చెప్పుకుంటారు. ఇది నిర్వంద్వంగా భారత్ గర్వించదగ్గ అంశం. ఐటి రంగంలో ఆయన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డిజైన్, అభివృద్ధి చేయడంలో భారతీయత తొంగి చూసింది. అంతర్గతంగా, ఆక్సిజన్‌లా పనిచేసింది. ఇది దాచేస్తే దాగని సత్యం. ఆ రకంగా అసంఖ్యాక భారతీయ టెకీలకు ఆయనంటే ఇష్టం. నేడు సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా ఐటి రంగం వేయి రేఖలుగా వికసించి దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. విచిత్రమేమిటంటే స్టీవ్‌జాబ్స్ డిజిటల్ విప్లవంతో ప్రపంచాన్ని కుదిపేస్తున్న సమయం, సందర్భాల్లో ఇక్కడ భారతదేశంలో వేయి ఆలోచనలు సంఘర్షించనీ అన్న చైనా నాయకుడు మావో మాటలకు ముగ్ధులైన నక్సలైట్లు మావోయిస్టులు సాయుధ విప్లవం పేర విధ్వంసాలకు తెరలేపడం ఇది ఎంత విడ్డూరం. ఈ రెండు విప్లవాల తీరుతెన్నులను తులనాత్మకంగా అధ్యయనం చేస్తే మానవాళిని ఏ విప్లవం గొప్పతీరాలకు, సముజ్వల భవిష్యత్ నిర్మాణంవైపు మళ్లిస్తుందో అర్థమవుతుంది. తాజాగా భారత్‌లో ఆపిల్ స్టోర్ ప్రారంభోత్సవ సమయంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మాండివి వాహన శ్రేణిపై కాల్పులు జరిపారు. ఆయన త్రుటిలో తప్పించుకున్నారు.ఈ రకమైన హింస-విధ్వంసం దశాబ్దాలుగా కొనసాగిస్తున్నా వారు లక్ష్యం చేరుకునే అవకాశం కనిపిస్తోందా? లేదు. లేదుగాక లేదు. స్టీవ్‌జాబ్స్ లక్ష్యం నెరవేరింది. ఆయన అభిమానులు ఆ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లుతున్నారు. ఆయన స్వప్నం నెరవేరింది. అనేక ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి. చోటు చేసుకుంటున్నాయి. మావోలది రాజకీయరంగమైనా తదనుగుణమైన లక్ష్యం గమనం, గమ్యం చేరుకోవాలి తప్ప విధ్వంసం, విచ్ఛిన్నం, నరమేధం ఎవరికి శోభనివ్వదుకదా? సమాజంలో ఏ రంగంలో ఉన్నవారైనా మొత్తం మానవాళి మరింత సాధికారతతో సౌకర్యవంతంగా జీవించేందుకు తోడ్పడాలి. గొప్పగా వెలుగొందేందుకు పాటుపడాలి. అప్పుడే సార్థకత. తాజాగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సాంకేతిక విభాగం సభ్యుడు, ప్రముఖ మావోయిస్టు నాయకుడు దేవేందర్ రెడ్డితో పాటు మరొకరిని వరంగల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. దండకారణ్యంలో వందల మంది జవాన్ల హత్యలవెనుక ఆయన హస్తముందని భావిస్తున్నారు. అతనిపై రివార్డు ఉంది.అతని భార్య జ్యోతి 1994 సంవత్సరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించింది. ఇదో ఇలాంటి సంఘటనలు, అరెస్టులు, లొంగుబాట్లు, వృద్ధాప్యంతో నిష్క్రియాపరత్వం చెందడం వల్ల ఆ పార్టీ, ఆ ఉద్యమ లక్ష్యం నెరవేరే అవకాశాలు లేశమాత్రమైనా కానరావడం లేదు. ఇటు ఐటి రంగం, సాంకేతిక విప్లవం, కృత్రిమ మేధ ఆధారంగా ఎవరు ఊహించని సరికొత్త మార్పు (విప్లవం)ను ప్రజల్లో తీసుకొస్తోంది. అందుకే 'ఆపిల్' అందరికి అందుబాటులోకి వస్తోందనడం కాదంటారా?.●

# నూతన విద్యావిధానంలో మార్పులు అవసరం!

కె.విజయగౌరి

ఏ రాష్ట్రంలోనైనా జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థ లక్ష్యం. కాని దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం అమలుకు తీసుకొచ్చిన జాతీయనూతన విద్యావిధానం జాతి లక్ష్యాలకు, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా నిర్ణయాలు ఈ కాలంలో చేస్తున్నది. ఎలా అంటే ఇప్పటికే క్లస్టరైజేషన్, డిజిటలైజేషన్, విలీన ప్రక్రియలు, వృత్తి విద్యాకోర్సులలో అమలు వలన ఎటువంటి దుష్పరిణామాలను చవి చూస్తున్నామో అనుభవాలు రుజువు చేస్తున్నాయి. ఇది ఒకభాగం అయితే రెండవది సిలబస్లో, పాఠ్యాంశాలలో కూడా మితిమీరిన జోక్యం పెరుగుతుంది. తాజాగా 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 12వ తరగతి పాఠ్యపుస్తకాలలో చరిత్రకు సంబంధించిన చాప్టర్లను తొలగించారు. జాతీయ నూతన విద్యావిధానం అమలు సరిగ్గా కొవిడ్ విపత్తు సమయాన్ని చూసి, వ్యవస్థలన్ని పని చేయలేని విపత్కాల పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం అమలుకు పూనుకుంది. విద్యాసంస్థలు కోల్పోయిన పనిదినాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులపై భారం తగ్గించాలని 30శాతం సిలబస్‌ను తగ్గించాలని ఎన్‌సిఇఆర్‌టి కూడా సూచించింది. వేటిని తొలగించాలి? ఎవరి అభిప్రాయాలు తీసుకోవాలనే ప్రక్రియగాని, పారదర్శకతగాని లేదు. 2021లోని సిలబస్‌ను తగ్గించేటప్పుడు విద్యార్థులపై భారాన్ని తగ్గించే విధంగాలేదు. పాలకుల భావజాలవ్యాప్తికి అడ్డంకిగా ఉన్న పాఠ్యాంశాలను తొలగించారు. కొవిడ్ విపత్తును అవకాశంగా మలుచుకొని, వారి ఎజెండా అమలుకు పూనుకున్నది. ఎన్ఇపి ముసాయిదాలను విడుదల చేసినప్పుడు అమలు అయితే ఎటువంటి ప్రమాదాలు వస్తాయని ఊహించామో అవే అంశాలు నేడు విద్యారంగంలో అమలు జరిగిపోతున్నాయి. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు, పౌరసత్వం, ఉద్యమాలు, జాతీయవాదం, ప్రాంతీయ అవసరాలు, స్థానిక సంస్థలు,ప్రభుత్వాలు, ఆహారభద్రత,పర్యావరణం, పంచవర్షప్రణాళికలు, ఇతర దేశాలతో సంబంధాలు, అలీన విధానం, పర్యావరణం, సహజవనరులు, భిన్నత్వంలో ఏకత్వం లాంటి అంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించారు. ఇవన్నీ మనదేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు. సామ్రాజ్యవాదం నుండి విముక్తి పొందిన భారతదేశం స్వావలంబన కోసం చేసిన అనేక ప్రయత్నాలు. పంచవర్షప్రణాళికల




రూపకల్పన, ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు వంటి లక్ష్యాలు ఈ పాఠ్యాంశాలలో ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు. రాజ్యాంగ లక్ష్యాల సాధన, దేశ చరిత్రను పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ సమయంలో పాలకుల వైఫల్యాలకు సంబంధించిన ప్రపంచీకరణ విధానాలు, లింగవివక్ష, పెద్దనోట్ల రద్దు, జిఎస్టీ వంటివి అంశాలను తొలగించారు. మహాత్మాగాంధీకి సంబంధించిన పలు పాఠ్యాంశాలను ఎన్ఇపి అమలు నేపథ్యంలో ఎన్‌సిఇఆర్‌టి రూపొందించిన కొత్త పుస్తకాలలో తొలగించారు.హిందు, ముస్లిం ఐక్యత కోసం మహాత్మాగాంధీ చేసిన ప్రయత్నాలు వంటి పాఠ్యాంశాలు తొలగించారు. జాతీయోద్యమ కాలంలో లౌకిక విద్యకు, ప్రజాస్వామ్యంకోసం సార్వత్రిక విద్యకోసం డిమాండ్ పెరిగింది. కులమతాలకు అతీతంగా జాతిని ఐక్యంచేసే విద్యను కోరుకున్నారు. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా సంఘసంస్కరణల ఉద్యమాలు ప్రారంభంఅయ్యాయి. ఈ ఉద్యమాలు సామాజిక మార్పులకు దారితీసాయి. ఈ క్రమంలో ప్రగతిశీల శక్తులు,సంఘాలు,వ్యక్తులు, సంస్కర్తలు, ఏకమై బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన మనదేశ చరిత్ర మన బాలలకు,పౌరులకు అవసరం లేదా?పాలకుల విధానాలకు అనుగుణంగా వారు ఎక్కువ కాలం అధికారంలో ఉండటానికి ప్రజలందరికీ ఒకే భావజాలం కల్పించే ప్రయత్నంలో భాగంగా ఎన్ఇపిలో వాటిని చొప్పించారు. విద్యచోదకశక్తి కనుక తొలుత విద్యారంగాన్ని ప్రభావితం చేసే అనేకచర్యలు చేపట్టారు. విభిన్న జాతులు, మతాలు, కులాలు,సంస్కృతులు గల ప్రజల ప్రయోజనాలను కాపాడే మన రాజ్యాంగానికి భిన్నంగా చర్యలుమొదలు పెట్టారు. ప్రధానంగా యూనివర్సిటీలలో మత సంస్థల జోక్యం పెరిగింది. ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్లను తొలగించారు. వారి స్థానంలో పెరిగింది.ఈ విధంగా చూస్తే ఏకపరీక్షా విధానం, ఏక సిలబస్ సిబిఎస్ఎఫ్ సిలబస్‌లో చరిత్ర వక్రీకరణలు, సెమిస్టర్ విధానం,నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్కులో మార్పులు వంటివి భారత విద్యారంగానికి ప్రమాదకరంగా, పెనుసవాళ్లుగా ప్రస్తుత పరిస్థితి ఉంది. మేధోపరమైన స్వేచ్ఛాశాస్త్రీయ దృక్పథం, పెంపొందించడం ద్వారా ఈ సమాజంలో ఉన్న సామాజిక అసమానతలను తొలగించేటందుకు విద్యావ్యవస్థ దోహదపడాలి. తద్వారా రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సాంస్కృతిక భాషా వైవిధ్యం సమానత్వాలను వ్యాపింపచేసే విధంగా మన విద్యావ్యవస్థ ఉండాలి.ఇటువంటి లక్ష్యాలు చేరుకోవడానికి దోహదపడే అంశాలు ఎన్ఇపిలో ఎక్కడా లేవు. కనుక ఎన్ఇపి వ్యతిరేక పోరాటంలో శక్తుల జోక్యం పెరగాలి. ●

# చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యం

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ఉద్దేశ్యం. ఐదువేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టి పీడిస్తున్నదని తేలింది. క్రీస్తు పూర్వం 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియా లాంటి జ్వరాలు వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు 'మల అరియ' అనే ఇటాలియన్ పదాల నుండి పుట్టింది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడినేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్ అల్జీరియాలో పనిచేస్తున్నప్పుడు ఎర్రరక్తకణాలలో ఈ పరాన్న జీవులను కనుగొన్నాడు. ఈ పరాన్న జీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. దీని వలన తరువాత కనుగొన్న ఇంకొన్ని విశేషాల వలన ఆయనకు 1907లో నోబెల్ బహుమతి లభించింది. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్ మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్న జీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినప్పుడు అవి మనుషులలో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో యేటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారినపడి వారిలో 2.7మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధికారకం. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణం బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువైన నిర్మాణ కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేసాయి.అందులో ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మను



షలను కరిచినప్పుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్రరక్త కణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్న జీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం,అసాధారణ రక్తస్రావం, దీర్ఘశ్వాస,రక్తలేమి చిహ్నాలు, స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చలిజ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం,ఆయాసం, మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వలన మెరుగైన చికిత్స అందించవచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటి టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు. 1946 నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయింది. 1953లో ఏడు కోట్లపైగా ప్రజలు మలేరియా బారినపడ్డారు. 8లక్షల వరకు మరణాలు సంభవించాయి.అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారించారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు.దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని కింద మలేరియా జీవులను చూడగలుగుతారు. మలేరియా బారినపడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే వ్యాధిసోకకుండా జాగ్రత్త వహించడం మేలు.దోమలు ఉండకుండా చూసుకోవాలి.ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా,పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతిరోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడంవల్ల దోమలు రాకుండాఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం.తద్వారా రోగ నిరోధకవ్యవస్థ బలోపేతమై, రోగాలబారిన పడకుండా ఉంటాం.వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు,పెరుగు, మజ్జిగలను మలేరియా వ్యాధి ఉన్నవారు తీసుకోవాలి. కణజాలాన్ని అధికంగా కోల్పోవడంవలన ఆహార ప్రణాళికలో ప్రోటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్,అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహదపడతాయి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్, నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వసామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరినీళ్లు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్‌రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మజాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్‌సి, సమృద్ధిగా కలిగిన పదార్థాలతోపాటు బి-కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్‌లో ముదురుతున్న సంక్షోభం

**గువాహతి, ఏప్రిల్ 24:** ఈశాన్యరాష్ట్రంమణిపూర్‌లోని బీరేన్‌సింగ ప్రభుత్వంలో అంతర్గతపోరు రోజురోజుకూ ముదురుతోంది. మరో బిజెపి ఎమ్మెల్యే కూడా ఇపుడు రాజీనామాచేసారు. మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే రఘుమణిసింగ్ మణిపూర్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీకి రాజీనామాచేసారు. ఆయన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కూడా. వ్యక్తిగత కారణాలతోపాటు ప్రజాప్రయోజనాలకోసం తాను రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి రాసిన రాజీనామాలేఖలో తన రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తిచేసారు. అంతేకాకుండా ఫేస్‌బుక్‌లో తన రాజీనామాలేఖను పోస్టుచేస్తూ బిజెపికి తన మద్దతు కొనసాగుతుందనే చెప్పారు. బిజెపి కుటుంబరాజకీయాలకు వ్యతిరేకమని, సంప్రదింపులతోనే నిర్ణయాలు తీసుకుంటుందని, అన్ని స్థాయిల్లోను ఇదే తీరుతో ఉందని, కేవలం ఇద్దరుముగ్గురితో షోరన్ ఉండదని ఆయన అన్నారు సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ నినాదాలతోనే ప్రధానిమోడీజీ ఎలాంటి స్వలాభం, వివక్ష లేకుండా ప్రజల అభివృద్ధి, ప్రాంత ప్రగతికి కృషిచేస్తున్నారని ఆయన అన్నారు. మణిపూర్‌లోని ఉరిపోక్ అసెంబ్లీనియోజకవర్గంనుంచి ఎన్నికైన ఆయన ఇటీవలికాలంలో రాజీనామాలుసమర్పించిన నాలుగో బిజెపి ఎమ్మెల్యేగా నిలిచారు. అంతకుముందు తోక్చో్ రాధేశ్యాంసింగ్; కరమ్‌శ్యామ్, పి.బ్రోజెన్‌సింగ్‌లు తమతమ పదవులనుంచి రాజీనామాచేసి పోయారు. రాధేశ్యామ్ సిఎం సలహాదారుగా ఉన్నారు. టూరిజం మణిపూర్‌కార్పొరేషన్‌ఛైర్మన్‌గాకూడా ఉన్నారు. బ్రోజెన్ మణిపూర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. రాధేశ్యాం, శ్యామ్‌లు ఇద్దరూ కూడా మాజీ మంత్రులే. తమకు పదవులిచ్చినా



ఎలాంటి విధులు ఇవ్వలేదని, బాధ్యతలు అప్పగించలేదని వారు ఆక్రోశంతో ఉన్నారు. అయితే వ్యక్తిగత కారణాలు చూపుతూ రాజీనామాలు చేసారు. అసమ్మతితో ఉన్న కొందరు ఎమ్మెల్యేలు ఇప్పటికే ఢిల్లీకివెళ్లి తమ బిజెపి హైకమాండ్‌కు తమ సమస్యలు విన్నవించుకున్నారు. కొందరు హైకమాండ్ నాయకులను కలిసారు. పార్టీ ఇన్‌ఛార్జి సంబిట్‌పాత్రను కూడా కలుసుకున్నారు. బీరేన్ ప్రభుత్వం నడిపిస్తున్న తీరుపై వీరంతా అసమ్మతితో ఉన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామాచేసినా బిజెపిలో ఎలాంటి సంక్షోభం లేదని ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ చెప్పడం గమనార్హం.



# సుప్రీంకోర్టును ఆశ్రయించిన భారత్ రెజ్లర్లు

## సమాఖ్య చీఫ్ లైంగికవేధింపులపై నిరవధిక ఆందోళన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత్‌కు చెందిన ఉన్నతస్థాయి రెజ్లర్లు అందరూ కూడా సమాఖ్య చీఫ్‌పై కేసునమోదుచేయకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద ఆందోళనకు దిగారు. అంతేకాకుండా వారు తమకు న్యాయం జరగడంలేదని జోక్యంచేసుకుని ఎఫ్‌ఐఆర్‌నమోదుచేయించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాలనినిర్ణయించారు. భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై తక్షణమే కేసునమోదుచేసి దర్యాప్తుజరిపించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. వినేష్‌ఫొగట్ మరో ఆరుగురు రెజ్లర్లు తీవ్రస్థాయిలో తాము వేధింపులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది నరేంద్రహూడా ఈ పిటిషన్‌ను దాఖలుచేయగా ఛీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతోకూడిన బెంచ్‌పైకి సోమవారం విచారణకు వచ్చింది. అయితే లిస్ట్ అయిన కేసుల్లో అత్యవసర విచారణకు రానందున ఛీఫ్‌జస్టిస్ మంగళవారం మరోసారి నమోదుచేయించుకోవాలనిసూచించారు. వినేష్ ఫొగట్, బజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లు జనవరినుంచి కూడ ఆసమాఖ్య చీఫ్, కోచ్‌లు తమను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ నిరసనకు దిగారు. కేంద్ర క్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్ గతజనవరిలోనే ఇందుకు సంబంధించి ఐదుగురు సభ్యులున్న కమిటీని నియమించారు. బాక్సర్ మేరీకోమ్‌అధ్యక్షతన ఈ కమిటీని ఏర్పాటుచేసి ఆరోపణలపై విచారణచేయాలని ఆదేశించారు.

సమాఖ్య రోజువారి విధులనుసైతం పరిగణనలోనికి తీసుకోలేదని, సింగ్‌పై వచ్చిన ఆరోపణలపైనా పరిశీలన చేయలేదని చెపుతూ బాక్సర్లు మళ్లీ నిరవధిక ఆందోళనకు దిగారు. కమిటీ నివేదిక, ఢిల్లీపోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేయకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు.

# పూంచ్ ఉగ్రదాడి కేసు - 40మందిని అదుపులోకి తీసుకున్న భద్రతా దళాలు

**పూంచ్, ఏప్రిల్ 24:** జమ్ముకాశ్మీర్‌లో సైనిక వాహనంపై డిటోనేటర్లతోజరిగిన దాడికిసంబంధించిన కేసులో సుమారు 40 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వారందరిని విచారిస్తున్నారు. పూంచ్ ఉగ్రదాడిలో పాల్గొన్నఉగ్రవాదుల ఆచూకీని గుర్తించేందుకు అటు పోలీసులు, ఇటు భద్రతాదళాలు, బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ముమ్మర గాలింపుచర్యలుచేపట్టారు. భాటా దురియన్ తోటా గాలి ఇరుగుపొరుగుప్రాంతాల్లో ఉగ్ర మూకల ఆచూకీని గుర్తించేందుకు అదనపు బలగాలను రంగంలోకి దింపారు. నాలుగురోజులుగా ఈ దళాలు ముమ్మర గాలింపు చేస్తున్నాయి. సైనికవాహనంపైకి డిటోనేటర్లతో జరిపిన దాడిలో వాహనం దగ్ధం కాగా అందులో ఉన్న ఐదుగురు సైనికులు దారుణంగా హత్యకు గురయ్యారు.




మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఉగ్రదాడులు ఒక కల్వర్టు వద్ద మాటువేసిన భీంబర్ గాలి పూంచ్‌రోడ్డుపై నక్కి ఈ ట్రక్కుపై దాడికి పూనుకున్నట్లు తెలిపారు. ఆర్మీ జవాన్లను తీసుకువెళుతున్న ఈ ట్రక్కుపై అనుకోకుండా జరిగిన దాడినుంచి తేరుకునేలోపే వాహనం మంటల్లో ఆహుతి అయింది. ఒక వ్యక్తి ముందుకువచ్చిన ఆర్మీట్రక్కుపై దాడికి పాల్పడుతుండగా ఆతని అనుయాయులు మరికొందరు చుట్టుముట్టి గ్రేనేడ్, బుల్లెట్లతో వర్షంకురిపించారని అతంతమటు వల్లనే ఐదుగురు వీరమరణం పొందినట్లు జమ్ము ఉన్నతాధికారులు చెప్పారు. ఉగ్రవాదులు ఉక్కుతో రూపొందించిన బుల్లెట్లను వినియోగించారు. వీటిని ఎలాంటి సాయుధ తిరుగుబాటును తట్టుకునే వాహనంపైకి అయినా ఛేల్చుకుపోతుంది. ఆర్మీ వాహనంపై 50కిపైగా బుల్లెట్ మార్కులున్నాయని అధికారులు చెప్పారు. గాలింపుచర్యల్లో సహజంగానే ఉన్న కొన్ని గుహల్లాంటి స్థావరాలను గుర్తించారు. వీటిని గతంలో ఉగ్రవాదులే వినియోగించినట్లు నిర్ధారణకు వచ్చారు. అలాగే అధునాతన పేలుడు సామగ్రిని ఎక్కడయినా ఉంచారా అన్నదానిపై పోలీసులు కూడా దర్యాప్తును వేగవంతంచేసారు. ఆర్మీట్రక్కు పూంచ్‌లో పండ్లు, కూరగాయలు ఇతర ఉత్పత్తులను భీంబర్‌గాలి స్థావరంనుంచి సాంగియోట్‌గ్రామానికి తీసుకువెళుతోంది. ఇఫ్తార్ కార్యక్రమాలకు ఈ వాహనం వెళుతున్నట్లు తేలింది. మృతిచెందిన సైనికులు రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు చెందినవారుగా గుర్తించారు. వీరిని ఉగ్రవాదుల ఏరివేత కార్యకలాపాలకు నియమించారు. ఈ సంఘటనతో భీంబర్‌గాలి పూంచ్‌రోడ్డును సాధారణ ట్రాఫిక్ మూసివేసారు. ఆదివారం మళ్లీ తిరిగి కార్యకలాపాలనుప్రారంభించారు. ఉత్తర కమాండర్ లెఫ్టినెంట్ ఝనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ దాడికి సంబంధించి పాల్గొన్న ఎవ్వరినీ ఉపేక్షించేదిలేదని చెప్పారు. ఎన్ఐఎ, ఎన్‌ఎస్‌జి ఇతర కీలక దర్యాప్తు సంస్థలు సైతం ఈ దాడి ప్రాంతాన్ని సందర్శించాయి. కిస్త్వార్ ప్రాంతంలో ఆదివారం వందలాదిమంది ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి సైనిక కుటుంబాలకు సానుభూతి, సంపూర్ణ మద్దతును తెలిపారు.

# సూడాన్ నుంచి ఆపరేషన్ కావేరి పేరిట నౌకల్లో భారతీయుల తరలింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** సూడాన్ కల్లోలంలో చిక్కుకున్న భారతీయులను రక్షించేందుకు భారత విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ కావేరి షురూ అయింది. సుమారు 500 మంది భారతీయులు సూడాన్ ఓడరేవుకు చేరుకున్నారు. ఈ కార్యాచరణకు ఆపరేషన్‌కావేరి అని పేరుపెట్టారు. మరికొందరు ఓడరేవు చేరుకోగానే భారతీయ నౌకలు విమానాలు కూడా వారిని భారత్‌కు తరలించేందుకు సిద్ధం అవుతాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. అంతకుముందు ఫ్రాన్స్ సుమారు 388 మందిని ఖాళీచేయించింది. వీరంతా 28 దేశాలకు చెందినవారు వీరిలో కొందరు భారతీయులు కూడా ఉన్నారు. శనివారంనాడు ఆసౌదీ అరేబియా సుమారు 157 మందిని అక్కడినుంచి తరలించామని, వీరిలో 91 మంది సౌదీ జాతీయులు ఇతర దేశాలకు చెందిన పౌరులు కూడా ఉన్నట్లు వెల్లడించింది. సూడాన్ రాజధాని ఖర్టూమ్‌లో హింసాకాండ ప్రజ్వరిల్లడంతో భారతీయులభద్రతకు ముప్పు వాటిల్లుతోంది. ఆర్మీచీఫ్ అబ్దేల్ ఫత్తా అల్‌బుర్హాన్, ఆయన డిప్యూటి రెబెల్ మహ్మద్ హందాన్ డాగ్లో లమధ్య ఆధిపత్యపోరులో పౌరులు నలిగిపోతున్నారు. 2021లో వీరిద్దరూ కలిసి తిరుగుబాటుతో అధికారి కైవసంచేసుకున్నారు. ఆ తర్వాత అధికారం కోసం ఆధిపత్యపోరులో హింసాకాండను రెచ్చగొట్టారు.

# మధ్యప్రదేశ్‌లో వివిధ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ వర్చువల్ ప్రారంభోత్సవాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలో మూడు రైళ్లనుప్రారంభించారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇగ్రామ్‌స్వరాజ్, జిఇఎం పోర్టళ్లనుప్రార:బించారు. ప్రభుత్వపరిదిలో ఈమార్కెట్‌ప్లేస్‌ను ఏర్పాటుచేసేందుకు పంచాయతీలు తమ వస్తుసేవల మార్కెటింగ్‌ను నిర్వహించేందుకు జిఇఎం పోర్టల్‌పనిచేస్తుంది. ఇగ్రామస్వరాజ్‌పోర్టల్‌లో పంచాయతీల మొత్తం అభివృద్ధి, ప్రగతిని వివరిస్తారు. వర్చువల్‌గా ప్రధానిమోడీ ఈ రైళ్లనుప్రారంబించారు. అలాగే 4.11 లక్షలమంది లబ్దిదారులకోసం నిర్మించిన ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద లబ్దిదారుల గృహప్రవేశకార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. జల్‌జీవన్‌మిషన్‌కింద 7853 ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులవల్ల 4036 గ్రామాల్లో 9.48 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని తేలింది. అలాగే 35 లక్షల స్వమిత్ర్వ పత్రాలను కూడా గ్రామీణ ప్రాంత లబ్దిదారులకు అందించారు. ఈ కార్డులను అందించడంద్వారా 1.25 కోట్ల ఆస్తుల కార్డులు స్వమిత్వ యోజన కింద దేశంలో పంపిణీచేసినట్లు తేలింది. ప్రభుత్వ స్కీంల అమలు విధానాన్ని ప్రజల భాగస్వామ్యంతోనే సఫలీకృతం అవుతాయన్న విధానానికి మధ్యప్రదేశ్ నాందిపలికిందని వర్చువల్ ప్రసంగంలో తెలిపారు. అలాగే 2300 కోట్ల విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు కూడా ఆయన శంకుస్థాపనచేసారు. రైల్వేట్రాక్ డబ్లింగ్, గేజ్‌మార్పిడి, విద్యుదీకరణ ప్రాజెక్టులు నూరుశాతం మధ్యప్రదేశ్ రైల్వే నెట్‌వర్క్‌ను ఆదునీకరించే ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. అలాగే గ్వాలియర్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు కూడా శంకుస్థాపనచేసారు. రేవా ఇట్వారి, చింద్వారా నేయినీపూర్, చింద్వారా రైళ్లకు ఆయన జెండా ఊపిప్రారంభించారు.

# అమృత్‌పాల్‌సింగ్ అరెస్ట్‌లో భింద్రన్‌వాలే మేనల్లుడే మధ్యవర్తి

**పోలీసులకు సమాచార మిచ్చింది అతడే!!**

**చండీగఢ్, ఏప్రిల్ 24:** ఖలిస్థానీ వేర్పాటువాద నేత,' వారిస్ పంజాబ్ ద్దె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ అరెస్టులో జర్నైల్‌సింగ్ భింద్రన్‌వాలే మేనల్లుడు జస్బీర్‌సింగ్‌రోడె కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రోడె గ్రామంలో లొంగిపోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టగానే జస్బీర్‌సింగ్‌కు ఆ విషయాన్ని అమృత్‌పాల్ ముందే చెప్పాడు. దాంతో, శనివారం రాత్రి గురుద్వారాకు చేరుకోవాలని జస్బీర్‌సింగ్ సూచించినట్లు సమాచారం. ఆ తర్వాత అమృత్‌పాల్ లొంగిపోవడానికి నిర్ణయించిన విషయాన్ని జస్బీర్‌సింగ్ పోలీసులకు తెలియజేశారు. అమృత్‌పాల్ తన అనుచరుల సమక్షంలో లొంగిపోవాలని యోచించాడు. అయితే, అలా చేయడం వల్ల మరోసారి అలజడి చెలరేగుతుందని భావించి పోలీసులు అందుకు సమ్మతించలేదని తెలుస్తోంది. దాంతో, అమృత్‌పాల్‌ను సాదాసీదాగానే అరెస్ట్ చేయడానికి ముందే ఒప్పించినట్లు భావిస్తున్నారు. అయితే, అమృత్‌పాల్ అరెస్ట్ వెనుక తన పాత్ర లేదని జస్బీర్‌సింగ్ చెబుతున్నారు. తాను వివాదాస్పదం కాకూడదనే జస్బీర్‌సింగ్ తన పాత్ర గురించి రహస్యంగా ఉంచాలని భావిస్తున్నట్లు అర్థమవుతోంది. పంజాబ్‌లోని మోగా జిల్లా రోడె గ్రామంలోని గురుద్వారా వద్ద అమృత్‌పాల్‌సింగ్‌ను పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తన అరెస్ట్‌కు ముందు శనివారం రాత్రే అమృత్‌పాల్ గురుద్వారాకు చేరుకొని పోలీసులకు స్వయంగా ఫోన్ చేసి సమాచార మిచ్చినట్లు జస్బీర్‌సింగ్ చెబుతున్నారు.



దాంతోపాటు తన వెంట తెచ్చుకున్న కిట్‌లోని దుస్తులు మార్చుకొని ప్రార్థన నిర్వహించాడని తెలిపారు. అనంతరం గురుద్వారా నుంచి బయటకు రాగానే అమృత్‌పాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని జస్బీర్‌సింగ్ పేర్కొన్నారు. పపల్‌ప్రీత్‌సింగ్ అరెస్ట్ అనంతరం లొంగుబాటు నిర్ణయం తనకు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి పర్యవేక్షించే ముఖ్య అనుచరుడైన పపల్‌ప్రీత్‌సింగ్ పోలీసులకు చిక్కడం తనకు తగిలిన పెద్ద ఎదురుదెబ్బగా అమృత్‌పాల్ భావించినట్లు తెలుస్తోంది. అమృత్‌పాల్ తప్పించుకోవడానికి అవసరమైన షెల్టర్, ఆహారం, నిధులను పపల్‌ప్రీతే సమకూర్చాడు. దాంతోపాటు తనకు ఎదురవుతున్న సమస్యల నుంచి బయటపడేందుకు ఎప్పటి కపుడు తగిన సూచనలు చెబుతూ జాగ్రత్తలు తీసుకో వడంలో పపల్‌ప్రీతే కీలకంగా వ్యవహరించాడు. మరోవైపు అకాల్‌తక్త్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కూడా అమృత్‌పాల్ వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశాయి. దాంతో, అమృత్‌పాల్‌ను అంతగా పట్టించుకోకుండా దూరం పాటించాయి.

అకాల్‌తక్త్ చీఫ్ జ్ఞాని హార్‌ప్రీత్‌సింగ్ కూడా అమృత్‌పాల్ లొంగిపోవాలని సూచించారు. సర్బత్‌ఖల్సా నిర్వహించాలనే డిమాండ్‌ను తిరస్కరించారు. సిక్కులను ఐక్యం చేయడం కోసం ఏదైనా కీలక నిర్ణయం తీసుకునే సందర్భంలో సర్బత్‌ఖల్సా పేరుతో సమావేశమవడం ఆనవాయితీగా వస్తోందన్నది గమనార్హం.

# యుపి ఎన్‌కౌంటర్లపై స్వతంత్ర విచారణజరిపించాలి

## 28వ తేదీ విచారణచేస్తామన్న సుప్రీం బెంచ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ వేత్త ఆతిక్ అహ్మద్, ఆతని సోదరుడు అష్రాఫ్‌ల హత్యపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని సుప్రీంకోర్టులో దాఖలయిన పిటిషన్‌పై ఈనెల 28వ తేదీ విచారణకు వస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఆతిక్ సోదరులను పోలీసు బందోబస్తు మధ్యలోనే హత్యచేసిన సంగతి తెలిసిందే. ముగ్గురు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో అక్కడకు చేరుకుని పాయింట్ బ్లాంక్‌రేంజిలో కాల్పులు జరిపిన హత్యచేసారు. న్యాయవాది విశాల్ తివారి ఈ హత్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన 183 ఎన్‌కౌంటర్లపైనా స్వతంత్ర విచారణజరిపించాలనికోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. సోమవారం ఈపిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలని చీఫ్‌ఝస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ పినరసింహాలు ఉన్న బెంచ్‌పైకి విచారణకు రావాల్సి ఉండగా కేసు లిస్టింగ్ జరగలేదని తేలింది. ఐదుగురు న్యాయమూర్తులు అందుబాటులో లేరని, కొన్ని కేసులు తేదీలు ఇచ్చినా వాటిని లిస్టింగ్ జరగలేదని, ఈనెల 28వ తేదీకి



జాబితాచేస్తామని చీఫ్‌జస్టిస్ చెప్పారు. కొవిడ్ కారణంగా కొందరు న్యాయమూర్తులు రాలేకపోయారని, మరికొందరు ఇతరత్రా కారణాలతో రాకపోవడంవల్లకేసులు కొన్ని విచారణకు రాలేదన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరేళ్లపాలనలో ఇప్పటివరకూ 183 మంది నేరస్తులు ఎన్‌కౌంటర్లలో చనిపోయారని పోలీసులే స్వయంగా ప్రకటించారు. వారిలో అహ్మద్ కొడుకు అసద్ ఆతని అనుయాయుడు కూడా ఉన్నారు. దీనితో న్యాయవాది తివారి స్వతంత్ర దర్యాప్తునిర్వహించేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలనికోరారు. ఆతిఖ్, అష్రాఫ్‌లతోపాటు 183 ఎన్‌కౌంటర్లపైనా విచారణజరిపించాలని పిటిషన్ దాఖలుచేసారు. ఇలాంటిపోలీసు చర్యలవల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతుందని తివారి వాదించారు. ఈ ఎన్‌కౌంటర్లు చట్టాలను అతిక్రమించి చేయడమేనని వాటిపై స్వతంత్ర దర్యాప్తు కమిటీ విచారణచేయాలనికోరారు.

# లలిత్‌మోడీపై ధిక్కార అభియోగాలు ఉపసంహారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ఐపిఎల్ మాజీ కమిషనర్ లలిత్‌మోడీపై నమోదయిన కోర్టుధిక్కరణ అభియోగాల విచారణను సుప్రీం కోర్టు ఉపసంహరించుకుంది.



లలిత్‌మోడీ బేషరతుగా లిఖిత పూర్వకంగా క్షమాపణలు చెప్పడంతో ధిక్కరణ విచారనను విరమించింది. న్యాయవ్యవస్థపై ఆయన సోషల్‌మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో సుప్రీం తీవ్రంగా పరిగణించింది. బెంచ్‌పై న్యాయమూర్తులు ఎంఆర్‌షా, సిటి రవికుమార్‌లు మోడీ దాఖలుచేసిన అఫిడవిట్‌ను పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి అసందర్భ వ్యాఖ్యలు ఎప్పుడూ చేయనని హామీ ఇస్తూ బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో కేసును ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. ఈ బేషరతుగా చెప్పినక్ష మాపణలను తాము ఆమోదిస్తున్నట్లు తెలిపారు.

# తమిళనాడులో రెండుసంస్థలపై ఇ డి, ఐటి శాఖ దాడులు

## కర్ణాటకలోనూ ఐటి సోదాలు





**చెన్నై, ఏప్రిల్ 24:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెరట్టినాడ్‌గ్రూప్ సంస్థలపై దాడులునిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలోనే ఈ దాడులునిర్వహించినట్లు తేలింది. చెన్నై, ట్రిచి మరికొన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులుచేసింది. వందేళ్ల నుంచి వ్యాపార లావాదేవీలునిర్వహిస్తున్న ఈ గ్రూపులో సిమెంట్; ఉత్పత్తిరంగం, రవాణా, నిర్మాణరంగం వంటి విభాగాలు ఉన్నాయి. ఆదాయపు పన్నుశాఖ అధికారులు 2020 డిసెంబరులోనే తనిఖీలునిర్వహించారు. 700 కోట్ల మేర పన్ను ఎగవేతకు పాల్పడినట్లు నిర్ధారించింది. సిబిడిటి అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఐటి శాఖలో ఇందుకు సంబంధించి లెక్కలు తేలని 23 కోట్ల నగదును తమ సోదాల్లో స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే సోమవారం కూడా ఆదాయపు పన్ను అధికారులు సుమారు 50 కేంద్రాల్లో సోదాలునిర్వహించారు. జిస్క్వేర్ రియాల్టర్స్ సంస్థకు చెందిన కార్యాలయాలు ఇతర అనుబంధ విభాగాల్లో ఈ సోదాలు జరిగాయి. తమిళనాడు, కర్ణాటక రెండు రాష్ట్రాల్లోకూడా ఈ సోదాలుకొనసాగించారు. అలాగే ఆదాయపు పన్ను అధికారులు కర్ణాటక మాజీ మంత్రి గంగాధర గౌడ, ఆతనికుమారుడు రంజన్ జి గౌడ ఇళ్ల కార్యాలయాలపై దాడులునిర్వహించారు. కాంగ్రెస్ యూనిట్ బెల్తంగాడి యూనిట్‌కు చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో జరుగుతున్న ప్రచార హోరులో ఇపుడు అభ్యర్థులు ఇళ్ల కార్యాలయాలపై ఐటి దాడులు సోదాలుపెరిగాయి. బెలతంగాడి, ఇండబెట్టు గ్రామాల్లో కూడా ఐటి అధికారులు సోదాలునిర్వహించారు. అలాగే ప్రసన్న ఎడ్యుకేషన్‌ట్రస్టులో కూడా ఐటిశాఖ సోదాలు కొనసాగాయి. ఈ ట్రస్టుద్వారానే మంత్రి ఆయన కుమారుడు పలు విద్యాసంస్థలనునిర్వహిస్తున్నారు.

# ప్రపంచదేశాల్లో 68.65 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

**68.60 లక్షలకు చేరుకున్న మరణాలు**

**జెనీవా, ఏప్రిల్ 24:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు ఒమిక్రాన్ ఉపవేరియంట్లు పలురకాలుగా వెల్లువెత్తుతుండటంతో వ్యాక్సిన్ అందని దేశాల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.60 లక్షలమంది చనిపోయారు. మరో 39,459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లమందికి కరోనాసోకి 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6431 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.44కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా సోకి వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6649 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.42 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.63 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.43 లక్షలమందిచనిపోయారు. మరో 15,587 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా రో 7,15,117 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయితే వారిలో 4,75,345 మందిపరిస్థితి ఆందోళనగా ఉందని నివేదికలు చెపుతున్నాయి. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం బాధితులు 1.41 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో ఇప్పటివరకూ 27,119 మందిచనిపూఓయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,015 మందిపరిస్థితి విషమించిందని ఆ దేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# న్యూజిలాండ్‌ను వణికించిన పెను భూకంపం





**అక్లాండ్, ఏప్రిల్ 24:** మరో పెను భూకంపం సంభవించి న్యూజిలాండ్‌ను వణికించింది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 7.3గా రికార్డయింది. న్యూజిలాండ్ ఈశాన్య ప్రాంతంలోని కెర్మాడెన్ ఐలండ్‌ను భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే తెలిపింది. కెర్మాడెక్‌కు ఈశాన్య దిశగా 10 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత అటు ఆస్ట్రేలియాలోనూ కనిపించింది. ఆస్ట్రేలియా ఈశాన్యంలో తీర ప్రాంతాల్లో అలలు పోటెత్తాయి. తక్షణమే తీర ప్రాంతాలను ఖాళీ చేయాలంటూ అధికారులు ఆదేశాలు జారీచేశారు. కెర్మాడెన్ ఐలండ్‌లో భూకంపం సంభవించిన వెంటనే న్యూజిలాండ్ నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ రంగంలోకి దిగింది. తీర ప్రాంతాలను ఖాళీ చేయిస్తోంది. న్యూజిలాండ్ తీర ప్రాంత నగరం అక్లాండ్‌కు 500 కిలోమీటర్ల దూరంలో ఉంటుందీ కెర్మాడెక్ ఐలాండ్, భారత కాల మానం ప్రకారం, సోమవారం తెల్లవారు జామున 6.11నిమిషాలకు భూకంపం సంభవించింది. కెర్మాడెక్ ఐలండ్‌ను భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ జియాలాజికల్ సర్వే తెలిపింది. భూకంపం సంభవించిన కొద్దిసేపటికే న్యూజిలాండ్ తీరంలో అలలు పోటెత్తాయి. ద్వీపం కావడం వల్ల సునామీ ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. సముద్ర తీరం నుంచి రెండు కిలోమీరట్ల దూరం వరకు ఉండే ప్రాంతాల్లో ఎమర్జెన్సీని విధించింది న్యూజిలాండ్ ప్రభుత్వం. ప్రజలు స్వచ్ఛందంగా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలంటూ నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ సూచించింది. ప్రధాన భూకంపం తర్వాత కూడా దాని తీవ్రత కొనసాగింది.

# గాల్లో విమానానికి మంటలు వెంటనే అత్యవసర ల్యాండింగ్

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** అమెరికాలో ప్రయాణికుల విమానానికి భారీ ప్రమాదం తప్పింది. అప్పుడే గాల్లోకి లేచిన విమానాన్ని పక్షి ఢీకొనడంతో ఇంజిన్‌లో మంటలు వ్యాపించాయి. అమెరికా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం ఈ ప్రమాదానికి గురైంది. ఆదివారం అమెరికాకు చెందిన బోయింగ్ విమానం ఒహాయోలోని విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. కొద్దిసేపటికే పక్షి ఢీకొంది. దాంతో ఇంజిన్ నుంచి మంటలు రావడం ప్రారంభమయ్యాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని వెనక్కి తిప్పారు. ఒహాయోలోనే అత్యవసర ల్యాండింగ్ చేయడంతో భారీ ప్రమాదం తప్పిందని, ఏ ఒక్కరూ గాయలపాలు కాలేదని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతున్నట్లు పేర్కొంది. కాగా దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో షేర్ కాగా, ప్రస్తుతమిది వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా, ఈ ప్రమాదంపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రధాని మోడీకి పాకిస్థాన్‌నేత ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారతప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టిన తొమ్మిదేళ్లకాలంలో నరేంద్రమోడీ చరిష్మా ప్రపంచ వ్యాప్తంగాపెరిగింది. వివిధ దశల్లో భారత్‌ను ఆయన నడిపించిన తీరు అనేక దేశాధినేతలనేకాదు ఆయా దేశాలప్రజలనుకూడా ఆకట్టుకుంది. పొరుగున ఉన్న దేశాలప్రజలుసైతం మోడీకి జైకొడుతుండటం ఇటీవల కాలంగా తరచుగాచూస్తున్నాం. తాజాగా ఆస్ట్రేలియాలోని పాకిస్థానీలు కూడా భారత ప్రధాని నరేంద్రమోడీని కొనియాడారు. ఇండియన్ మైనార్టీస్ ఫౌండేషన్, నామ్ ధారి సిక్ సొసైటీ సహకారంతో ఎన్ఐడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెల్‌బోర్న్‌లోని బంజిల్ ప్యాలెస్‌లో నిన్న విశ్వ సద్భావన కార్యక్రమం నిర్వహించారు. ముస్లింలు, క్రైస్తవులు ఇతర మతస్తులు ఎక్కువ సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో మతనాయకులు,మేధావులు, పండితులు, మతగురువులు, పరిశోధకులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధి డక్టార్ తారిఖ్ భట్ మాట్లాడుతూ ప్రధాని మోడీని కొనియాడారు. అన్నివర్గాలను సమానంగా చూసే సత్తా ఉన్న నేత మోడీ అన్నారు. తనకు అనేకమంది భారతీయ స్నేహితులు ఉన్నారని, ఇపుడు వారంతా ఐక్యంగా అనేక కార్యక్రమాలుచేపడుతుండటం చూస్తున్నానని తారిఖ్ భట్ వెల్లడించారు. వారి కార్యక్రమాల్లో తాము కూడా చేయికలిపామని, గతంకంటే ఇపుడు భారత్ పాకిస్థాన్‌ముస్లింలమధ్య సంబంధాలు మరింతపెరిగాయన్నారు. ఇపుడు విభేదాలకంటే సారూప్యతలకు పెద్దపీట వేసేందుకు ఎక్కువప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. సద్భావన కార్యక్రమం ఎంతో గొప్పదని, హిందువులు, ముస్లింలు ఏకతాటిపైకి వచ్చేందుకు ఎంతగానో సహకరిస్తుందని డాక్టర్ తారిఖ్‌భట్ అన్నాడు. అన్ని మతాలవారు ఒకరికొకరం అనుకునేలా పరస్పరం కలుసుకునేలా ప్రోత్సహించడం ప్రధానిమోడీ సరైన విధంగా తన కార్యాచరణ ముందుకు తీసుకెళుతున్నట్లు తారిఖ్ అన్నారు. శాంతి సామరస్యం పెంపొందించేందుకు మోడీ చర్యలు ఎంతగానో దోహదంచేసాయని ప్రధానిమోడీ ఎంతో చరిష్మా ఉన్న నాయకుడని, ఏమంతం వారైనా సరే ఆయన అడుగుజాడల్లో నడిచేందుకుప్రయత్నిస్తుండం నిజంగా మంచి పరిణామంగా తారిఖ్‌భట్ పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6,896, మృతులు 8 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,98,893

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6896 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48, 98,893కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43, 01,865 మంది కోలుకోగా 65,683మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,345 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,61,894కి చేరగా, 80,07,335మంది వరకు కోలుకున్నారు. 1,48,504మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,84,691కి చేరింది. అందులో 67,95,961మంది కోలుకున్నారు. 71,757మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,679కి చేరింది. అందులో 40,42,007 మంది కోలుకున్నారు. 40,342 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,05,893కి చేరింది. అందులో 35,64,159మంది కోలుకున్నారు. 38,063 మంది మరణించారు.

# బాల్యవివాహాలకు అడ్డుకట్ట - బాల కార్మిక చట్టాల అమలు

## - జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆర్‌జి ఆనంద్

**చిత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** బాల్య వివాహాలను అడ్డుకట్ట వేయడం, బాల కార్మిక చట్టం అమలు చేయడం జాతీయ బాలల



హక్కుల పరిరక్షణ కమీషన్ ముఖ్య ఉద్దేశమని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డాక్టర్ ఆర్‌జి ఆనంద్ అన్నారు. చిత్తూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులుు డాక్టర్ ఆర్‌బి ఆనంద్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు డాక్టర్ ఆర్‌జి ఆనంద్ మాట్లాడుతూ దేశంలో మొత్తం 51 దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద చైల్డ్ లేబర్, చైల్డ్ బెగ్గింగ్ వంటివి పూర్తిగా నిర్మూలించాలని కమీషన్ నిర్ణయించిందన్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడం జరిగిందన్నారు. ఏపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. భవిష్యత్తులో కమీషన్‌కు సంబంధించి బెంచ్‌లను ఏర్పాటు చేసి ఫిర్యాదులను నేరుగా స్వీకరించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్‌పై నిరంతర పర్యవేక్షణ వుంటుందని ఆయన స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో గత ఏడాది సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ తదితర అంశాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారుల నుండి నివేదికలు స్వీకరించి కమీషన్‌కు నివేదించడం జరుగుతుందన్నారు. తద్వారా కమీషన్ బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్‌పై రూపొందించి నిర్ణయాలను జిల్లా అధికార యంత్రాంగానికి అందించడం జరుగుతుందన్నారు.

# టిడిపి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి



## రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే

## యువగళం పాదయాత్ర కోసిగిలో నారా లోకేష్

**కోసిగి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చాక ఈ నాలుగు సంవత్సరాల సమయంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, ముఖ్యంగా ప్రతి సామాజిక వర్గాన్ని మోసం చేసిన వ్యక్తిగా జగన్‌మోహన్‌రెడ్డి ఘనత సాధించారని, రాష్ట్రంలో సంక్షోభపాలన కొనసాగుతోందని, టీడీపీ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిదని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు..నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం కోసిగికి చేరుకుంది.. పెద్దతుంబలం క్రాస్‌రోడ్డు నుండి పాదయాత్రను కొనసాగిస్తూ మధ్యాహ్నం కోసిగికి చేరుకున్నారు.. అనంతరం సాయంత్రం శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం మైదానంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ తిక్కారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నారాలోకేష్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని విధ్వంసకర రీతిలో పాలిస్తున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం ఎక్కడ కూడా తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు.. రాష్ట్రంలో ఇసుక, మట్టి, మద్యం, మైన్స్ మాఫియాలుగా మారి రాష్ట్రాన్ని వైసీపీ నేతలు పంచుకుంటున్నారే తప్ప రాష్ట్రా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసిన పాపాన పోలేదన్నారు.. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపుగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుంచి వివిధ బ్యాంకుల ద్వారా రూ.పది లక్షల కోట్లు అప్పులు చేసిన ఘనుడన్నారు.. రాష్ట్రంలో ఏ మూల చూసిన అభివృద్ధి కనిపించదని, కానీ అరాచకాలు మాత్రం కనిపిస్తాయని ఆరోపించారు..ముఖ్యంగా తాను ముఖ్యమంత్రి అయిన తరువాత బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, దళితులపై దాడులు చేయడం వారి ఆస్తులు ఆక్రమించడం పరిపాటిగా మారిందన్నారు.. తన డ్రైవర్ అయిన దళితుడిని హత్య చేసి డోర్ డెలివరి చేసిన ఎంఎల్‌సిని ఊరేగించి సన్మానాలు నిర్వహించిన ఘనత వైసీపీ నాయకులకే దక్కుతుందన్నారు.. తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి ఇదేం ఖర్మ పేరుతో చేస్తున్న కార్యక్రమాలకు వస్తున్న జన స్పందన చూసి వైసీపీకి దడపుట్టిందన్నారు.. రాష్ట్రంలో ఇప్పటిప్పటికి ఎన్నికలు జరిగినా టీడీపీ అధికారంలోకి వస్తుందని, వైసీపీ పట్ల, జగన్ విధ్వంసరకర పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.. తెలుగుదేశం హయంలో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్డు, గ్రామగ్రామాన ఎల్ఈడీ బల్బులు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేసిన ఘనత టీడీపికే దక్కుతుందన్నారు..ముఖ్యంగా వివేకానందరెడ్డి హత్య కేసును తెలుగుదేశం పార్టీపైన వేసి పబ్బం గడుపుకున్న జగన్‌కు వాస్తవాలు బయటపడుతుండడంతో పునాదులు కదులుతున్నాయన్నారు..ప్రతిరోజు జగన్ చెప్పే అబద్ధాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.. టీడీపీ అధికారంలో ఉంటే రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన ఉండేదని, కానీ ప్రస్తుత జగన్ ప్రభుత్వం స్వప్రయోజనాలే ద్యేయంగా చేస్తున్న పాలనకు ప్రజలు విసిగి వేసారి పోయారని దీంతో రాష్ట్ర ప్రజలు అందరు టీడీపి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు..కోసిగి పక్కనే పులికనుమ ప్రాజెక్టును పూర్తి చేసింది తమ ప్రభుత్వమేనని, ఈ ప్రాజెక్టు ద్వారా కోసిగికి నీరు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి నిద్రపోతున్నాడని ఎద్దేవవేసారు.. మండలంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టుల నిర్మాణం, ఆర్డీయస్ కుడికాలువ నిర్మాణాన్ని సాధించిన ఘనత తన తండ్రి చంద్రబాబునాయుడేనన్నారు.. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా వేధిస్తూ పీడిస్తోందని, వీరి పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, ప్రజల కోసమే టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిత్యం ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రశ్నిస్తూ ప్రజల మధ్య ఉంటూ వారికి అండగా ఉంటున్నారన్నారు..జగన్‌రెడ్డికి తన యువగళం పాదయాత్రతో భయం పట్టుకుందని, అందుకే ఫేక్ వీడియోలు రిలీజ్ చేసుకునే దుస్థితికి దిగజారిపోయాడన్నారు.. దళితులకు జగన్ పీకింది, పొడిచింది ఏమి లేదని నేనంటే దళితుల్ని నేను అవమానించానని ఒక ఫేక్ వీడియో వదిలారన్నారు..రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అఖండ విజయం సాధించి మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమ వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో టీడీపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, జిల్లా నాయకులు పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, నియోజక వర్గ నాయకులు ఉలిగయ్య, ముత్తారెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేష్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు ఘోరంగా విఫలమయ్యాయి

## చంద్రబాబు పల్నాడు పర్యటనలో శాంతిభద్రతలకు డిజిపినే బాధ్యుడు

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** జగన్ ప్రభుతవ్ం పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ఘోరంగా విఫలమయ్యాయని, కొందరు పోలీస్ అధికారులు అధికారపార్టీకి ప్రైవేట్ సైన్యాంలా పనిచేస్తూ, వైసీపీ వారి సేవలో తరిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. స్థానిక పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యర్రగొండపాలెంలో శాంతిభద్రతల నిర్వహణలో విఫలమైన పోలీస్, మంగళవారం చంద్రబాబు పల్నాడు పర్యటనలో కూడి విఫలమైతే డిజిని రాజేంద్రనాథ్‌రెడ్డి బాధ్యుడవుతాడని అన్నారు. ఇదే డిజిపి కి ఆఖరి అవకాశం. ఎలాంటి ఇబ్బంది లేకుండా చంద్రబాబు పల్నాడు పర్యటన సజావుగా, సక్రమంగా జరిపించాల్సిన బాధ్యత రాజేంద్రనాథ్‌రెడ్డిదే నని స్పష్టంచేశారు. చంద్రబాబు నాయుడు పల్నాడు పర్యటనను నిరసిస్తూ అధికార పార్టీ ఎమ్మెల్యే అవినితి సొమ్ముతో అడ్డగోలుగా బ్యానర్లు, ఫ్లెక్సీలు కడుతుంటూ అక్కడి పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కొందరు పోలీస్ అధికారులు వారి బాధ్యతల్ని విస్మరించారు. చట్టపరంగా, న్యాయబద్ధంగా ఏపి పోలీస్ మాన్యువల్ ప్రకారం పనిచేయడం మర్చిపోవడం చాలా బాధాకరం అన్నారు. యర్రగొండపాలెంలో చంద్రబాబును అడ్డుకోవడానికి మంత్రి సురేష్ చేసిన విచిత్ర విన్యాసాలు పోలీసులకు కనిపించలేదా? మంత్రిపై ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ లో ఆయన పేరు తీసేస్తారా? అని మండిపడ్డారు. యర్రగొండపాలెంలో జరిగిన దానిపై గవర్నర్ కు ఫిర్యాదు చేయబోతున్నామన్నారు. చంద్రబాబుకు రక్షణా ఉన్న భద్రతాధికారి తల పగిలిందని ఢిల్లీలోచెబితే, ఏపి డిజిపికి తలవంపులు కాదా? అని రామయ్య ఎద్దేవ చేశారు. చంద్రబాబు పల్నాడు పర్యటనలో శాంతిభద్రతలకు సంబంధించి చిన్న అపశృతి తలెత్తినా డిజిపి హైకోర్టుకు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. చంద్రబాబును వైజాగ్ విమానాశ్రమంలో ఎలా అడ్డుకున్నారో…అనపర్తిలో 7కిమీ ఎందుకు నడిపించారో, యర్రగొండపాలెంలో ఎలా ఫెయిల్ అయ్యారో అన్నింటినీ ఆధారాలతో సహా కోర్టు ముందు ఉంచుతామని చెప్పారు. పరిస్థితి హైకోర్టు వరకు తెచ్చుకోవద్దని కూడా డిజిపిని హితవు పలుకుతున్నామని తెలిపారు. డిజిపి ఇలాంటి ముఖ్యమంత్రికి కాకుండా చట్టానికి, ప్రజలకు సేవచేస్తే బాగుంటుందని హితవు పలికారు. డిజిపి చట్టానికి, ప్రజలకు సేవచేస్తే బాగుటుందని హితవు పలికారు. యర్రగొండపాలెంలో కూడా పోలీసులు ప్రతిపక్షనేతకు రక్షణగా ఉన్న టిడిపి వారిని కంట్రోల్ చేస్తున్నారుకానీ, చొక్కావిప్పిన మంత్రిని, చంద్రబాబును అడ్డుకోవడానికి వచ్చిన అల్లరిమూకల్ని కట్టడి చేయలేదని విమర్శించారు. డిజిపితో పాటు, పల్నాడు జిల్లా ఎస్పీకి కూడా చంద్రబాబు పర్యటనకు సంబంధించి సమాచారం ఇస్తున్నామని తెలిపారు. చంద్రబాబు పల్నాడు మూడు రోజుల పర్యటనలో శాంతిభద్రతలకు సంబంధించి చిన్న సమస్య తలెత్తినా, పర్యటనకు చిన్న ఆటంకం కలిగినా డిజిపిపై హైకోర్టులో రిట్ వేస్తామని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్పష్టంచేశారు.

# తాడిపత్రిలో మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష కొనసాగిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** టీడీపీ నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయం వద్దే దీక్ష కొనసాగిస్తున్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్ష కొనసాగిస్తానని జిల్లా కలెక్టర్ వచ్చి చర్చలు జరిపే వరకు దీక్షను కొనసాగిస్తానని ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నారు. మంగళవారం కూడా మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష కొనసాగించారు. వివరాల్లోకి వెళితే.. మున్సిపల్ కార్యాలయం వద్ద వివిధ సమస్యలపై వివిధ సమస్యలపై వంటా వార్పు కార్యక్రమం నిర్వహించాలని జెసి ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటికి రాగానే పోలీసులు బలవంతంగా ఆయన ఇంటికి తీసుకెళ్లి హౌస్ అరెస్టు చేశారు. సోమవారం రాత్రి జేసి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద డివైడర్ల మధ్య రాత్రి నిద్ర చేశారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులు ఆయనను బలవంతంగా మళ్లీ ఇంటికి తీసుకెళ్లారు. అయితే జెసి ప్రభాకర్‌రెడ్డి మళ్లీ బయటకు వచ్చి మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి బస చేసి మంగళవారం ఉదయం స్నానాలు కూడా అక్కడే కొనసాగించారు. జిల్లా అధికారులు వచ్చి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్షను కొనసాగిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నారు. తాడిపత్రిలో ఇసుక అక్రమ రవాణా చేస్తే ట్రాక్టర్లు, టిప్పర్లు కాల్చేస్తామని జెసి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ప్రకటన చేశారు. ఆ ప్రకటన వల్లే సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయం వద్ద జెసి ప్రభాకర్‌రెడ్డి ఆందోళనకు పిలుపునివ్వడంతో నిరసనకు అనుమతులు ఇవ్వడం లేదని పోలీసు అధికారులు చెబుతున్నారు. 12 డిమాండ్లకు మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జెసి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకుంటున్నా దీక్షను కొనసాగిస్తుండటం గమనార్హం.

# సులభ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## - టిటిడి యాజమాన్యానికి డా॥పసుపులేటి హరిప్రసాద్ డిమాండ్



సులభ్ కార్మికులతో మాట్లాడుతున్న డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా ఆ శ్రీవారిని నమ్ముకుని, తక్కువ వేతనాలు ఇస్తున్నా భరించి స్వామివారి భక్తులకు సేవ చేస్తున్న సులభ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు, అలాగే వారి సమస్యలు పరిష్కరించాలని జనసేన పిఏసి సభ్యుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ టిటిడి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. టిటిడిలో విధులు నిర్వహిస్తున్న సులభ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా విధులను బహిష్కరించి గత మూడు రోజులుగా ధర్నా చేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో మూడవ రోజుమంగళవారం ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి ఆయన జనసేన తరపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి యాజమాన్యం, అధికారులు కార్మికుల విన్నపాలు నెరవేర్చాలని, తక్షణం వారికి జీతాలు పెంచడంతో పాటు, సంవత్సరం ఇచ్చే బోనస్‌లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా వారికి టైం స్కేల్ వర్తింప చేసి గుర్తింపు ఇవ్వాలన్నారు. భక్తుల మల మూత్రాలు శుభ్రపరిచే వారు కూడా మనుషులేనని, వాళ్లను అంటరాని వారిగా చూడకూడదన్నారు.

# జెఇఇ మెయిన్స్‌లో నెల్లూరు విద్యార్థి లోహిత్ ఆదిత్యకు పూర్తి మార్కులు



**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జేఈఈ మెయిన్ చివరి విడత పరీక్ష తుది కీని జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) సోమవారం రాత్రి విడుదల చేసింది. ఈ నెల 6వ తేది నుంచి 15 వరకు బీటెక్ సీట్ల కోసం పేపర్-1 పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీని కొద్దిరోజుల క్రితం వెల్లడించిన ఎన్‌టీఏ దానిపై అభ్యంతరాలను స్వీకరించింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి తుది కీని ఎన్‌టీఏ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. ప్రాథమిక కీలో ఇచ్చిన జవాబుల్లో మొత్తం 24 ప్రశ్నలకు సమాధానాలను మార్చినట్టు నారాయణ విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ పి ప్రమీల తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. గత జనవరిలో వచ్చి స్కోర్, తాజా పరీక్షల్లో వచ్చిన స్కోర్‌లలో ఉత్తమమైన దాన్ని ఎంచుకొని ర్యాంకులను ఇస్తారు. నెల్లూరుకు చెందిన పి లోహిత్ ఆదిత్య సాయి 300కి 300 మార్కులు సాధించారు. ఆయన మొదటి 10 ర్యాంకుల్లో నిలిచే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. లోహిత్ పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు నెల్లూరులోని నారాయణ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించాడు. జూన్ 4వ తేదిన జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతానని లోహిత్ తెలిపారు. 30 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు రిజిస్ట్రేషన్ జేఈఈ మెయిన్‌లో కనీస కటాఫ్ మార్కులు నిర్ణయించి మొత్తం 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. వారు ఈ నెల 30వ తేది నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపకుంటే ఉద్యమానికి సిద్ధం

## - జెఎసి అమరావతి సెక్రటరీ పలిశెట్టి దామోదరరావు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల సహనాన్ని అలుసుగా తీసుకుని సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారంలో ఇంకా జాప్యంచేస్తే మరో ఛలో విజయవాడ ఉద్యమానికి దారితీస్తుందని ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు అన్నారు. ఒంగోలు కలెక్టర్ వద్ద జిల్లా జేఏసి అధ్యక్షులు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పలిశెట్టి దామోదరరావు పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం వైఖరి వెల్లడించాలన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవాలన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ఎప్పటిలోగా పరిష్కారిస్తారో చెప్పాలన్నారు. సిపియస్ రద్దుపై ప్రభుత్వవైఖరి స్పష్టంచేయాలన్నారు. ఆర్టీసి ఉద్యోగులకు విలీనం అనంతరం వస్తున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. షెడ్యూల్ 2 ద్వారా పిఆర్‌సి కమిషనర్ ప్రతిపాదించిన స్కేలును అమలుచేయాలని డిమాండ్ చేశారు.

మరో ఛలో విజయవాడ ఉద్యోగుల మదిలో రానివ్వకుండా చూడాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమానికి దారితీస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు ఆల్ఫ్రెండ్, జిల్లా అధ్యక్షులు విశ్వరూపచారి,
కలెక్టరేట్ అధ్యక్షులు వూతకోలు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి డేనియల్, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య, విఆర్ఏ అధ్యక్షులు బ్రహ్మయ్య, తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు - అపూర్వ స్పందన

## - అమలాపురానికి రాష్ట్రస్థాయిలో రెండో స్థానం

## - మంత్రి పినిపే విశ్వరూప్



**అమలాపురం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త ):** జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంకి అపూర్వ స్పందన లభించిందని ఇందుకు మద్దతుగా నిలిచిన వారందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సమిష్టి కృషికి ఇది నిదర్శనమని ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం, లబ్ధిదారులకు అందిస్తున్న సహాయ సహకారాలని, ఈ కార్యక్రమంలో 70శాతం జగనన్నపై సానుకూల స్పందన లభించిందన్నారు. స్టిక్కర్లు అంటించడం, ఇంటింటికి వెళ్ళి వారితో మమేకం, మెగా సర్వేలో పార్టీ ప్రభుత్వం పట్ల , సీఎం జగన్మోహనరెడ్డికి తమ మద్దతును ప్రకటించారన్నారు. పార్టీ అధ్యక్షులు, వాలంటీర్లు, కార్యకర్తలు, జేసిఎస్ కన్వీనర్లకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెగా సర్వేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారని కృతజ్ఞతలు తెలిపారు. దళితులకు ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తిగా అందడం లేదని ఎంపీ చింతా అనురాధ చేసినట్లుగా వచ్చిన ఆరోపణలపై మంత్రి స్పందిస్తూ అది వాస్తవం కాదని ఖండించారు. రెండు లక్షల ఏడు వేల కోట్ల రూపాయలను డిబిటి ద్వారా లబ్ధిదారులకు తమ ప్రభుత్వం చెల్లిస్తే అందులో దాదాపు 52వేల కోట్ల రూపాయలు దళిత లబ్దిదారులకు వెళ్లిందని మంత్రి స ప్షష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అవినీతికి తావు లేకుండా ఏ కమిటీలు లేకుండా ఇది అమలు జరుగుతోందన్నారు. ఎంపి ఏ ఉద్దేశ్యంతో అలా, ఎందుకన్నారో గాని అది వాస్తవం కాదని ఖండించారు. అయినా ఎస్సీలకు ఇంకా చేయవలసి ఉందని అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశారన్నారు. పేదరికమే ప్రామాణికం కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రాబోవు సంవత్సరం కాలంలో తప్పనిసరిగా అవన్నీ పూర్తిచేస్తామని తెలిపారు. నిష్పక్షపాతంగా పనిచేస్తున్నాం, ఏవిధమైన అవినీతికి అవకాశం లేకుండా కనీసం లబ్ధిదారుల నుంచి గాని ఎక్కడ అక్రమాలకు, విభేదాలకు తావు లేకుండా నిష్పత్తిపాతంగా నియోజకవర్గంలో అందరికీ ఆమోద యోగ్యమైన పాలన జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎక్కువగా లబ్ధి పొందేది ఎస్సీలేనని ఎంపి వ్యాఖ్యలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కువ సంక్షేమం అందుతోందని మంత్రి విశ్వరూప్ వెల్లడించారు. మెగా సర్వేలో జగన్ నాయకత్వంలో పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని వారి మద్దతు పలికేరని, ఆయన ప్రారంభించిన ఈ పథకాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలంటే మరో పదిహేనేళ్ళు సీఎంగా జగన్‌ని కోరుకుంటున్నారన్నారు. వాగ్ధానాలు విస్మరిచే ప్రభుత్వం తమది కాదని, ఫీజు రియంబర్స్మెంట్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెడితే కోత విధించింది చంద్రబాబు అని, అలా ఎన్నో పథకాలను మసిపూసి మారేడు కాయ చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

సీఎం జగన్ మోహన్‌రెడ్డిని పరిపాలన చూడకుండానే ఏకపక్షంగా 151 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు ఆ పాలను చూసి ఎంతో ముచ్చట పడుతూ మరలా జగనే సీఎం కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన పేర్కొన్నారు. 248 మంది సచివాలయం కన్వీనర్లు 2973 మంది గృహసారథులు ఎంతో ఉత్సాహంగా కార్యకర్తలు పాల్గొన్నారన్నారు. ఇందులో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయెల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, పార్టీ నాయకులు సంసాని బులినాని, బద్రి బాబ్జీ, చెల్లుబోయిన శ్రీనివాస్, కుడుపూడి బాబు, కొల్లాడి దుర్గాభాయి, షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్పలకు సిఎం జగన్ రాక

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 26వ తేదిన అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పలకు వస్తున్న నేపథ్యంలో ఒకవైపు అధికారులు, మరోవైపు వైసీపీనేతలు భారీ జనసమీకరణకు సిద్ధమయ్యారు. వసతి దీవెన, కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఇక్కడికి వస్తున్నారు. వసతి దీవెనకు సంబంధించి లబ్ధిదారులైన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి జిల్లా అధికారులు తరలిస్తున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సభకు రప్పించేందుకు భారీ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో శింగనమల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైసీపీ క్యాడర్‌ను పెద్ద ఎత్తున తరలించేందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు భారీ సన్నాహాల్లో మునిగిపోయారు. సీఎం సభను సక్సెస్ చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఇదే సమయంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎమెమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తదితరులు కూడా వైసీపీ క్యాడర్‌ను సీఎం సభకు తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. సీఎం సభ ఏర్పాట్లను మంగళవారం నార్పలలో మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, ఆర్డిఒలు మధుసూధన్, నిశాంత్‌రెడ్డి, జె.రవీంద్ర, ఆర్ అండ్ బి ఎస్ఈ ఓబులరెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, హౌసింగ్ పిడి కేశవనాయుడు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

సిఎం సభకు సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ గౌతమి నార్పలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయర్ ట్రైల్ రన్‌ను ఎస్పీతో కలిసి పర్యవేక్షించారు. సభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను సంబంధిత ఇన్‌చార్జ్ అధికారులతో కలిసి మరోసారి పరిశీలించారు. వసతి దీవెన లబ్దిదారులు, తల్లిదండ్రుల కోసం సభ ప్రాంగణంలో 38 గ్యాలరీలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలు చూసేందుకు సిబ్బందిని నియమించామన్నారు.

# విలువలతో కూడిన విద్యకు పెద్దపీట వేయాలి

## యువతే దేశ భవిష్యత్తు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**వెంకటాచలం(నెల్లూరు) ఏప్రిల్ 25 ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్యకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందిని, ఈ దిశగా పాఠశాలలు మన భారతీయ సంస్కృతిని విద్యలో భాగంగా రేపటి పౌరులకు అందించాలని భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపు నిచ్చారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయ వార్షికోత్సవ వేడుకులకు వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రాదాయలను కాపాడుకుంటూ విలువలతో కూడిన విద్యను అందించాలని సంకల్పంతో ఏర్పాటైన అక్షర ఆ స్ఫూర్తి కాపాడుకోవటం అభినందనీయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక విద్య విదానాలను అధ్యనం చేస్తూ అందులో ఉత్తమమైన వాటిని స్వీకరిస్తూ బావి బారత పౌరులను భవిష్యత్ భాగ్య విదాతలుగా తీర్చిదిద్దుతున్న అక్షర పాఠశాల యాజ్యమానాన్ని అభినందించారు. అక్షర గొప్పతాన్ని నారయణ సూక్తంతో తెలియజేస్తున్నారు. పేదలకు సాయం చేయటం అందరు కలిసి జీవించడానికి తోడ్పడే జాతరలు, ఉత్సవాలు నిర్వహణ వంటి ఉన్నతమైన విలువలను బోదిస్తాయని పేర్కొన్నారు. మన అట మన పాట మన భాష, యాస గోశ కట్టు బోట్టును ప్రతి ఒక్కరు అలవరుచుకోవలన్నారు. మాతృభాషను కాపాడుకోని పిల్లలన్ని అమ్మభాష వైపు పేరేపించాలసిన భాద్యతలను తల్లి దండ్రులు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు మ్రాత భాషలో మాట్లడేల్లా పోత్సహిస్తే అంతకు మించిన ఆనందనం లేదన్నారు. విద్యార్దులు దేశ భక్తి ఉట్టిపడేల్లా దేశ నాయకులు వేషదారణలతో నృత్యాలు చేసి అలరింపజేశారు. ఇండియా ఐడియల్ ప్రముఖ సింగర్ శ్రావణ్, తల్లి సుదాను ఎం వెంకయ్యనాయడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సన్మానించి మోమెంట్ అందజేశారు. ఈకార్యక్రములో దీపావెంకట్, శ్రీసిటి ఎండి సన్నారెడ్డి రవీంద్రరెడ్డి అక్షర ప్రిన్సిపాల్ కుముద, వాకాటి నారయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్

## కార్యదర్శిగా జగ్గయ్యపేట మల్లిఖార్జునరావు నియామకం



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణానికి చెందిన కొంకిమళ్ళ మల్లిఖార్జునరావు (మల్లు)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఐదేండ్లపాటు ఈపదవిలో కొనసాగుతూ రాష్ట్ర అసోసియేషన్ పటిష్టతకు కృషిచెయ్యాలని ఉత్తర్వుల్లో ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా మాజీమున్సిపల్ చైర్మన్, జగ్గయ్యపేట బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాం సుబ్బారావు, గౌరవాధ్యక్షులు శ్రీరాం రామకృష్ణ, కోశాధికారి యర్రం శివప్రసాదు, ఉపాధ్యక్షులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, శ్రీరాం సీతారామ్మూర్తి హర్షం వ్యక్తంచేస్తూ మల్లిఖార్జునరావును అభినందించారు.

# కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి

## -కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి పరుగులు తీస్తోందని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో 30 సహకార సంఘాలకు గాను 30 పిఏసిఎస్‌లలో రూ.12 కోట్లతో అభివృద్ధి సాధించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభానుదేనన్నారు. జిల్లాలో 425 సహకార సంఘాలకు కేవలం 20 నెలల కాల వ్యవధిలో 190 సొసైటీలకు రూ.45 కోట్లతోఅభివృద్ధి చేసి చూపించిన ఘనత కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సాధించిందన్నారు.

# ప్రేమికురాలిపై నూనెపోసి పైశాచిత్వం ప్రదర్శించిన ఘనుడు అరెస్ట్

ప్రభాతవార్త-ఏలూరు : ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఒక యువతిని గదిలో నిర్బంధించి లైంగిక వేధింపులకు పాల్పడి పైశాచిత్వానికి పాల్పడిన యువకుడిని 24 గంటలు గడవక ముందే ఏలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఆ యువకుడిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి సోమవారం ఏలూరులోని దిశ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు త్రీ టౌన్ సిఐ వరప్రసాద్ కలిసి దిశ డిఎస్పీ కెవి. సత్యనారాయణ వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలోని జోసెఫ్నగర్కు చెందిన కంచర్ల ప్రియాంక అదే గ్రామానికి చెందిన సదర్ల అనుదీప్లు గత నాలుగు సంవత్స రాలుగా ప్రేమించుకుంటున్నారు. ఈ తరుణంలో ప్రియాంక కోనసీమ అంబేద్కర్ జిల్లాలోని కాకినాడ నగరంలో గల జెఎన్టియు కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. ఈ నేపథ్యంలో కాకినాడలో విద్యనభ్యసిస్తున్న ప్రియాంక వద్దకు అనుదీప్ ఈ నెల 5వ తేదీన వెళ్ళాడు. అక్కడ నుండి ప్రియాంకను తీసుకుని పాండిచ్చేరి రాష్ట్రంలో వున్న వేళంగిణి మాత దేవాలయానికి వెళ్ళి 9వ తేదీన ఈస్టర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని అనుదీప్ యేసుక్రీస్తు మాల తీసివేశాడు. అనంతరం 10వ తేదీ తిరిగి తన స్వగ్రామమైన దుగ్గిరాల చేరుకుని ప్రియాంకతో శారీరకంగా కల కావాలని లైంగికంగా వేధించాడు. దీంతో ప్రియాంక అందుకు అంగీకరించకపోవడంతో 11వ తేదీన ప్రియాంకపై మరిగించిన వేడినూనె కాళ్ళు చేతులపై పోసి తీవ్రంగా గాయపరిచి అప్పటి నుండి పలుమార్లు ప్రియాంకను శారీరకంగా అనుభవించాడు. ఆ విధంగా 12 రోజుల పాటు ప్రియాంకను నిందితుడు అనుదీప్ ఇంట్లో బంధించి శారీరకంగా, లైంగికంగా తీవ్ర వేధింపులకు గురిచేయడంతో ఈ నెల 22వ తేదీ రాత్రి ప్రియాంక అక్కడ నుండి తప్పించుకుని వచ్చి తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో వెంటనే వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రియాంకను చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి ఆదేశాలపై త్రీ టౌన్ సిఐ వరప్రసాద్ కేసు నమోదు చేయగా నిందితుడిని ఏలూరు కొత్తబస్టాండ్ సమీపంలో సోమవారం అరెస్ట్ చేసినట్లు చె చెప్పారు. ఈ కేసులో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత సమయంలో ఛార్జిషీటు దాఖలు చేయడంతో పాటు నిందితుడికి కఠినంగా శిక్ష పడి బాధితురాలికి న్యాయం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని డిఎస్పీ సత్యనారాయణ వెల్లడించారు. మహిళలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడినా, వేధింపులకు గురిచేసినా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## గ్రామాల సుస్థిర అభివృద్ధే అంతిమ లక్ష్యం

### -సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో 12 పంచాయతీలకు జిల్లాస్థాయి అవార్డులు

**ప్రభాతవార్త-ఏలూరు :** గ్రామాల్లో సుపరిపాలన అందిస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో గ్రామ సర్పంచ్ లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మమేకం కావాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం -2023 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిపివో జివికె మల్లిఖార్జునరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో సుస్థిర అభివృద్ధికి కృషిచేసిన 12 మంది గ్రామ సర్పంచ్ లను సత్కరించారు. అదే విధంగా భీమడోలు మండలం సూరప్పగూడెం పంచాయతీ రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ పంచాయతీగా ఎంపిక అయింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో సుస్థిర అభివృద్ధికి సర్పంచ్ ల సేవలే ప్రామాణికమన్నారు. భారతదేశంలో గ్రామ, మండల, జెడ్పి స్థాయిలో మూడంచెల పరిపాలనను 1992 లో 73వ రాజ్యాంగ సవరణద్వారా తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో అమలు కావాలన్నదే



దీనిలక్ష్యమన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కూడా తీసుకురావడం జరిగిందని అయితే ఇది పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో మహిళలు ముఖ్యపాత్ర వహించాలన్నారు. గ్రామాల సుస్థిర అభివృద్ధి సాధనలో భాగంగా భారతదేశంలో ఎక్కడాలేని విధంగా గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం అభినందనీయమన్నారు. సచివాలయ సిబ్బంది సమర్ధవంతంగా పనిచేసి నవరత్నాలు అందరికి అందేలా, వాటి గురించి క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రత, శానిటేషన్, త్రాగునీటి సరఫరా విషయంలో ఇతర జిల్లాల కన్నా మన జిల్లాలో బాగానే జరుగుతుందన్నారు. జిల్లాలో 20 గ్రామాలను ఎంపిక చేసి సంపూర్ణపారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని ఇది జిల్లాస్థాయిలో కూడా అమలు కానుందన్నారు.

9వ పేజీలో

## 120 మంది కష్టాలను విన్నారు

### క్షుణ్ణంగా చదవండి... కష్టం తీర్చండి- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

నరసాపురం. ప్రభాతవార్త : అర్జీల పరిష్కారంలో నాణ్యమైన విధంగా దరఖాస్తు దారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్పందనలో 120 మంది కష్టాలను అధికారులు విన్నారు. సోమవారం నరసాపురం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టరు వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఆర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు.స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్





కాకుండా స్పష్టతతో పరిష్కరించా లని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు.స్పందన పరిష్కారం చేసేటప్పుడు ఫిర్యాదు దారునితో మాట్లాడి అతను సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు అన్నారు.స్పందన కార్యక్రమం త్వరలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద జరుగుతుందని అప్పుడు ప్రతి దరఖాస్తు సంబంధించి సీఎంవో కార్యాలయం నుండి వాయిస్ మెసేజ్ ఫిర్యాదు దారునికి వస్తుందని దానితో మనపై ఇంకా జవాబుదారి తనం మరింత పెరుగుతుందని ఆమె అన్నారు.ఎక్కడైతే గ్రీవెన్స్ దరఖాస్తులు నాణ్యమైనదిగా పరిష్కరిస్తున్నారో అక్కడ దరఖా స్తులు తగ్గుతున్నాయని, అసంపూర్తి ఎండార్స్మెంట్లు , సక్రమంగా పరిష్కరించని చోట్ల నుండి ఎక్కువ దరఖాస్తులు రెండు మూడు సార్లు వస్తున్నారని కలెక్టరు అన్నారు. దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలలో భూసమస్యలు,రేషన్ కార్డులు ,పింఛన్లు, హౌసింగ్, భూమి తగాదాలు,మత్స్య శాఖ , వైద్య ఆరోగ్యశాఖ , మహిళా శిశు సంక్షేమం తదితర సమస్యల పై 120 వినతులు అందాయి. స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సబ్ కలెక్టరు కలెక్టరు ఎం.సూర్యతేజ ,డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ డి . అఖిల , జిఎస్ డబ్ల్యూఓ కె.సి. హెచ్ అప్పారావు , డి యస్ పి కె.రవి మనోహర ఆచారి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు


## భీమవరంలో పర్యటించిన మంత్రి ధర్మాన..



భీమవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త :రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు సోమవారం భీమవరం లో పర్యటించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు నివాసానికి చేరుకుని సర్రాజు చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుమారుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వాసును, కుటుంబ సభ్యులను పరామర్శించారు. భీమవరం వచ్చిన మంత్రి ధర్మానకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. వీరి వెంట ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, ఉండి నియోజకవర్గ ఇన్చార్జి పివిఎల్ నరసింహారాజు, గోకరాజు రామం, పార్టీ కార్యదర్శి ఏ ఎస్ రాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య లు ఉన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహం ధ్వంసంపై అరెస్టు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గొల్లగూడెం వద్ద చవల నాగేశ్వరరావు అనే వ్యక్తి చవల శ్రీనుకు చెందిన భూమిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న చిన్న ఆంజనేయస్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఫిర్యాదుపై నిందితుడిని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ బాలసురేష్బాబు విలేఖర్లకు తెలిపారు. గత ఏడాది విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో ఏర్పాటు చేసిన విగ్రహ శిలాఫలకంపై స్థల దాతల పేర్లు పెట్టారని, తన తల్లిదండ్రుల పేర్లు కూడా పెట్టాలని గొడవ చేసి, చిన్న ఆంజనేయస్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. విలేఖర్ల సమావేశంలో ఎస్సై



సాగర్బాబు ఉన్నారు. కాగా, ఈ ఆలయం వద్ద ఎస్సై సాగర్బాబు నూతన ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చారని సీఐ సురేష్బాబు తెలిపారు.

## పేదల వైద్యానికి కొవ్వలి సాయం



నరసాపురం ప్రభాతవార్త : కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలోనూ సాయం చేయడానికి తన చేతికి ఎప్పుడు లేదు అనే మాట రానీయకుండా యితోతికంగా సాయపడే రామ్మోహన్ రావు నాయుడు పలువురికి వైద్యశాయంగా ఆర్ధిక సహకారం అందించారు. మెరుగైన వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేద రోగులకు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు తనవంతు సేవలను అందిస్తున్నారు. అందులో భాగంగా గుండె సమస్యతో బాధపడుతున్న అబ్దుల్ పర్వీన్ (నరసాపురం 15 వార్డు), వక్షవాతంతో బాధపడుతున్న చేగొండి నాగ శ్రీనివాస్(నరసాపురం 23 వార్డు), రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలో ఉన్న కత్తుల నాగేశ్వరరావు ( కేపి పాలెం) ల వైద్యం నిమిత్తం వారికి అవసరమయ్యే నెలకు సరిపడా మందులను కొవ్వలి ఫౌండేషన్ ద్వారా రామ్మోహన్ నాయుడు నరసాపురం పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజానికి చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రతి నెల వైద్యం నిమిత్తం అబ్దుల్ రఫీ, శ్రీనివాస్, నాగేశ్వరరావులకు అవసరమయ్యే మందులను కొవ్వలి ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో సంకు భాస్కరనాయుడు, సందక సురేష్, ఏవీఆర్, ముస్కుడి రవి, మల్లాడి మూర్తి, గ్రంధి లక్ష్మి నాయుడు, నిమ్మకాయల బాబ్జీ, పంజా దినేష్ తదితరులు ఉన్నారు.

## మద్దతుగా 79 లక్షల మిస్డ్ కాల్స్

### సంక్షేమానికి ప్రజల సంపూర్ణం సంతృప్తి




నరసాపురం: ప్రభాతవార్త : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ నియోజవర్గంలో 28 వేల మిస్డ్ కాల్స్ ప్రజల నుంచి వచ్చా వచ్చాయని రాష్ట్రంలో 79 లక్షలు మిస్డ్ కాల్స్ ఇన్త వరకు అందాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు ఈ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి వస్తున్న ఆదరణ అభిమానాలకు సంతోషం వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు స్థానిక శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా "మా నమ్మకం నువ్వే

9వ పేజీలో

## మూడు దశాబ్దాలుగా ఆయన పాడిందే పాట

పోలవరం ప్రభాత వార్త 24 : గత మూడు దశాబ్దాలుగా ఆయనే.. ప్రతి ఏటా ఆయన ఇచ్చిందే.. ఆయన పాడిందే పాట.. అధికారులు సైతం వంత పాడాల్సిందే. పోలవరం నుంచి పట్టిసీమ, పురుషోత్తమ పట్నం రేవులకు సంబంధించి వేలం పాటలు ఆయన సొంతం. ఏటా సుమారు రూ.30 నుంచి రూ.35 లక్షల మేర ఆదాయం వచ్చే రేవులకి కేవలం రూ. 5 లక్షల నుంచి రూ. 9 లక్షల లోపే దక్కించు కుంటున్నరని విమర్శలు వినపడుతున్నాయి. ఆయన మీద అంత ప్రేమ సదరు ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదు అని పోలవరం పంచాయతీ ప్రజలు అంటున్నారు. ఆయన ఏర్పాటు చేసిన బొట్లలోనే అధికారులు పట్టిసీమ రేవు నుండి పుణ్య క్షేత్రం రేవు కి కార్తీక మాసంలో తిప్పుతారు. . అది ఒక ఎత్తయితే.. ఆయన చెప్పిన రేటు ఇచ్చి లాంచీ ప్రయాణం చెయ్యాలి.టికెట్లు ఉండవు,బోర్డులు కూడా పెట్టారు, దీనిని



అధికారులు కూడా పట్టించుకోరు. సాధారణంగా బహిరంగ వేలం అంటే ఎక్కువమంది ఆ వేలంలో పాల్గొంటారు. కానీ పోలవరంలో మాత్రం ఆయన ఒక్కడే బిడ్ వేస్తాడు. ఆయన చెప్పిన రేటుకే పాట అప్పగించాలి. అదంతే అది రూల్.. లేకపోతే దబిడి దిబిడే. ఇలాగే గత ముప్పై ఏళ్లుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో నే తాజాగా ఈ ఏడాది కూడా పోలవరం నుంచి పురుషోత్తమ పట్నం రేవుకు అధికారికంగా వేలం ఏర్పాటు చేశారు. ఈసారి మాత్రం ఆయనకు పోటీగా నలుగురు రంగంలోకి దిగారు. వారిని జో కొట్టాలని యత్నాలు చేశాడు. అవేమీ ఫలించ లేదు సరి కదా.. ఈ సారి వేలం పంచాయితీ సరాసరి జిల్లా ఉన్నతాధికారుల వద్దకు చేరింది. , . ఇక చేసేదేం లేక.. మళ్ళీ వేలం నిర్వహించడానికి తంతు సిద్ధం అయింది. ఇవ్వాళ ఈ వేలం జరగనుంది.ఎవరికి వస్తుందో మరి చూడాలి

## దస్తావేజు పోయినది

తూర్పుగోదావరి జిల్లా తిళ్ల పూడి మండలం తిరుగుడు మెట్ట గ్రామానికి చెందిన పాలకుర్తి వీర కృష్ణారావు భార్య పాలకుర్తి విజయలక్ష్మి రామరాజ్యం అను నాకు సర్వే నెంబర్164/1 లో రెండు ఎకరాల 24 సెంట్లు భూమి కలదు . సదరాస్తికి సంబంధించిన క్రయ దస్తావేజు నెంబర్1552/2006 దస్తావేజును నేను జిరాక్స్ తీసుకొనుటకు గాను తీసుకొని వెళు తుండగా ఎక్కడో పడిపోయినది .సదరు దస్తావేజు దొరికిన వారు సెల్ నెంబర్ 9491113324 అను నెంబర్కు ఫోన్ చేసి తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
పాలకుర్తి విజయలక్ష్మి రామరాజ్యం

## మంచిలి సొసైటీ అధ్యక్షునిగా వెలగల



.అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి మండలం మంచిలి సహకారసంఘం అధ్యక్షునిగా వెలగల సత్తిపండు రెడ్డి పదవి ప్రమాణం చేసారు .సొసైటీ వద్ద జరిగిన అభినందన సభలో ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్ పాల్గొన్నారు గ్రామ పార్టీ సమిష్టి నిర్ణయంతో సత్తిపండు రెడ్డిని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఎంపిక చేసినట్లు తెలిపారు .సర్పంచ్ చింతా రామయ్య , రాగిరెడ్డి రాజేంద్రప్రసాద్ , జెడ్పిటిసి అడ్డాల జానకి , పసుపులేటి వెంకట సత్యనారా. రాగిరెడ్డి రాజేంద్ర ప్రసాద్ ఎంపిపి మక్కా సూర్యారావు వైస్ ఎంపిపి దారం శిరీష కంచుమర్రు వైసీపీ అధ్యక్షుడు వెంకట పతిరాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులను పెంచుకోవాలి

### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త : గ్రామపంచాయతీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు కోసమే ఎదురు చూడకుండా స్థానికంగా కూడా ఆదాయ వనరులను పెంచుకునే విధంగా సర్పంచులు, వార్డ్ మెంబర్లు పనిచేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీపీ తిరుమాని గంగాభవాని అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం రోజున ఉత్తమ పంచాయతీలకు అవార్డులను అందించడం అభినందనీయంమని అన్నారు. ప్రభుత్వం సూచించిన తొమ్మిది అంశాలలో జిల్లా ఉత్తమ పంచాయతీ అవార్డుతో పాటు, మండల స్థాయిలో 8 అవార్డులు అందుకున్న దిరుసుమర్రు గ్రామ పంచాయతీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, త్రాగునీరు అంశాలతో



పాటుగా మరో ఏడు అంశాలను పంచాయతీ పాలకవర్గాలు ప్రభుత్వం సూచించినట్లుగా అమలు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానని, మిగిలిన పంచాయతీలు కూడా అవార్డులు దక్కించుకునే విధంగా పనిచేయాలని అన్నారు. గ్రామ సర్పంచ్ గా, వార్డ్ మెంబర్లుగా, ఎంపీటీసీలుగా ఎన్నికైన వారు గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకోవాలని, అదే మాదిరిగా చెత్తను పంట కాలువల్లోకి వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు ఎంతో బాధ్యతగా ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సూచించిన విధంగా అభివృద్ధి పనులు చేసి గ్రామాభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం అవార్డులు పొందిన గ్రామ పంచాయతీల సర్పంచ్లను, ఎంపీటీసీలను, అధికారులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, మండల జెసిఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ఎస్ రాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్ర ప్రభు, సర్పంచులు కోళ్ల బాలకృష్ణ,చిల్లే వెంకటేష్, రాట్నాల స్వామి, అల్లూరి శ్రీహరి రాజు, నాగిడి నారాయణస్వామి, ఆరేటి వెంకట సత్య వీరస్వామి నాయుడు, పలువురు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## పరిసరాల పరి శుభ్రత తో మలేరియా నిర్మూలన



లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 25: పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా నిర్మూలన చేయవచ్చని గోకవరం పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ ఎండి ఆబీద పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పి.హెచ్.సి నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి హుస్సేన్ మాట్లాడుతూ ఆడ అనాఫలిస్ దోమ రాత్రి సమయాల్లో కుట్టడం వల్ల మలేరియా వస్తుందని అన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో ఉండే నీటి వనరులు శుభ్రపరచుకోవడం, పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా మలేరియాను అంతం చేయవచ్చు అన్నారు. ర్యాలీలో ఆరోగ్య పర్యవేక్షకులు ఉమామహేశ్వరరావు, రాణి, శేఖర్, మరియమ్మ ,విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన ఏలూరు ఎస్పీ మేరీ ప్రశాంతి



జీలుగుమిల్లి, ఏప్రిల్-25, ప్రభాతవార్త: ఏజెన్సీలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ ను ఆమె మొదటిసారిగా విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్ ను నిర్మాణ వేగవంతం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోలీస్ క్వార్టర్స్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఆలసత్యం వహించరాదని అన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం పోలవరం డిఎస్పి లతా కుమారి జిలుగుమిల్లి సిఐ బి వెంకటేశ్వరరావు ఎస్సై వి చంద్రశేఖర్ సిబ్బంది ఉన్నారు.

## చింతలపూడి పట్టణానికి నీరు అందించే తీరుతాం



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త ఏప్రిల్ 25 : ప్రతి ఒక్కరికి మంచినిరు అందించి,వసతి సౌకర్యాలు కల్పిస్తాం,,సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్చింతలపూడి పట్టణంలో పలు ప్రాంతాలను ఆయన పరిశిలించారు.ఎస్టి హస్టల్ వెనుక నివాసులతో ఆయన మాట్లడి వారి సమస్యనుపరిష్కరిస్తామనిహామిఇచ్చారు.అనంతరం బోయగూడెం వద్ద అక్రమ లే-అంట్ స్థలాని పరిశిలించారు.అనంతరం అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమలపై చర్చించారు. ఈయన వెంట కమిషనర్ రాంబాబు విఆర్వోలు శ్రీను బాబు

## గిరిజన గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



జీలుగుమిల్లి, ఏప్రిల్-25, ప్రభాతవార్త: మండలంలోని బర్రింకలపాడు గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను ఐదవ తరగతి లో ప్రవేశం పొందుటకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకులం ప్రిన్సిపాల్ డా. బి.పెద్దిరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆరవ తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు ఉన్న సీట్లలో ఆరవ తరగతిలో మాత్రం 18 సీట్లు ఖాళీగా ఉన్నట్లు డా. బి పెద్దిరాజు తెలిపారు. ఈ సీట్లు పొందుటకు ప్రిన్సిపాల్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు: 94909 57251 ప్రిన్సిపాల్ నెంబర్ ను. సంప్రదించాలని కోరారు.

## గోపాలపురం ప్రత్యేకాధికారిగా సత్యగోవింద్



గోపాలపురం ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) : గోపాలపురం మండల ప్రత్యేకాధికారిగా ఎస్టిజీ సత్య గోవింద్ నియమితులైయ్యారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ అయినా సత్యగోవింగ్.. గోపాలపురం మండల స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చిట్యాలలోని ఆర్బికేకు వెళ్లి అక్కడ సిబ్బంది పనితీరు, ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అందరికి అందుబాటులో ఉంటూ తన సేవలను అందిస్తానని ప్రత్యేకాధికారి సత్యగోవింద్ తెలిపారు.

## అక్రమంగా పిడిఎఫ్ తరలిస్తున్న రెండు బొలెరో వాహనాలను సీజ్ చేసిన పోలవరం ఎస్సై పవన్ కుమార్...



పోలవరం ప్రభాతవార్త 25 : అక్రమంగా పిడిఎఫ్ బియ్యం తరలిస్తుండగా రెండు వాహనాలను స్విజ్ చేసినట్లు పోలవరం ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం ఖమ్మం జిల్లా నుండి జీలుగు మిల్లి రహదారి గుండా పోలవరం మీదగా తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోనికి ఈ బియ్యం తరలిస్తున్నట్లు తెలిపారు. వీటి విలువ 1,14000 రూపాయలుగా రెవెన్యూ అధికారులు నిర్ధారణ చేసినట్లు తెలిపారు.

## రజక సమస్యలపై కట్లయ్య పర్యటన

గోపాలపురం ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) : గోపాలపురం నియోజకవర్గంలోని రజకుల సమస్యలపై ఉమ్మడి ప.గో జిల్లా రజక జనసంఘ అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య, రజక నేతలు పర్యటించి అధికారులను కలిసారు. గోపాలపురం మండల విస్తరణాధికారి కే.సురేష్ ను కలిసి సమస్యలను గూర్చి వివరించారు. అనంతరం దేవరపల్లి, హుకుంపేట, చేరుకుమిల్లి, లక్ష్మిపురం, కురుకూరు తదితర గ్రామాల రజకులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హుకుంపేటలో ఒక ఎకరం వీర్రాజు చెరువును 1973లో రజకులకు కేటాయించారని, 1979లో అప్పటి జిల్లా కలెక్టర్ దినిపై ఆదేశాలు ఇచ్చారని, తరతరాలుగా రజక వృత్తి చేసుకుంటున్న చెరువును రజకులుకే



ఉండేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలని కట్లయ్య కోరారు. ఆయనతో పాటు దుర్గారావు, శ్రీనివాసు, సుబ్బయ్య, వెంకట్రావు, బి.నాగేశ్వరరావు, ఎల్.నాగేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న, చంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రశాంతి



గణపవరం ఏప్రిల్ 25 ప్రభాతవార్త : నిరుపేదల ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని,ఇళ్ళ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధికారులను అదేశించారు.మంగళవారం గణపవరం,పిప్పర గ్రామాల్లో జగనన్న లే అవుట్లను అకస్మికంగా తనిఖీలు చేసి జిల్లా కలెక్టరు అధికారులకు దిశానిర్దేశం చేసారు.గణపవరం జగనన్న కాలనీలో 9ఇండ్ల నిర్మాణం పూర్తి అయిందని,100 ఇల్లు ఇంకా మొదలు పెట్టలేదని,రహదారికి రూజ30లక్షల మంజూరు అయ్యామని,పిప్పరలో 33 ఇల్లు నిర్మాణం పూర్తి అయిందని,మిగిలిన ఇల్లు నిర్మాణదశలో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖా పిడి జిల్లా కలెక్టర్కు వివరించారు.జిల్లా కలెక్టర్ ప్రశాంతి వెంటనే రహదారులు నిర్మాణం చేయాలని ఇంకా నిర్మాణలను మొదలు పెట్టని 100 ఇండ్లను ఆప్షన్ త్రీలో కాంట్రాక్టరు కట్టించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.పూర్తి అయిన ఇండ్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.ఇండ్ల నిర్మాణలలో రోజూవారి నివేదిక ఇవ్వాలని అధికారులను అదేశించారు.జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మనకు అనుకూల మైన వాతవరణం ఉ ఒదని ఇళ్ల నిర్మాణలను మరింత వేంగవంతం చేసి మంచి ప్రగతిని చూపలని అన్నారు.లే అవుట్లో రహదారి,డ్రైనేజీ,విద్యుత్ నీటి వసతులు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ఇంచార్జి పిడిబి పిచ్చయ్య.గణపవరం తహశీల్దార్ పి.లక్ష్మి,ఎంపిడిఓ.జోతిర్మయి,గణపవరం సర్పంచ్ మూర అలంకారంభాస్కర్రావు,సరిపల్లి సర్పంచ్ చనుమూరి లక్ష్మిశివ,పంచాయితీ కార్యదర్శి డి శివరామప్రసాదు మరియు జిల్లా గృహనిర్మాణ శాఖ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కోట సర్పంచ్ కు అభినందనలు



కామవరపుకోట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త. : పంచాయతీరాజ్ ప్రకటించిన తొమ్మిది స్కీములలో మూడు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేసిన కామవరపుకోట సర్పంచ్ కర్రి పోతు అనూషను మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. మేడవరపు విజయలక్ష్మి సర్పంచ్ అనూషను సత్కరించి, పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేయాలి అన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సర్పంచ్ అనూష మాట్లాడుతూ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గాను తమ వంతు కృషి చేస్తానన్నారు.

## మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



కామవరపుకోట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: వేసవిని దృష్టిలో పెట్టుకుని తాడిచర్ల పంచాయతీ పరిధిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పసుమర్తి పార్థసారథి అన్నారు. దీనిలో భాగంగా తాడిచర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్థసారథి మాట్లాడుతూ తాడిచర్లను ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యం అన్నారు. పంచాయతీరాజ్ ప్రకటించిన తొమ్మిదింటిలో నాలుగు విభాగాల్లో తాడిచర్ల పంచాయితీ మొదటి స్థానంలో నిలవడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఉత్తమ పంచాయతీ పురస్కారాలు



పెనుమంట్ర, ఏప్రిల్-26, ప్రభాతవార్త: మండలంలో పలు గ్రామాల సర్పంచులకు, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండల స్థాయి, ఉత్తమ పంచాయతీ పురస్కారాలు అందుకున్నారు. వీరంతా తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నెలమూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి కుచ్చర్లపాటి మంగతాయారు వెంకటపతి రాజు,ఓదూరు సర్పంచ్ బుర్ర రవికుమార్ ఉన్నారు. వీరికి శ్రీరంగనాథరాజు అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోయ రామ్మోహన్ రావు, బుర్ర రవి కుమార్, కావడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి




గణపవరం ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా మంగళవారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డా.సంతోష్నాయుడు.పి.కిర్మణయిలు ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవరం నిర్వహించారు.అనంతరం ర్యాలి నిర్వహించారు.వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉ ఒచుకోవాలని అన్నారు.దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్బాబు,ఆశా కార్యకర్తలు.వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

**చిలకంపాడు గ్రామంలో......**

చిలకంపాడు గ్రామంలో మలెరియా దినోత్సవం నిరరష్టహించారు ఆరోగ్య సహాయకుడు నామల రాజు మరియు వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## జగనన్న కాలనీ సందర్శన



కామవరపుకోట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త. : కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో జగనన్న కాలనీను జడ్పిటిసి కడిమి రమేష్ సందర్శించారు. గ్రామంలో మంజూరైన 115 గృహాలకు గాను పూర్తయిన 80 గృహాలను సందర్శించిసంతోషాన్ని వ్యక్తపరిచారు. మిగిలిన గృహాలను కూడా లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కడిమి రమేష్ మాట్లాడుతూ పక్కా గృహాన్ని నిర్మించాలన్నదే జగనన్న లక్ష్యం అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉప్పలపాటి సాయిబాబా, ఉప సర్పంచ్ శ్రీను, మనోహరం, వేములు సాయి, నందిగం శ్రీను, రుద్రపాక మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్ఆర్ఎంటీ రోడ్డులో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎస్సై ఎం.సాగర్బాబు ప్రారంభించారు. స్వర్ణకార సంఘం అధ్యక్షుడు లకణవరపు భోగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జుత్తాడ గణేష్, కోశాధికారి కొండపత్తి గణేష్, వాడపల్లి శ్రీను, చలపాక కృష్ణ, పెసరకంటి త్రిమూర్తులు, కౌన్సిలర్ వలవల తాతాజీ, మాజీ ఎమ్పీటీసీ చిట్రోజు తాతాజీ, అనన్య సినిమా డైరెక్టర్ బి.ప్రసాద్రాజు తదితరులు పాల్గొన్నారు.

## త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో ఇందూ ధర్మ ప్రచారం



ఏప్రిల్ 25, ప్రభాతవార్త: మండలంలో మావుదూరు పంచాయితీ కి బి.వి.పాలెం గ్రామం లో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కి చెందిన భీమవరం,-01 కమిటీ వారి ఆధ్వర్యం లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం సాంద్ర సింధు వేదం వివరణ తెలుపడం జరిగింది. సాంద్ర సింధు వేదం సారాంశ ప్రదాత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులలి వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది.అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- భీమవరం-01 కమిటీ అధ్యక్షుడు, సభ్యులు ఉదయ్ కుమార్, నాగేశ్వరరావు, వాసుదేవా, ప్రసాదు, సత్యనారాయణ, గోపి, రాము, మూర్తి, శ్రీకర్, సుందర్ రావు, హనుమంతరావు, యశోద, లక్ష్మి, తారకేశ్వరి, భానుమతి, శ్రీ రేఖ, వెంకటలక్ష్మి తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

## ఓడూరుకు అవార్డు



పెనుమంట్ర, ఏప్రిల్-26, ప్రభాతవార్త: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో 5వ థీమ్ అయిన పరిశుభ్రం మరియు పచ్చదనం కలిగిన గ్రామము అను అవార్డుకు 2వ మండలం లోని ఓదూరు గ్రామము ఎంపిక అయినది. జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ చేతులు మీదుగా సర్పంచ్ బుర్రా రవి కుమార్, పంచాయతీ కార్యదర్శి కె. సత్యనారాయణ అందుకున్నారు.

# చలివేంద్రం ప్రారంభం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు సందర్భంగా పట్టణంలో మూడు ప్రాంతాల్లో చలివేంద్రాలను టీడీపీ సీనియర్ నాయకుడు మండవల్లి లక్ష్మణరావు ఆర్థిక సహకారంతో ప్రారంభించారు. అశ్వారావుపేట, శ్రీనివాసపురం రోడ్డు, కొవ్వూరు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను సీనియర్ టీడీపీ నాయకులు లక్ష్మణరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం చలివేంద్రంలో మజ్జిగ




పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెనుమర్తి రామ్కుమార్, కౌన్సిలర్లు నంబూరి రామచంద్రాజు, కరుటూరి రమాదేవి, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, పగడం సౌభాగ్యవతి, ఆకుమర్తి రామారావు, చెరుకూరి శ్రీధర్, చిట్రోజు తాతాజీ, కంపా రాజేంద్ర, గెడా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది ఆలయం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి మధ్యాహ్నం 1 గంట వరకు వివిధ సేవల రూపేణా లక్షా 28వేల 181 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. కాగా, కొవ్వూరు సబ్ జడ్జి కె.వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్త మల్నీడి బాబి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు



పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్పర్సన్ కీనరి సరితా విజయభాస్కర్రెడ్డి, కార్యనిర్వహణాధికారి కొండలరావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మలేరియా దినోత్సవం




**జీలుగుమిల్లి, ఏప్రిల్-05, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా స్థానిక తహసిల్దార్ ఎలీషాగా జి ఎలీషా, మండల అభివృద్ధి అధికారిణి మంగతాయారు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సుష్మ వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించండి, దోమతెరలు వాడండి అంటూ నినాదాలు చేసి వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ నాగమణి, హెచ్ వీలు పి నాగరత్నం, పి నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.**


## అక్కంపేటలో గడప గడపకు మన ప్రభుత్వం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా ? లేదా ? అని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అక్కంపేటలో మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, సర్పంచ్ పారేపల్లి నాగేంద్రబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైస్ ఎంపీపీ నరెడ్ల వెంకటసుబ్బారావు, పసుపులేటి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## పారిజాతగిరిలో తిరు నక్షత్ర వేడుకలు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో వైభవంగా రామానుజాచార్యులు తిరు నక్షత్ర వేడుకలు ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులక అన్నప్రసాద వినియోగం చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. వికాస తరంగిణి అధ్యక్షురాలు కొల్లూరు శ్యామలాంబ, ఆలయ కమిటి సభ్యులు వాసవి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మలేరియా రహిత పట్టణాన్ని తీర్చిదిద్దాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మలేరియా రహిత పట్టణంగా జంగారెడ్డిగూడెంను తీర్చిదిద్దడానికి ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ కోరారు. జంగారెడ్డిగూడెంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని స్థానిక 8వ వార్డులో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ మాట్లాడుతూ మురుగు కాల్వలను డంపింగ్ యార్డులుగా వినియోగించుకోవద్దని సూచించారు. పురపాలక సంఘ పరిధిలో 96మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండగా, వారిలో 75మంది పారిశుద్ధ్యానికే కేటాయించామని తెలిపారు. వీరితో పాటు అదనంగా 30 మంది కార్మికులను ప్రత్యేకంగా నియమించి వారితో డ్రెయినేజీలోని మురుగు పూడిక తీతను తొలగించడానికి, మొక్కలను తీసివేయడానికి నియమించామన్నారు. ఈ



కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డీఎల్డీవో ఎం.రాజు, ఆర్డీవో కార్యాలయం ఏవో ఎం.సోమేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పీవీ.రమణ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను తొలగిస్తున్న పంచాయితీ సిబ్బంది..

పెనుగొండ ఏప్రిల్ 25 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లప్ప కాలువ లో పూర్తిస్థాయిలో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలను మంగళవారం సాయంత్రం పంచాయితీ మేస్త్రి భీమడోలు సాయి ఆధ్వర్యంలో తొలగిస్తున్న పంచాయితీ సిబ్బంది. జెసిబితో పూర్తిస్థాయిలో కాలువలు ప్రక్షాళన చేసినప్పటికీ ప్రజలు, చిరు వ్యాపారులు విచ్చలవిడిగా చెత్తను తీసుకొచ్చి కాలువలు వేయడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందని మేస్త్రి భీమడోలు సాయి అన్నారు. దీంతో పొలాలకు నీరు అందక పంట పొలాలకు నష్టం ఏర్పడుతుందని రైతులు అంటున్నారు.



## చంద్రబాబు నాయుడు పై దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...

పెనుగొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు బిరా నరాసింహమూర్తి చంద్రబాబు నాయుడు పై దాడికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఈవేళ ప్రతిపక్ష నాయకుడిగా, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిగా, ఆ వ్యక్తికి ఒక స్వేచ్ఛ ఉంది,ప్రతి ఒక్కరికి భవవ్యక్తికరణ స్వేచ్ఛ ఉంది. ప్రజలలో తిరగడానికి పోలీసులు అనుమతి ఇచ్చిన తరువాతే అయన బయలుదేరాడం జరుగుతుంది. నిన్న యర్రగుండ పాలెం లో పోలీసులు అనుమతితో చట్ట ప్రకారం సభ నిర్వహించడానికి వెళ్ళితే అక్కడ వైస్సార్సీపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేయడం, పోలీసులు కనీసం చంద్రబాబు నాయుడు కి రక్షణ కల్పించకుండా చేసిన పనులు మానవత్వానికి విలువ లేకుండా ఉన్నాయాని ఈ సందర్భంగా తెలిపారు, ఈ సమావేశంలో రాష్ట్ర SC సెల్ కార్యదర్శి కనపాల వెంకటేశ్వరరావు, ఆచంట నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు బిరా నరసింహామూర్తి, అచంట నియోజకవర్గ ఎస్ సి సెల్ అధికార ప్రతినిధి మదన్ తానేటి, అచంట మండల SC సెల్ అధ్యక్షులు ఆకుమర్తి మోహనరావు, పెనుగొండ మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు వెన్నపు వెంకటేశ్వరరావు, తెలుగు యూవత నాయకుడు సిర్రా బాలాజీ, మరియు తెలుగు యూవత నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## బుట్టాయగూడెం పీఎస్ను సందర్శించిన ఎస్పీ ప్రశాంతి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : బుట్టాయగూడెం పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలు, నాటుసారా విక్రయాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఆమె వెంట సీఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మట్టపర్రు చర్చికి 50 సిమెంట్ బస్తాలు అందజేత



పోడూరు, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : మట్టపర్రు శివారు ఆరుంధతిపేటకు చెందిన చర్చి నిర్మాణానికి ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు 50 సిమెంట్ బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు, చర్చిలు, మసీదులు ఆధ్యాత్మికతకు నిలయాలు అని పేర్కొన్నారు. మనస్సుకు ప్రశాంతతతోపాటు మన కోర్కెలు తీర్చే భగవంతుని సన్నిదానాలు అన్నారు. అందుకే భక్తులు చేసే పండుగల్లో పాల్గొనడంతోపాటు తన వంతు సాయం అందించడం ఆత్మసంతృప్తిని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. సూర్యనారాయణరాజు, కేతా హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వై వెంకట్రావు, ధర్మారావు పౌండేషన్ 'సభ్యులు, గ్రామస్థులు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు ఎడవల్లి సర్పంచ్ రమేష్



లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 24..... స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డ్ ను ఎడవల్లి సర్పంచ్ రమేష్ అందుకున్నారు.లింగపాలెం మండల స్థాయిలో 1. ఆరోగ్యం అంతమైన గ్రామం గా 2. నీటి సమృద్ధి గల గ్రామముగా 3. పరిశుభ్రమైన హరిత గ్రామంగా 4.చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీగా 5. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామంగా 6.సుపరిపాలన కలిగిన గ్రామముగా. మండల స్థాయిలో 9 అంశాలపై నిర్వహించిన పంచాయతీ అవార్డ్ లో 6 అంశాలలో దక్కించుకుని మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఎడవల్లి గ్రామపంచాయతీ. ఈ సందర్భంగా ఎడవల్లి సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ మండల స్థాయిలో అరు అవార్డులు అందుకున ఎడవల్లి గ్రామ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మండల స్థాయిలో గుర్తింపు రావడానికి సహకరించిన గ్రామ ప్రజలకు సచివాలయ సిబ్బంది కి మరియు గ్రామ సెక్రెటరీ కి ప్రత్యేక ధన్యవాదాలు అని సర్పంచ్ రమేష్ అన్నారు.లింగపాలెం మండల పరిషత్ లో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ హరినాథ్ రాజు, ఎంపీపీ మునుసూరి. వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ మట్టా. సురేష్, కొత్తపల్లి ఎంపీటీసీ శ్రీ లలిత చేతుల మీదుగా ఎడవల్లి గ్రామ సర్పంచ్ కట్టిబోయిన. రమేష్ కి అవార్డు అందజేయడం జరిగింది.


## రాష్ట్రం లో భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న వైస్సార్సీపీ ప్రభుత్వం

పోడూరు, ఏప్రిల్ 24, ప్రభాత వార్త : అంబేద్కర్ వంటి ఎందరో మహనీయుల కృషితో భారత రాజ్యాంగమైతే దానికి తూట్లు పొడిచిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గా చరిత్రలో నిలిచిపోతారని రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు. తూర్పుపాలెంలో సోమవారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి నర్సాపురం అధ్యక్షతన సమస్యల కమిటీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి ప్రజలను వాలంటీర్ వ్యవస్థతో భయం పెట్టి పాలిస్తున్నారన్నారు. సమయానికి అధికారులకు జీతాలు, పేదలకు పింఛన్లు ఇవ్వకుండా నవరత్నాలతో అప్పుల రాష్ట్రంగా మార్చారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ కార్పొరేషన్ల నిధులు మళ్లించి ప్రజలకు అన్యాయం చేశారన్నారు. విదేశీ విద్య, ఫీజురీయింబర్స్మెంట్ విధులలో మాయాజాలం చూపుతున్నారన్నారు. కులాలను, వాడుకొని రాజకీయాలు చేయడం, నవరత్నాల పేరిట ప్రజలను మోసం చేయడం, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. పేదల నుంచి ఇళ్ల స్థలాల పేరిట గోనె సంచులు, హమాలీ కూలీలు, రవాణా ఛార్జీలు, శేషుతానం మోసం పేరిట అడుగడుగునా ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రూ.కోట్లు పంచుకోవడం అబద్ధమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇదేమి ప్రభుత్వ పాత్ర పోషిస్తోందన్నారు. ఒక్క అవకాశం పేరిట ప్రజలను మోసం చేశారన్నారు. విద్యుత్ మద్యం సహా అన్ని ధరలు పెంచారని పెంచి ప్రజల జేబులకు చిల్లు పెట్టి ఖజానా నింపుకుంటున్నారని జగన్మోహన్ రెడ్డి కాదా అని విమర్శించారు. పేద గృహ నిర్మాణాలకు చంద్రబాబు ఉచిత ఇసుక ఇస్తే ఈ ప్రభుత్వం ఇసుక పేరిట దోపిడీ చేస్తుందన్నారు. నేడే నా సమ్మక్క అంటూనే తల్లి, చెల్లి, భావలను దూరం పెట్టి చిన్నాన్న హత్య చేసి తిడదాపు పై నెట్టారన్నారు. కోడికత్తి కేసును సానుభూతి ఓట్ల రాజకీయం చేసి గద్దెనెక్కి ఇప్పుడు ఉరితాడు బిగుస్తోంది జగన్మోహన్రెడ్డి అని దుయ్యబట్టారు. అరాచక, దోపిడీ పాలనకు స్వస్తి పలికి తెదేపాకు అండగా నిలవాలన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీ, బీసీ, ఓసీ సామాజిక భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటే వాటిని రద్దు చేసి ద్రోహం చేశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. గత ప్రభుత్వ టీసీ సామాజిక భవన స్థలాన్ని ఏర్పాటు చేస్తే ఆ భూమిని కబ్జా చేసింది ఈ స్థానిక శాసనసభ్యుడు కాదా అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలపై జరుగుతున్న దాడులకు అండగా ఉంటానని సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేసేందుకు ముందుంటానని దుర్గా పాలనకు ఇంటికి పంపి తెదేపాను ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బి. నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

## 18 ద్విచక్ర వాహనాలు ఒక కారు వేలం

ద్వారకా తిరుమల (ప్రభాతవార్త): స్థానిక పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం నిర్వహించారు.20 మోటార్ సైకిళ్లు ఒక కారు వేలం వేయగా పాట దారులు 18 మోటార్ సైకిల్ ఒక కారు 2 లక్షల 15 వేల 500 రూపాయలకి పాటదారులు సొంతం చేసుకున్నారు. వేలం మొత్తం మీద జీఎస్టీ అమౌంట్ 38వేల 790 వసూలు అయినట్లు ఎస్సై సుదీర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి



చాట్రాయి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి చెందిన సంఘటన చాట్రాయి మండలం, చిత్తపూరు లో జరిగింది. వివరాల ప్రకారం చాట్రాయి మండలం జనార్ధవరం గ్రామానికి చెందిన దార నైస్ (56) కూరగాయల అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 19న కూరగాయలు అమ్ముకుంటూ ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా మండలం లోని చిత్తపూరు సమీపంలో పాల వ్యాన్ ఢీ కొట్టింది. గాయాలు అయిన నైస్ ను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా ఈరోజు ఉదయం మృతి చెందినట్టు చాట్రాయి ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి చెప్పారు. అక్కడే పోస్టుమార్టం గావించి మృతదేహాన్ని జనార్ధవరం తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో పటిష్టమైనది



నరసాపురం: ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్టమైందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గ్రామ స్వరాజ్యం కావాలని పిలుపునిచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి, రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2010 ఏప్రిల్ 24 నుంచి దేశంలో జాతీయ పంచాయతీ దినోత్సవాన్ని కేంద్ర రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంలో జరుపుకుంటున్నమనిహాఆయన వివరించారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్ట మైందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆశయ సాధనకై గ్రామ స్వరాజ్యం నెలకొల్పుటకు పంచాయతీ రాజ్ వ్యవస్థ సమర్ధవంతంగా కృషి చేయాలని అన్నారు. గాంధీ మహాత్ముడు చెప్పినట్లు దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అని, గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానికులు పాల్గొనేలా, గ్రామీణ ప్రజల దైనందిన అవసరాలను సరైన పద్ధతిలో తీర్చడానికి, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేయడవే జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశాల పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లదే అన్నారు. 8 రకాల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని గ్రామాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా 8 విభాగాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ప్రతిభను కనబరిచిన సర్పంచులకు అవార్డులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, దొంగ మురళీకృష్ణ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి




కైకలూరు ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) : న్యాయవాదిపై దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని కైకలూరు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం ఎస్ ఎస్ రాజు డిమాండ్ చేశారు.బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది పై దాడికి నిరసనగా కైకలూరు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్ ఎస్ రాజు ఆధ్వర్యంలో కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు.విజయవాడకు చెందిన సీనియర్ న్యాయవాది బత్తిన హరి రామ్ ను స్తంభానికి కట్టి దాడి చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై పదేపదే దాడులు జరుగుతున్నాయని ఇటువంటి చర్యలు దురదృష్టకరమని వాపోయారు.న్యాయవాదులకు రక్షణగా కఠిన చట్టాలు అమలు చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.సెక్రెటరీ బి లక్ష్మణరావు మాట్లాడుతూ న్యాయవాది హరి రామ్ కు పలు బార అసోసియేషన్లు సంఘీభావం తెలిపాయని, రాష్ట్ర వ్యాప్తంగా పలు న్యాయవాద సంఘాలు మద్దతుగా విధులు బహిష్కరించాయని చెప్పారు.దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ చావలి శంకర్ శాస్త్రి ట్రెజరర్ జయమంగళ గంగ ఫణీంద్ర లక్ష్మి, మహిళా ప్రతినిధి ఎండి రజిమున్నీసా, పలువురు న్యాయవాదులు కే కోటయ్య, జితేంద్ర ,రవి ,సిహెచ్ జయప్రకాష్, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరతమాత ఫోటోలు పంపిణీ



మండవల్లి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ కళాశాలల నందు భారతమాత ఫోటో ఉండాలి అనే ఉద్దేశంతో తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరిని భారతమాత ఫోటోలు డొనేట్ చేయవలసిందిగా డిపిఆర్టియు మండవల్లి యూనిట్ వారు కోరడం జరిగింది. గారపాటి సీతారామాంజనేయ చౌదరి కేవలం మండవల్లి మండలంలోని పాఠశాలలకు మాత్రమే కాదు కైకలూరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల పరిధిలోగల మొత్తం 250 పాఠశాలలకు, కళాశాలలకు 12/18 సైజు లామినేషన్ విత్ ఫ్రేమ్ గల ఒక్కొక్క ఫోటో ఖరీదు సుమారు 1200 రూపాయలు విలువచేసే భారత మాత ఫోటోలు ఇస్తున్నారు . ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల విద్యాశాఖ అధికారుల అనుమతి తీసుకొనుట జరిగింది. కనుక ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయము చేయవలసినదిగా కోరారు. సోమ,మంగళ వారాలలో ఫోటోలు కైకలూరు నియోజకవర్గం లోని ప్రతి పాఠశాలకు అందించడం జరుగుతుంది. ఈ ఫోటోలని అడిగిన వెంటనే అడిగిన దానికంటే మరింత ఎక్కువగా క్వాలిటీగా ఈ ఫోటోలను ఇచ్చినటువంటి గారపాటి సీతారామాంజనేయ చౌదరికి ,మరియు మండల విద్యాశాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## చిచ్చర పిడుగు చిన్నారి శ్రీ ఖ్యాతిని తెలుగుదేశం పార్టీ శ్రేణులు



లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 24 :గపాలెం మండలం చిచ్చర పిడుగు చిన్నారి శ్రీఖ్యాతిని సన్మానించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులులింగపాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాడా సుబ్బారాయుడు గారి మనవరాలు శ్రీఖ్యాతి అతి చిన్న వయసులోనే చక్కటి విద్యాభ్యాసంతో కళాకార్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం చేజెక్కించుకొని జూమ్ కాంపిటీషన్లో గతంలో కొన్ని పర్యాయాలు పలు రంగాల్లో అవార్డులు పొందుతూ తనకు ఇచ్చిన తొమ్మిది నిమిషాల వ్యవదిలో సుమారు 20 పద్యాలు చెప్పి అన్నమయ్య కీర్తనలు, త్యాగరాజు కీర్తనలు, పాడి కళాకార్ బుక్ ఆఫ్ ద వరల్డ్ లో స్నానం సంపాదించుకున్నందుకు ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు, నియోజవర్గ రైతు అధ్యక్షులు మోరంపూడి మల్లికార్జున రావు,నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు %ఢ% నారా లోకేష్ యువజన ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లి శ్రీను,మండల ఐ టి డి పి అధ్యక్షులు తాతిన రాధాకృష్ణ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది మల్లిఖార్జునరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నతి స్థాయికి ఎదగాలని ఇటువంటి ప్రతి విద్యార్థికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుపుతూ శ్రీఖ్యాతి కుటుంభ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాషా, బీసీ నాయకులు పోలుబొయిన రామకృష్ణ, నాయకులు ఘంటా శ్రీనివాసరావు,అసిలేటి అజయ్ బాబు,మాడా దాసు,ఐగ్రేవా స్కూలు సిబ్బంది సునీల్, శేఖర్ మరియు శ్రీఖ్యాతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారులి

## పాతపాటి సర్రాజు మృతి తీరనిలోటు: రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు



కాళ్ల ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ స్వర్గీయ శ్రీ పాతపాటి సర్రాజు మరణం తీరంలోటని రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. సర్రాజు కుమారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజును, కుటుంబ సభ్యులను ఆయన నివాసంలో కలిసి సానుభూతి తెలిపారు. సర్రాజు చిత్రపటానికి పూలమాల వేసిన నివాళ్ళు లర్పించారు. కార్యక్రమంలో భీమవరం శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్ ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జ్ కవురు శ్రీనివాస్ , ఉండి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ , డీసీసీబీ చైర్మన్ శ్రీ. పి. వి. ఎల్. నరసింహరాజు , తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ బోర్డ్ మెంబర్ గోకరాజు రామరాజు , జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు కొలుకులూరి ధర్మరాజు , తదితర ప్రజా ప్రతినిదులు మరియు జిల్లా స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దతుగా 79 లక్షల మిస్డ్ కాల్స్

జగన్"కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ నుండి గృహ సారధులు , సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల మనోభావాలను, అభిప్రాయాలను, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కార్యాచరణ దిశగా అడుగులు వేస్తున్నాయి ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి కుటుంబాలను ఈ కార్యక్రమం ద్వారా నేరుగా కలవడం జరిగిందని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ 79 లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ ఇచ్చారని ఆయన వివరించారు. నరసాపురం నియోజకవర్గంలో 70వేల కుటుంబాలు ఉండగా గడిచిన 15 రోజుల్లో 50 వేల కుటుంబాలను సందర్శించడం జరిగిందని, ఇప్పటివరకు 28 వేల మిస్డ్ కాల్స్ నరసాపురం నియోజకవర్గం ప్రజలు వారి మద్దతుగా ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహనరెడ్డి ప్రభుత్వానికి ప్రజలు విశేష ఆదరణ కనబరుస్తున్నారు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. 175 నియోజకవర్గాల్లో నరసాపురం నియోజకవర్గం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను సంపూర్ణంగా, విజయవంతంగా పూర్తి చేసి ప్రధమ స్థానంలో నిలిచిందని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఇస్తున్న నిధులను సమకూర్చుకుని ఈ కార్యక్రమంలో గ్రామాల వారీగా ప్రజల నుంచి వచ్చిన ప్రత్యేక అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తున్నామని, ఇంతవరకు 35 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవన్నీ కార్యాచరణ దశలో ఉన్నాయని వివరించారు. భవిష్యత్తు రోజుల్లో కూడా ఇదే ఆదరణ ప్రజల తమపై కనబరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా డిబిటి పద్ధతిలో ప్రజల బ్యాంకు ఖాతాలోనే జమ చేయడం ప్రజల హర్షిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో శాసనసభ్యులతో పాటు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కామన నాగిని, ఎంపీపీ మైలబత్తుల స్వామి, జడ్పిటిసిలు బొక్క రాధాకృష్ణ, తిరుమణి బాపూజీ, బుసరపు జయ, దొంగ మురళీకృష్ణ, కడలి రాంబాబు, మండల సచివాలయ కన్వీనర్లు గోరు సత్యనారాయణ , తిరుమాని కృష్ణంరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పలు గ్రామాలకు అవార్డులు



వీరవాసరం ,ప్రభాతవార్త , ఏప్రిల్ 24: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 9 రకాల అంశాలపై ఆయా గ్రామ పంచాయతీల పనితీరును బట్టి అవార్డులను ప్రకటించారు. తోకలపూడి గ్రామానికి 7 విభాగాల్లోను, కొణితివాడ పంచాయతీకి 5 విభాగాల్లోను, నౌడూరు పంచాయతీకి 4 విభాగాల్లోను, రాయకుదురు పంచాయతీ 4 విభాగాల్లోను, మత్స్యపురి పంచాయితీకి 3 విభాగాల్లోను, అండలూరు, బొబ్బనపల్లి, పంజా వేమవరం, పెరికిపాలెం పంచాయతీలకు ఒక్కొక్క విభాగంలోనూ అవార్డులు సాధించాయి. అవార్డులు పొందిన గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులను ఘనంగా సత్కరించారు . కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, గూడూరు ఓంకారం, చికిలే మంగతాయారు, గెడ్డం భారతి, అడ్డాల రాము , వీరవల్లి శ్రీనివాసరావు, బీశెటి లక్ష్మి, నల్లమల్లి వేణుక, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సేవలు అందించాలి... ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త :భక్తులకు మెరుగైన సేవలందించి అమ్మవారి దర్శనాన్ని ప్రశాంత వాతావరణంలో కల్పించే విధంగా పని చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయ పాలకమండలి ఏడాది కాలం పూర్తి చేసుకోవడంతో సోమవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో పాలకమండలి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, ఇఓ యర్రం శెట్టి భద్రాజీ, పాలకమండలి సభ్యులు రామాయణం సత్యనారాయణ, ముత్యాల వెంకట రామారావు, చెల్లంకి నాగ శేషగిరి, మావూరి సుందర్రావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి, కోయ వెంకటలక్ష్మి, గోపిశెట్టి విజయలక్ష్మి, నీలాపు విజయ నాగలక్ష్మి, ఎక్స్ అఫిషియో సభ్యులు, ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన పంచాయతీలకు అవార్డులు అందజేసిన ఎంపీపీ బొండాడ మోహిని



ద్వారకాతిరుమల ప్రభాతవార్త: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అభివృద్ధి చెందిన పంచాయతీలకు, ఆరోగ్యపరంగా పరిశుభ్రంగా ఉన్న పంచాయతీలు అవార్డులు గెలుచుకోవడం జరిగింది.అలాగే అభివృద్ధిచెందిన పంచాయతీలకు అవార్డులను మండల పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్నబాబు,ఎంపీడీవో సుబ్బరాయన్,సూపర్నెంట్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచులకు సెక్రెటరీలకు సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, సెక్రెటరీలు, పాల్గొన్నారు.

## నిత్య అన్నదానానికి విరాళాలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయానికి ఏలూరుకు చెందిన వై సత్యనారాయణ కుటుంబ సమేతంగా సోమవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద నిత్య అన్నదాన పథకానికి గొర్ల గౌరీ మహాలక్ష్మి పేరున 1 లక్ష 116 రూపాయలు విరాళాన్ని సమర్పించారు.వారికి ఆలయ ఏ ఈ ఓ మెట్టపల్లి దుర్గారావు నిత్యదాన బాండును స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## ఏపీ ఆర్ ఎస్ గురుకుల ప్రవేశ దరఖాస్తుల స్వీకరణ 28 వరకు పొడిగింపు

ముసునూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త: ఏపీ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో 5 తరగతి, ఇంటర్మీడియట్లో ప్రవేశం పొందేందుకు ధరఖాస్తుల స్వీకరణ ఈనెల 28వ తేదీ వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ యార్లగడ్డ శ్రీదేవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో నిర్వహించబడుతున్న ముసునూరు, నిమ్మకూరు, పులిగడ్డ పాఠశాలల్లో 2023 -24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ఇంగ్లీష్ మీడియం చదువుకునేందుకు ఈనెల 24వ తేదీ వరకు చేసుకునేందుకు గడువు తేదీ ముగిసిపోవడంతో విద్యాసంస్థల రాష్ట్ర కార్యదర్శి ఆర్. నరసింహారావు ఈనెల 28వ తేదీ వరకు పొడిగించినట్లు ఆమె పేర్కొన్నారు. మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాలలో ప్రస్తుతం నాలుగో తరగతి , ఇంటర్మీడియట్ ప్రవేశం పొందే విద్యార్థులు దరఖాస్తు చేయవచ్చు అన్నారు. బాలికలకు ముసునూరు, నిమ్మకూరు కాగా బాలురకు పులిగడ్డ నిమ్మకూరు పాఠశాలలో సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో నాగిరెడ్డిగూడెం, అప్పలరాజు గూడెం పాఠశాలల్లో సీట్లు కేటాయించడం జరుగుతుంది అన్నారు. వివరాలు కొరకు 9866559629. సంప్రదించాలన్నారు

## సంక్షేమానికి రకరకాల వంకలు



పాలకొల్లు ప్రభాతవార్త ఇదేం కర్మ మన రాష్ట్ర కి కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు 3వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతుండగా శాసనసభ్యులు డా. నిమ్మల రామానాయుడు వారితో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మహిళలు కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్, 300 అడుగుల పైబడి ఇల్లు ఉందని రేషను తీసేసారని, మిగిలిన 10 శాతం పూర్తి చేసి టిడ్కో ఇళ్లు అప్పగించడం లేదని, అద్దె భారంతో సతమతమవుతున్నామని, బలవంతంగా బ్యాంకులకు తీసుకువెళ్లి మా ఇల్లు తాకట్టు పెట్టి, అద్దె భారంతో పాటు వాయిదాలు కట్టలేక వడ్డీలు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు బాధపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బేరం రాంబాబు, క్రొవ్విడి రామలింగేశ్వర రావు,రాజా దుర్గాప్రసాద్, మహమ్మద్ జానీ, పెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు. %ళి21:32, 4/24/2023రి ఝుతీష్ట్రు దీబతీశీ%: మంచిలి సొసైటీ అధ్యక్షునిగా వెలగల.అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి మండలం మంచిలి సహకారసంఘం అధ్యక్షునిగా వెలగల సత్తిపండు రెడ్డి పదవి ప్రమాణం చేసారు .సొసైటీ వద్ద జరిగిన అభినందన సభలో ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్ పాల్గొన్నారు గ్రామ పార్టీ సమిష్టి నిర్ణయంతో సత్తిపండు రెడ్డిని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఎంపిక చేసినట్లు తెలిపారు .సర్పంచ్ చింతా రామయ్య , రాగిరెడ్డి రాజేంద్రప్రసాద్ , జెడ్పిటిసి అడ్డాల జానకి , పసుపులేటి వెంకట సత్యనారా. రాగిరెడ్డి రాజేంద్ర ప్రసాద్ ఎంపిపి మక్కా సూర్యారావు వైస్ ఎంపిపి దారం శిరీష కంచుమర్రు వైసీపీ అధ్యక్షుడు వెంకట పతిరాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల సుస్థిర అభివృద్ధే అంతిమ లక్ష్యం

ఈ కార్యక్రమం ద్వారా అయా గ్రామాల్లో సాధించిన ప్రగతికి ఆగష్టు 15వ తేదీన వారిని సత్కరించడం జరుగుతుందన్నారు. ఇటీవల ఉపాధిహామీ, గ్రామ పరిశుభ్రత తదితర అంశాల్లో బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్ జాతీయ స్థాయిలో అవార్డు పొందడం అభినందనీయమన్నారు. కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అధికారులతో సమన్వయం చేసుకొని సమిష్టికృషితో గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలన్నారు. దేశాభివృద్ధికి పల్లెసీమలే పట్టుకొమ్మలు అని చెప్పిన మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం, ప్రభుత్వాధికారులు అడుగులు వేస్తున్నారన్నారు. దేశంలోనే వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామా స్వరాజ్యపాలనను నెలకొల్పడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. జిల్లా పంచాయితీ అధికారి జివికె మల్లిఖార్జునరావు మాట్లాడుతూ జాతీయ పంచాయతీ రాజ్ దినో త్సవం సందర్భంగా తొమ్మిది అంశాలను పరిశీలించి ఈ అవార్డులు ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఏలూరు జిల్లాకు సంబంధించి భీమడోలు మండలం సూరప్పగూడెం పంచాయితీకి రాష్ట్రస్థాయి అవార్డు లభించిందన్నారు. స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనలో ప్రగతి సాధించినందుకు ఇటు జిల్లా, అటు రాష్ట్ర స్థాయిల్లో సూరప్పగూడెం పంచా యతీకి అవార్డులు లభించింది. ఇక జిల్లాలో 12 పంచాయ తీలకు జిల్లా స్థాయి అవార్డులు లభించాయి. గ్రామ పంచాయతీల్లో పేదరికం లేని మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన పంచాయతీ, చైల్డ్ ఫ్రెండ్లీ, తగినంత నీరు క్లీన్ అండ్ గ్రీన్, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజికంగా సురక్షితం, పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్, ఉమెన్ ఫ్రెండ్లీ అనే అంశాలను ప్రామాణికంగా తీసుకుని ఆయా పంచాయతీలకు మార్కు లు వేసి ఉత్తమ పంచాయతీలుగా ప్రకటించడం జరిగిందన్నారు.

**-జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న పంచాయతీలివే :-**

ఆగిరిపల్లి మండలంలోని కనసానపల్లి పంచాయతీకి తగినంత నీరు కల్పనలో, భీమడోలు మండలం సూరప్పగూడెం పంచాయతీకి స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కల్పనలో, దెందులూరు మండలం చల్లచింతలపూడి పంచాయతీకి సామాజికంగా సురక్షితం అనే అంశంలో, ఏలూరు మండలం కలకుర్రు పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ అంశంలో, కామవరపుకోట మండలంలోని రామన్నపాలెం పంచాయతీకి, కలిదిండి మండలం పెదలంక పంచాయతీకి తగినంత నీరు కల్పనలో, మండవల్లి మండలం కనుకొల్లు పంచాయతీకి పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి అంశంలో, మండవల్లి మండలం మండవల్లి పంచాయతీకి ఆరోగ్యకరమైన పంచాయతీ అంశంలో, మండవల్లి మండలంలోని పుట్టచెరువు పంచాయతీకి స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కల్పనలో, ముది నేపల్లి మండలం పెయ్యేరు పంచాయతీకి సామాజికంగా సురక్షితం అనే అంశం, ముదినేపల్లి మండలం పెదపాల పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ అంశంలో, ఉంగుటూరు మండలం ఉంగుటూరు పంచాయతీకి స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కల్పనలో జిల్లాస్థాయి అవార్డులు లభించాయి.

# ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు భారత్ జట్టు ఖరారు: బిసిసిఐ




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కోసం రోహిత్ శర్మ కెప్టెన్సీలోని 15 మంది ఆటగాళ్లతోకూడిన భారత జట్టును బిసిసిఐ మంగళవారంప్రకటించింది. ఐపిఎల్‌లో అదరగొట్టే ప్రదర్శన చూపిస్తున్న అజింక్య రహానెకు బోర్డునుంచి పిలుపు వచ్చింది. రహానెకు 17 నెలల విరామం తర్వాత బిసిసిఐనుంచి పిలుపు అందడం విశేషం. వికెట్‌కీపర్‌గా ఆంధ్రాక్రికెటర్ కెఎస్ భరత్‌ను సెలక్టర్లుఎంపికచేసారు. శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లను డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం బిసిసిఐ ఎంపికచేసింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి 11తేదీలమధ్య డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. అంతకుముందు జరిగిన ఫైనల్‌కు కూడా అర్హత సాధించిన టీమిండియా ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓడిపోయింది. ఈ ఆసిర ఎలాగైనా సరే టైటిల్ గెలవాలనే కసితో రోహిత్‌సేన బరిలోకి దిగుతోంది. కొంతకాలంగా టెస్టుమ్యాచ్‌లు ఆడుతున్న వారినే డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేయడానికి బిసిసిఐప్రాధాన్యం ఇచ్చింది. ఒక్క రహానే మాత్రమే అందుకు మినహాయింపునిచ్చింది. విదేశాల్లో మంచి బ్యాటింగ్‌రికార్డు ఉండటం, ఐపిఎల్‌లో సత్తా చాటుతుండటం రహానెకు కలిసి వచ్చింది. రిషబ్‌పంత్ ఇంకా యాక్సిడెంట్‌నుంచి రికవరీ అవుతున్నాడు. ఆతడి స్థానంలో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో వికెట్‌కీపర్‌గా ఉన్న కెఎస్‌భరత్‌ను బిసిసిఐ డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేసింది. కానీ బ్యాటింగ్ విభాగాన్ని బలంగా ఉంచాలనిభావిస్తేమాత్రం తుదిజట్టులో ఆతడికి చోటు దక్కకపోవచ్చు. కెఎల్‌రాహుల్‌కు వికెట్‌కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. విదేశాల్లో మంచి బ్యాటింగ్ రికార్డు ఉన్నప్పటికీ తెలుగు క్రికెటర్ హనుమ విహారికి నిరాశ తప్పలేదు. మొత్తం టీమ్‌లో రోహిత్‌శర్మ, కెఎస్ భరత్; రవిచంద్రన్ అశ్విన్, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, అక్సర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్ రేసులో 7 జట్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఇప్పటివరకూ సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. బుధవారం నుంచి రెండోదశ ప్రారంభం కానున్నాయి. గత ఏడాది డిసెంబరు 31వ తేదీ అహ్మదాబాద్ వేదికగా ఘనంగా ప్రారంబం అయిన ఐపిఎల్ 2023 సీజన్ 16 కీలక దశకు చేరింది. ప్రతి జట్టు మిగిలిన జట్లతో రెండోసారి తలపడనున్నాయి. రివర్స్ ఫిక్సర్ కింద ఆర్సీబీ, కెకెఆర్ జట్లమధ్య జరిగే పోరుతో రెండోదశ మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి తొలివారం ఏకపక్షంగా సాగినపోటీలు ఆ తర్వాతనుంచి ఆసక్తికరంగా మారాయి. ప్రతి మ్యాచ్‌కూడా చివరి బంతివరకూ ఉత్కంఠగా కొనసాగింది. ఇక ఫేవరెట్ అనుకున్న జట్లు తడబడితే బలహీనం అనుకున్న జట్లు మాత్రం రెచ్చిపోయి ఆటను చూపించాయి. ప్రస్తుతం చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు విజయాలతోగ్రూప్ టాపర్‌గా కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండు,మూడు నాలుగుస్థానాల్లో నిలిచాయి. సగం మ్యాచ్‌లు పూర్తయ్యాక ప్లే ఆఫ్స్ రేసులో ఏడుజట్లు మాత్రమే ఉన్నట్లు కనిపిస్తోంది. తొలిసగంలో జట్లప్రదర్శనను పరిగణనలోనికి తీసుకుంటే కెకెఆర్ సన్‌రైజర్స్ హైదరాబాద్,ఢిల్లీకేపిటల్స్ జట్లు లీగ్ టేబుల్‌లో చివరిస్థానాలకోసం పోటీపడే ఛాన్స్‌లేకపోలేదు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్,మ ఉంబయి ఇండియన్స్, ఆర్సీబీ, పంజాబ్‌కింగ్స్ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. వీటిలో చెన్నై,రాజస్థాన్, గుజరాత్ జట్లు టాప్‌మూడులో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక లీగ్ టేబుల్‌లో నాలుగోస్థానంకోసం ఆర్సీబీ, ముంబయి, లక్నో,పంజాబ్‌కింగ్స్ జట్లమధ్య తీవ్రపోటీ ఉండే అవకాశం ఉంది. ఆర్సీబీ ముంబయి, జట్లు బలంగా ఉన్నా వీరి బౌలింగ్ పేలవంగా ఉంది. లక్నో,పంజాబ్‌జట్లు ఎప్పుడు ఎలా ఆడతాయో చెప్పలేకుండా ఉంది. అలాగేసన్‌రైజర్స్, కెకెఆర్, ఢిల్లీ జట్లకు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పూర్తిగా మూసుకుపోలేదు. ఈమూడు జట్లు ఇకపై జరిగే ప్రతిమ్యాచ్‌లోనూ గెలవాల్సి ఉంది.మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితేమాత్రం అధికారికంగా ప్లే ఆఫ్స్‌నుంచి తప్పుకున్నట్లే అవుతుంది.

## ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు రూ.12 లక్షల జరిమానా




**న్యూఢిల్లీ:** ఊపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు పుంజుకోగలిగింది. సీజన్‌లో ఆడిన తొలి ఐదు మ్యాచ్‌ల్లో పేలవంగా ఓడిన ఢిల్లీటీమ్ తర్వాత వరుసగా 2 విజయాలతో గాడినపడింది. హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఆడిన ఢిల్లీకేపిటల్స్ జట్టు తక్కువ స్కోరే చేసినామెరుగైన బౌలింగ్‌తో మ్యాచ్‌లో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఢిల్లీకేపిటల్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 144 పరుగులుచేస్తే తడబడిన సన్‌రైజర్స్ ఆరువికెట్ల నష్టానికి 137 పరుగులకే పరిమితం అయింది. విజయానికి చివరి ఓవర్‌లో 13 పరుగులు అవసరం అయితే ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్‌క్రీజులో ఉండటంతో మ్యాచ్‌గెలిచేలా కనిపించింది. చివరిఓవం వేసిన ముకేష్‌కుమార్ యార్కర్లు విసిరి కేవలంఐదేఐదు పరుగులిచ్చాడు. అయితే మ్యాచ్‌లోకేటాయించిన టైమ్‌లోపు వేయాల్సిన ఓవర్లకంటే ఢిల్లీ కేపిటల్స్ ఒక ఓవర్‌ను తక్కువగా వేసింది. దాంతో స్లో ఓవర్ రేట్ తప్పిదం కింద ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కి రూ.12 లక్షల జరిమానా పడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఇదే మొదటి జరిమానా. సీజన్‌లో రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అయి 24 లక్షలకు చేరుతుంది. మరోమ్యాచ్‌ను శనివారం హైదరాబాద్‌తోనే ఆడుతుంది. అరుణ్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.



## అర్జున్ బౌలింగ్‌కు బ్రెట్‌లీ సపోర్ట్

**ముంబయి:** టీమిండియా లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన సంగతి తెలిసిందే. పంజాబ్‌లో ఆడిన మ్యాచ్‌లో శామ్‌కరన్, హర్‌ప్రీత్‌సింగ్ ఇద్దరూ అర్జున్ బౌలింగ్‌లో చెలరేగారు. కేవలం ఒక్క ఓవర్‌లోనే 31పరుగులు రాబట్టారు. దీనితో అర్జున్‌పై నెట్టింట ట్రోలింగ్ జోరుగా సాగింది. అయితే లెజెండరీ పేసర్ బ్రెట్‌లీ మాత్రం అర్జున్‌కు మద్దతుగా నిలిచాడు. ట్రోల్‌చేస్తున్నవారందరూ కీబోర్డు వారియర్లని వారికి మరోపని ఉండదని ఎద్దేవాచేసాడు. అర్జున్ బౌలింగ్‌చూసి చాలా ఇంప్రెస్ అయ్యా. ముంబయి తరపున ఆతడు మంచి ఫామ్‌లోకూడా ఉన్నాడు. కొత్త బంతితో ఆతడు అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ముంబయి టీమ్‌లో అందరికన్నా ఎక్కువగా బంతిని స్వింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఆతడిని మిడిల్ ఓవర్లలో వాడుకోవడం బెటర్. అనుభవం పెరిగితే డెత్‌ఓవర్లలోనూ రాణిస్తాడని బ్రెట్‌లీ చెప్పాడు. బౌలింగ్‌లో 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగలగడని, భారీక్రౌండ్‌ముందు ఆడేటపుడు ఆటోమేటిక్‌గా పేస్‌కూడాపెరుగుతుంది. తన బౌలింగ్‌పేస్‌లో నాకు ఏమీ సమస్యలు కనిపించడంలేదని ఎంతవేగంగా బౌలింగ్‌చేస్తాడో కూడా నాకు తెలుసునని అన్నాడు. ఎంతైనా ట్యాలెంట్ ఉన్న ప్లేయర్ అర్జున్ అని బ్రెట్‌లీ ప్రశంసించాడు.

## సన్‌రైజర్స్ హ్యారీబ్రూక్ కొత్త అవతారం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. సోమవారం ఢిల్లీ కేపిటల్స్ హోంగ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 145పరుగుల లక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. ఈ మ్యాచ్‌లో బ్యాటర్‌గా పూర్తిగా విఫలం అయిన హ్యారీబ్రూక్‌కెమేరామెన్‌పాత్రను పోషించాడు. కోట్లుపెట్టి కొనుగోలుచేసిన హ్యారిబ్రూక్ ప్రదర్శన కేవలం ఒక్కమ్యాచ్‌కే పరిమితం అయింది.స్పిన్నర్ల బలహీనతను అధిగమించలేక బ్రూక్ వికెట్ పారేసుకున్నాడు. బ్రూక్ కెమేరామన్ పాత్రపై వ్యాఖ్యాత హర్షాభోగ్లే స్పందించాడు. ఓమ్యాన్ ఇవాళ బ్రూక్‌రూపంలో మనకు కొత్త కెమేరామన్ కనిపిస్తున్నాడు. టెలివిజన్‌ప్రొడక్షన్ చరిత్రలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న కెమేరామాన్‌గా బ్రూక్ చరిత్ర సృష్టించాడు అంటూ నవ్వుతూ వెల్లడించాడు. కాగాబ్రూక్‌ను వేలంలో ఆరెంజ్ ఆర్మీకోసం 13.25 కోట్లకు కొనుగోలుచేసిన సంగతి తెలిసిందే.

## సొంతగడ్డపై 'రాయల్స్' అమీతుమీకి రెఢీ

### నేడు బెంగళూరులో కెకెఆర్‌తో ఆర్సీబీ మ్యాచ్



**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో 36వ మ్యాచ్‌గా జరుగుతున్న బెంగళూరు మ్యాచ్‌పైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్సీబీ సొంత గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడుతోంది. కోల్‌కత్తా వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన ఆర్సీబీ తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనిచూస్తోంది. మరోవైపు వరుస విజయాలతో పూర్తిగా చతికిలపడిన కెకెఆర్ ఆర్సీబీని ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటోంది. దాంతో ఈమ్యాచ్‌కూడా అభిమానులకు మరింత ఆసక్తికరంగా మారనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన ఆర్సీబీకి మిడిలార్డర్ వైఫల్యం వేధిస్తోంది. కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌మినహా మరే బ్యాటర్‌రాణించడంలేదు. బౌలింగ్‌లో సిరాజ్‌కు తోడుగా డేవిడ్ విల్లే, హర్షల్‌పటేల్ అద్భుతంగా రాణించారు. యువపేసర్ విజయకుమార్ వైశాక్ మరోసారి విఫలం కాగా వనిందు హసరంగా తన మార్క్‌ను చూపించలేకపోతున్నాడు. చీలమడ గాయంతో టోర్నీ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరం అయిన జోష్ హేజిల్‌వుడ్ పూర్తిగా కోలుకున్నాడు. కెకెఆర్‌తో ఆతడు ఆడే అవకాశాలున్నాయి. జోష్ హేజిల్‌వుడ్ జట్టులోకి వస్తే మరో విదేశ ఈప్లేయర్ డేవిడ్ విల్లేను పక్కనపెట్టాల్సి ఉంటుంది. డుప్లెసిస్, మాక్స్‌వెల్‌లు టీమ్ బ్యాటింగ్ చేపడుతుంటే స్పెషల్ స్పిన్నర్‌గా వనిందు హసరంగా కొనసాగుతున్నాడు. డేవిడ్ విల్లేసైతం అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్నారు. హాజిల్‌వుడ్‌ను కచ్చితంగా ఆడించాలనుకుంటే మాత్రం విల్లేనే పక్కనపెడుతున్నారు. మైఖేల్‌బ్రేస్‌వెల్, మహిపాల్ లోమ్రోర్, సుయాశ్ ప్రభుదేశాయ్‌లకు ఛాన్స్‌రావచ్చు. దినేశ్‌కార్తీక్‌సైతం స్థాయికి తగిన ప్రదర్శన చేయాలి. ఫాఫ్‌డుప్లెసిస్ ఈమ్యాచ్‌లోనూ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానే వస్తున్నాడు. ఇక ఆర్సీబీ తుదిజట్టు అంచనాపరంగాచూస్తే కోహ్లీ కెప్టెన్‌గా ఉంటాడు. ఫాఫ్‌డుప్లెసిస్, మహీపాల్‌లోమ్రోర్, గ్లెన్‌మ్యాక్స్‌వెల, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, సుయాశ్‌ప్రభుదేశాయ్, వనిందు హసరంగా, మైకేల్‌బ్రేస్‌వెల్, డేవిడ్ విల్లే, జోష్ హాజిల్‌వుడ్, హర్షల్‌పటేల్, మహ్మద్‌సిరాజ్‌లు కాగా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా విజయ్‌కుమార్ వైశాక్ నిలిచారు.

# లక్ష మార్క్ కోసం గోల్డ్-సెన్సెక్స్ పోటాపోటీ!


**ముంబై, ఏప్రిల్ 25:** కొందరికి బంగారంలో పెట్టుబడులు పెట్టడం అంటే ఇష్టం. కొందరికి ఈక్విటీలంటే ఎంతో ఇష్టం. రెండూ పెట్టుబడి సాధనాలే. ఈక్విటీల్లో అస్థిరతలు ఎక్కువ. బంగారంలో కాస్త తక్కువ. ఈక్విటీల్లో దీర్ఘకాలంలో రాబడులు ఎక్కువ. బంగారంలోనూ రాబడులు వస్తాయి. కాకపోతే ఈక్విటీలతో పోలిస్తే తక్కువ. ఈ రెండింటికి పెట్టుబడి సాధనాలుగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.62వేల స్థాయిలో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్ 60,100 పాయింట్ల స్థాయిలో ఉంది. బంగారం గడచిన యేడాది కాలంలో 15శాతం ప్రతిఫలా నిచ్చింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు, సంక్షోభాలు, ద్రవ్యోల్బణం పెరిగిపోయిన సందర్భాల్లో బంగారం ధరలు పెరగడం సహజం. కానీ గడచిన యేడాది కాలంలో సెన్సెక్స్ రాబడి బంగారం కంటే తక్కువగానే ఉంది. అంతెందుకు 2008 నుంచి చూసినా, ఈక్విటీలతో పోలిస్తే బంగారమే ఒక శాతం అదనపు రాబడి నిచ్చింది. కాకపోతే చారిత్రకంగా చూస్తే ఈక్విటీల్లోనే అధిక రాబడులున్నాయి. అన్ని ప్రముఖ కేంద్ర బ్యాంకులు దూకుడుగా ద్రవ్యపరపతి విధానాలు చేపట్టడంతో అంతర్జాతీయంగా ఆర్థిక మంద గమనం చోటు చేసుకుంది. ఇది బంగారానికి మద్దతుగా నిలుస్తుంది. దీనికి తోడు అన్ని కేంద్ర బ్యాంకులు సురక్షిత సాధనమైన బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం ధరలకు మద్దతునిచ్చింది అని స్టాక్ నిపుణులు వెల్లడించారు.



బంగారం ఎప్పుడూ 7-8 శాతం మేర దీర్ఘకాలంలో రాబడులను ఇస్తుంది. సెన్సెక్స్ 12 నుంచి 15 శాతం మేర వార్షిక రాబడులను అందించగలదు. భారత్ వృద్ధి సామర్థ్యాలను గమనిస్తే బంగారం కంటే సెన్సెక్స్ ముందుగా కొత్త గరిష్ఠాలకు చేరుకుంటుందని భావించవచ్చు అని నిపుణులు వెల్లడించారు.

## మస్క్‌ను దాటేసిన లూయిస్ విట్టన్ ఆర్నాల్డ్..

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** యూరప్‌కు చెందిన ప్రపంచంలోని అతి పెద్ద లగ్జరీ గూడ్స్ గ్రూప్ ఎల్‌విఎంహెచ్ మార్కెట్ కేపిటలైజేషన్ 500 బిలియన్ డాలర్లను చేరుకుంది. దీంతో కంపెనీ ప్రపంచంలోనే టాప్-10 అతి పెద్ద కంపెనీల జాబితాలో ప్రవేశించిన కొద్ది రోజులకే రికార్డులు సృష్టిస్తోంది. ఈనెలలో దాని షేర్లు దాదాపు 7శాతం మేర పెరగడంతో మార్కెట్ విలువ కూడా పెరిగి కంపెనీ తాజా రికార్డును సృష్టించింది. మొదటి త్రైమాసికంలో బలమైన అమ్మకాలతో రికార్డు సాధించిన యూరోపియన్ కంపెనీగా నిలిచింది. అయితే ఇదే క్రమంలో టెస్లా విలువ 23శాతం పడిపోయింది. టెస్లా ధరల తగ్గింపును ప్రకటించడంతో లాభాలపై ప్రభావం చూపడంతో విలువ కూడా 505 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎల్‌విఎంహెచ్ విలువ పెరుగుదలతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద దాదాపు 212 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఎలాన్ మస్క్ తొలి స్థానాన్ని కోల్పోయారు. దీనికి ముందు భూమిపై అత్యంత ధనికుడిగా ఉన్న మస్క్ సంపద 165 బిలియన్ డాలర్లుగా



ఉంది. 73యేళ్ల వయస్సులో ఆర్నాల్ట్ కొత్త రికార్డును సృష్టించారు. ఒక నివేదిక ప్రకారం లూయిస్ విట్టన్ చైర్మన్, బెర్నార్డ్ ఆర్నాల్ట్ తన తర్వాత పగ్గాలను వారసులకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రధాన కార్యాలయంలో ఓ ప్రైవేట్ డైనింగ్ విందుకు తన ఐదుగురు పిల్లలను పిలిచారు. 90 నిమిషాల పాటు జరిగిన భోజనం సమావేశంలో బిలియనీర్ పిల్లలను కంపెనీకి సంబంధించిన అనేక విషయాలపై ప్రశ్నించారు. అయితే దీనిలో మెరిట్ ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన వారికి కంపెనీ పగ్గాలు అదే అవకాశం ఉందని తెలుస్తోంది.

## డిస్నీలో రెండోసారి లేఆఫ్‌లు

**ముంబై, ఏప్రిల్ 25:** ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి వల్ల లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది. దిగ్గజ సంస్థలు కూడా సిబ్బందిని తొలగించాయి. ఈ లేఆఫ్‌లు ఒక్క టెక రంగానికే పరిమితం కాలేదు. వివిధ సెక్టార్స్‌లోనూ ఉద్వాసనలకు మార్గం తెరిచాయి. ఉద్యోగుల సంఖ్యను ఒకేసారి తగ్గిస్తే భారీ సంఖ్యలో కొలువులు కోల్పోయి, ఆయా సంస్థల బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని కాబోలు, రెండు, మూడు అంటూ విడతల వారీగా కార్పొరేట్ కంపెనీలు సిబ్బందిని తొలగిస్తున్నారు. ఎంటర్‌టైన్ మెంట్ దిగ్గ. సంస్థ డిస్నీ 4వేల మంది ఉద్యోగులను ప్రభావితం చేసే రెండవ రౌండ్ తొలగింపులను ప్రకటించింది. అయితే మూడవ రౌండూ త్వరలోనే మొదలవుతుందని సిఎన్‌బిసి నివేదిక పేర్కొంది. డిస్నీ తన శ్రామిక శక్తిలో 7వేల ఉద్యోగాలను




తగ్గించాలని యోచిస్తోంది. తద్వారా 5.5 బిలియన్ డాలర్లు ఖర్చులు తగ్గించుకోవాలని భావిస్తోంది. భవిష్యత్తు ప్రణాళిరపే అమలు చేయడానికి సీనియర్ లీడర్ షిప్ శ్రద్ధగా పని చేస్తోందని కంపెనీ ఉద్యోగులకు రాసిన ఓ నోట్‌లో వెల్లడించింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి నిర్ణయించినట్లు చెప్పింది. రెండవ రౌండ్ ఉద్యోగాల కోతలు డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, ఇఎస్‌పిఎన్‌లలో ఉండనున్నాయి. డిస్నీ పార్క్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఉత్పత్తులపై ఇవి తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ఈలేఆఫ్ బాధితులు బర్బాంక్, కాలిఫోర్నియా, న్యూయార్క్ మరియు కనెక్టికట్ వరకు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నట్లు పిఎన్‌బిసి నివేదించింది. డిస్నీ ప్రధాన విభాగంగా కార్యాచరణ నియంత్రణ, ఆర్థిక బాధ్యతతో ముందుకు సాగుతూ సమర్థవంతమైన, చురుకైన మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందని ఇఎస్‌పిఎన్ సిఇఒ జిమ్మీ పిటారో ఉద్యోగులకు తెలిపారు.

## ఎంజీ మోటార్స్, బివైడి ఇండియాతో జెఎస్‌డబ్ల్యూ చర్చలు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సజ్జన్ జిందాల్ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాహన తయారీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. అందుకోసం ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్స్ ఇండియాతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. చైనాకు చెందిన బివైడి ఇండియా కంపెనీలో కూడా వాటా కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.



ఈ యేడాది ప్రారంభంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఇతర రంగాలకు కూడా విస్తరించాలనే లక్ష్యంతో ఉందని కంపెనీ చీఫ్ ఫైనాన్సింగ్ ఆఫీసర్ శేషగిరి రావు తెలిపిన విషయం విదితమే. అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉన్న భవిష్యత్తు అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి ప్రవేశించే ఆసక్తి ఉన్నట్లు చెప్పారు. ముందుగా కార్ల తయారీలోకి ప్రవేశించాలని కంపెనీ భావిస్తోందని, ప్రస్తుతం దీనిపై సంస్థలో అంతర్గత చర్చలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా వాటా కొనుగోలు ప్రక్రియపై ఎంజీ మోటార్స్ ఇండియా, బివైడి ఇండియాలతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ చర్చలు జరుపుతోందని కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ అంశంపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

# వాణిజ్యం

## లాభాల్లోకి ఎల్ఐసి షేర్లు

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసి యేటా కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూరుస్తూ భారత ఆర్థిక రంగం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం ప్రీమియం ఆదాయంలో 17శాతం పెరుగుదల నమోదు చేసినట్లు వెల్లడించింది. ఎల్ఐసి మొత్తం ప్రీమియం ఆదాయం యేడాది క్రితం 1.99 లక్షల కోట్లు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.32 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. క్రితం ముగింపుతో పోలిస్తే మంగళవారం ప్రారంభ ట్రేడింగ్‌లో ఎల్ఐసి స్టాక్ 0.31 శాతం లాభంతో 551 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ 3.48 లక్షల కోట్లకు చేరింది. సాంకేతిక అంశాలపరంగాచూస్తే, ఆర్ఎస్ఐ 46.3 వద్ద ఉంది. స్టాక్ 5, 20 రోజుల మూవింగ్ యావరేజ్‌లపైన ట్రేడవుతోంది. అయితే 50, 100 మరియు 200రోజుల ఎస్ఎంఎ కంటే దిగువన ఉంది. ఈ యేడాది మొత్తంలో ఎల్ఐసి స్టాక్ 19.76 శాతం క్షీణించింది. 17 మే, 2022న 920 వద్ద ట్రేడయ్యి యేడాది గరిష్టస్థాయిని, 29, మార్చి 2023న 530.20 వద్ద యేడాది కనిష్టస్థాయిని నమోదుచేసింది. యేడాది కనిష్టానికి 3.77 శాతం దూరంలో బిఎస్ఇలో స్టాక్ ట్రేడవుతోంది. వసూలు చేసిన ప్రీమియం పరంగా మార్చి 2023 నాటికి ఎల్ఐసి 62.58 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం ప్రైవేట్ బీమా సంస్థలు కూడా మార్చిలో గణనీయమైన ప్రీమియంను సేకరించాయి. నాన్-లింక్డ్ పాలసీలకు ఏప్రిల్



1న పన్ను మినహాయింపు ఉపసంహరణకు ముందు చివరి నిమిషంలో కస్టమర్ల హడావిడి కారణంగా లాభపడినట్లు తెలుస్తోంది.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించడం వంటి పరిణామాలతో మార్కెట్లు కాస్త ఒడుదుడుకులకు లోనయ్యాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.91 వద్ద నిలిచింది. ఉదయం 60,202 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, కాసేపటికి స్వల్ప నష్టాల్లోకి జారుకుంది. మళ్లీ కోలుకుని 60,268 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 74.61 పాయింట్లు పుంజుకొని 60,130.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 25.85 పాయింట్లుపెరిగి17,769.25 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ 2.38 శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.11 శాతం,



ఇండస్ ఇండ్ బ్యాంకు 1.76 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 1.60శాతం, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా 1.28శాతం చొప్పున ఈ షేర్లు లాభాల్లో ముగి సాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.47శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.15శాతం, టెక్ మహీంద్రా 0.90 శాతం, సన్‌ఫార్మా 0.67శాతం, యాక్సిస్ బ్యాంకు 0.51శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.